వనిత
నిత్య నూతనంగా మీ వనితవలె
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
2-9-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 215 పేజీలు: 12 వెల: 6.50

సింఎం చంద్రబాబుకు ప్రధాని మోడీ ఫోన్ 2లో

రాజకీయ పార్టీల్లోనూ క్యాస్టింగ్ కౌచ్! 5లో

# వరద ముంపు

## 14 జిల్లాలను పూర్తిగా ముంచిన వాయుగుండం

- వివిధ ప్రాంతాల్లో 10 మంది మృతి
- విజయవాడలో వరదముంపు ప్రాంతాలను బోటులో వెళ్లి పరిశీలించిన సిఎం చంద్రబాబు
- తీవ్ర ప్రభావిత జిల్లాలకు రూ. 3 కోట్లు, ఇతర జిల్లాలకు రూ. 2 కోట్లు తక్షణ సాయం
- ఉప్పలపాడులో వరదనీట కొట్టుకుపోయిన టీచర్, ఇద్దరు విద్యార్థులు



ఆదివారం విజయవాడలోని వరదనీట మునిగిన ప్రాంతాలను పడవలో పర్యటిస్తూ పరిశీలించిన సిఎం చంద్రబాబు, మంత్రి నారాయణ తదితరులు

**విజయవాడ,సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరో మూడు రోజులు భారీ వర్షాలకు అవకావమున్నట్లు వాతావరణశాఖ, సూచిస్తుందని అధికారులు అప్రమత్తంగా ఉండాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు.గతంలో ఎన్నడులేని రీతిలో విజయవాడ,గుంటూరు నగరాలు,ఇతర జిల్లాల్లో వర్షం ప్రజలకు భారీ నష్టకలిగించిందన్నారు. భారీ వర్షాలకు ఇప్పటి వరకు అందిన సమాచారాన్ని అనుసరించి 10మంది వరకు మరణించడం దురదృష్టకరమన్నారు.సహాయక చర్యలకు జిల్లాకు రూ.3కోట్లు, తీవ్రత తక్కువున్న జిల్లాకు రూ.2కోట్లు చొప్పున తక్షణసాయం విడుదల చేయాలని ఆదేశించారు.హుద్‌హూద్ తుఫాను సమయంలో మనం అనుసరించిన విధానాలను మనం అధ్యయనం చేయాలి,అప్పటి మాదిరిగానే సహాయక చర్యలు అందజేయాల్సి ఉంది,తరుణ వ్యాధులు,ఇతర ఆరోగ్య సమస్యలు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్య సిబ్బంది ఎక్కడిక్కడ వైద్యసేవలు అందించాలన్నారు. ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. తీరగ్రామాలకు వర్షాలకు సంబంధించి సూచనలువచ్చినవెంటనే అధికారులు జాగ్రత్త పడాలన్నారు.నష్టం >>2

# రైల్వే ట్రాక్‌లు ధ్వంసం

## పలు స్టేషన్లలో రైళ్లు నిలిపివేత

**హైదరాబాద్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫాన్ కారణంగా తెలుగు రాష్ట్రాల్లో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తెలంగాణ, ఎపిలోని పలుచోట్ల రైల్వే ట్రాక్‌లు ధ్వంసం కాగా ఇంకొన్నిచోట్ల రైలు పట్టాల పైనుంచి వరదనీరు ప్రవహించసాగాయి. కొన్నిచోట్ల రైల్వే స్టేషన్లు నీట మునిగిపోయాయి. అయితే భారీ వర్షం వల్ల తలెత్తే అవకాశాలున్న ముప్పును పోలీసులతో పాటు రైల్వే శాఖ ముందుగానే అంచనా వేయడంతో పలుచోట్ల రైలు ప్రమాదాలు తప్పాయి. తెలంగాణలోని వరంగల్-విజయవాడ మార్గంలో మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వద్ద భారీ వరద కారణంగా రైలు పట్టాల కింద కంకర, మట్టి కొట్టుకు పోవడంతో పట్టాలు గాలిలో వేలాడాయి. శనివారం అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన జరిగింది. అయితే ఈ విషయాన్ని మొదట రైల్వే సిబ్బంది గమనించి పోలీసుల సహకారంతో ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్న రైళ్లను సమీపంలోని స్టేషన్లలో నిలిపి వేయించారు. ఒకవేళ రైల్వే సిబ్బంది కేసముద్రం వద్ద రైల్వే ట్రాక్ ధ్వంసం అయిన విషయాన్ని గమనించకుండా వుండివుంటే ఈమార్గంలో కచ్చితంగా ప్రమాదం జరిగి వుండేదని పోలీసులు చెబుతున్నారు. గతంలో విజయవాడ మార్గంలో వానా >>2


పూర్తిగా వరదనీట మునిగిన విజయవాడ అజిత్‌సింగ్ నగర్‌లోని ఇళ్లు

# ఆరు ఎన్డీఆర్ఎఫ్ బృందాల రాక

## సహాయక చర్యల కోసం ఆరు హెలికాప్టర్లు

**విజయవాడ.సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వరద సహాయక చర్యలు కోసం కేంద్రం ఆరు ఎన్డీఆర్ఎఫ్ టీమ్‌లను ఇతర రాష్ట్రాలనుంచి తక్షణమే పంపుతున్నట్లు సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు. సిఎం చంద్రబాబు ఏపీలో వరదల ఉధృతి నేపథ్యంలో స్వయంగా బాధితుల వద్దకు వెళ్లి పరిస్థితులు తెలుసుకున్నారు.దాంతో ఆయన విజయవాడలో సాధారణ పరిస్థితులు వచ్చే వరకు కలెక్టరేట్‌లోనే ఉంటానని వెల్లడించారు.ఈ పరిణామాల నడుమ సిఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ ఏపీలో వరద పరిస్థితిపై కేంద్రప్రభుత్వంతో నిత్యం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు.కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. ఆ వెంటనే కేంద్రహోం కార్యదర్శితో మాట్లాడినట్లు చంద్రబాబు వివరించారు. వరద ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం అత్యవసరంగా పవర్‌బోట్లు రాష్ట్రానికి పంపించే అంశంపై చర్చించామన్నారు.ఈ క్రమంలో కేంద్రం రాష్ట్రానికి అదనంగా మరో ఆరు ఎన్డీఆర్ఎఫ్ టీమ్‌లు ఇతర రాష్ట్రాల నుంచి తక్షణమే పంపుతున్నట్లు హోంశాఖ కార్యదర్శి వెల్లడించారన్నారు. ఒక్కో ఎన్డీఆర్ఎప్ టీమ్‌లో 25 మంది సిబ్బంది. ఒక్కో టీమ్‌కు నాలుగు పవర్‌బోట్లు ఉంటాయని వివరించారు. సోమవారం ఉదయానికి విజయవాడకు చేరుకుంటాయని తెలిపారు.మొత్తం 40పవర్‌బోట్లు రాష్ట్రానికి పంపుతున్నట్లు వెల్లడించారు. వాయుమార్గంలో మరో నాలుగు ఎన్డీఆర్ఎఫ్‌టీమ్‌లు సోమవారం రాష్ట్రానికి పంపుతు >>2


నందిగామవద్ద జాతీయ రహదారిపై వరదనీరు (విహంగవీక్షణం)

## 100 పునరావాస కేంద్రాలకు
# బాధితుల తరలింపు

- 4 జిల్లాల్లోని 62,644 హెక్టార్లలో నీట మునిగిన పంట
- వరద ముంపులో చిక్కిన 294 గ్రామాల ప్రజలు
- కళింగపట్నం సమీపాన తీరందాటిన వాయుగుండం


ఆదివారం వరద సహాయక చర్యలను సమీక్షిస్తున్న హోంమంత్రి అనిత

**విజయవాడ,సెప్టెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ముంపు బారిన పడిన 294 గ్రామాలకు చెందిన 13,227 మందిని పునరావాస కేంద్రాలకు తరలించామని హోం, విపత్తుల నిర్వహణశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. తాడేపల్లిలోని విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ నుంచి భారీ వర్షాలపై మంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్లు,అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బంగాళాఖాతంలోని వాయుగుండం అర్ధరాత్రి విశాఖపట్నం,గోప్‌పూర్ మధ్య కళింగపట్నంకు దగ్గరలో తీరం దాటినట్లు సమాచారమన్నారు. ఎన్టీఆర్, కృష్ణా, బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాలో అధిక వర్షాల కారణంగా ఇంత వరకు 100 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి,అక్కడికి 13,227 మందిని తరలించామన్నారు.దీని ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని హోంమంత్రి వెల్లడించారు. తీరం వెంబడి గంటకు 45-55 కి.మీల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, రేపు చాలా చోట్ల మోస్తరు వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో 61 మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసామన్నారు. ఇంత వరకు భారీ వర్షాల కారణంగా 9మంది మరణించారన్నారు. పోలీసు, ఎన్టీఆర్ఎఫ్ >>2

## నూజివీడు ట్రిపుల్ ఐటిలో
# ఫుడ్ కాంట్రాక్టర్లపై క్రిమినల్ చర్యలకు రంగం సిద్ధం

### ఫుడ్‌కోర్టు మూసివేయాలని ఆదేశించిన మంత్రి లోకేష్

**మంగళగిరి,సెప్టెంబరు 1,ప్రభాతవార్త :** కలుషితాహారం ఘటనపై విచారణ కమిటి సిఫార్సుల మేరకు నూజివీడు ట్రిపుల్ ఐటీలో ప్రస్తుతం కేటరింగ్ సేవలు అందిస్తున్న మెస్సర్స్ ఫైన్ క్యాటరింగ్ సర్వీసెస్,మెస్సర్స్ అనూష హాస్పటల్ సేవలను తక్షణమే రద్దుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

వారిపై క్రిమినల్ చర్యలకు విద్య,ఐటి శాఖమంత్రి ఆదేశాలు జారీచేశారు.ఆ సంస్థలు రాష్ట్రవ్యాప్తంగా మరే ఇతర టెండర్లలో పాల్గొనకుండా బ్లాక్ లిస్టు చేయాలని నిర్ణయించింది.కొత్త కాంట్రాక్టర్లను నియమించేవరకు విద్యార్థులందరికీ ఆహారాన్ని అందించడానికి తాత్కాలికంగా మెస్సర్స్ కెఎంకె క్యాటరింగ్ సేవలను ఉపయోగించుకోవాలని నూజివీడు ట్రిపుల్ ఐటి అధికారులకు ప్రభుత్వం సూచించింది. క్యాటరింగ్ కోసం కొత్త టెండర్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వం పేర్కొంది.కమిటీ సిఫార్సు మేరకు నూజివీడు ట్రిపుల్ ఐటిలోని ఫుడ్ కోర్టును తక్షణమే మూసివేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

పెండింగ్‌లో ఉన్న ఫుడ్‌కోర్టు అద్దెను రెండు వారాల్లోగా ఏజెన్సీనుంచి వసూలు చేయాలని, చెల్లించని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని బయటి ఆహారాన్ని క్యాంపస్‌లోనికి అనుమతించవద్దని మంత్రి లోకేష్ ట్రిపుల్ ఐటి అధికారులనుఆదేశించారు.ఫుడ్ కోర్టుకు సంబంధించిన కొత్త టెండర్ల ప్రక్రియను వారంరోజుల్లో ప్రారంభించాలని మంత్రి లోకేష్ ట్రిపుల్ ఐటి అధికారులకు సూచించారు.అప్పటివరకు రాష్ట్రంలోని ప్రముఖ ఫుడ్ చెయిన్లనుంచి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని మంత్రి పేర్కొన్నారు.


నందిగామ శివారు అయితవరం వద్ద 65వ జాతీయరహదారిపై ప్రవహిస్తున్న మున్నేరు వరద నీరు

## ఎపి, తెలంగాణ మధ్య
# రాకపోకలు బంద్

### విజయవాడ జాతీయ రహదారి మూసివేత

### శ్రీశైలం మార్గంలో రావద్దని పోలీసుల వినతి

**హైదరాబాద్, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కురుస్తున్న కుండపోత వర్షాల వల్ల ఎక్కడికక్కడ రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షం ధాటికి విజయవాడ వైపువెళ్లే మార్గంలో నల్లగొండ జిల్లా రామాపురం వద్ద చిమిర్యాల వాగు ఒప్పొంగడంతో వరదనీరు భారీగా వచ్చి చేరింది. దీంతో ఎపి, తెలంగాణల మధ్య ఆదివారం మధ్యాహ్నం నుంచి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వరదనీటిని మళ్లించేందుకు అధికారులు చేసిన ప్రయత్నాలు ఫలించక పోవడంతో ఇరువైపులా కిలోమీటర్ల దూరం మేరకు వాహనాలు నిలిచిపోయాయి. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశైలంవెళ్లే మార్గంలో వానల కారణంగా చెట్లు కూలిపోవడం, ఘాట్ రోడ్డుపై బండరాళ్లు దొర్లిపడడంతో ఈ మార్గంలో ప్రయాణీకులెవరూ రావద్దని పోలీసులుకోరారు. మరోవైపు కుండపోత వానల కారణంగా బెంగళూరు, ముంబాయి, వరంగల్, ఖమ్మం, నాందేడ్ రహదారులపైనా అనేకచోట్ల వరదనీరు పొంగి పొర్లడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

తెలంగాణలో శుక్రవారం రాత్రి నుంచి మొదలైన భారీ వర్షాలు ఆదివారం కూడా దంచికొట్టాయి. నైరుతీ రుతుపవనాలకు తోడు బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫాన్ కారణంగా తెలుగు రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా వానలు కురుస్తుండడం తెలిసిందే. తుఫాన్ కారణంగా ఎపితో పాటు తెలంగాణలోని అన్ని జిల్లాలలో భారీ వర్షాలు కురు స్తున్నాయి. శనివారం సాయంత్రం నుంచి ఏకధాటిగా కురుస్తున్న వానలు ఆదివారం నాడు మరింతగా పెరగడంతో అనేకచోట్ల వాగులు పొంగిపొర్లాయి. దీని కారణంగా పలుచోట్ల రహదారులపై వరదనీరు నిలిచిపోయి వాహనాల రాకపోకలు ఆగిపోయాయి. తెలుగు రాష్ట్రాల్లో కీలకమైన విజయవాడ రహదారిపై నల్లగొండలోని రామాపురం వద్ద వున్న చిమిర్యాల వాగు పొంగడంతో నల్లబండగూడెం వద్ద జాతీయ రహదారిపై ఆదివారం మధ్యాహ్నం నుంచి వరదనీరు పోటెత్తింది. దీంతో ఇదే ప్రాంతంలోని అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచి పోయాయి. మొదట్లో చిమిర్యాల వాగు నీటిని మళ్లించేందుకు అధికారులు ప్రయత్నించినా కుదరక పోవడంతో ఎపితో పాటు తెలంగాణ సరిహద్దుల్లో పోలీసులు ఇరువైపులా మొహరించి వాహనాలను నెమ్మదిగా వెళ్లేలా చూశారు. అయితే వాగు ఉధృతి పెరగడంతో జాతీర రహదారిపై వాహనాలు వెళ్లడం సాధ్యంకాక పోవడంతో ఇరువైపులా పోలీసులు మొహరించి వాహనాలను నిలిపివేశారు. వాగు ఉధృతి తగ్గిన తరువాత ట్రాఫిక్‌ను చక్కదిద్దాలని అధికారులు ప్రయత్నించినా సాయంత్రం వరకు అది సాధ్యం కాలేదు. వరదనీరు తగ్గిన తరువాతే వాహనాలను అనుమతిస్తామని అధికారులు తెలిపారు. దీంతో తెలంగాణలోని చిలకల్లు టోల్ ప్లాజా వద్ద విజయవాడలోని కీసర టోల్ ప్లాజా వద్ద వాహనాలను ఇరు రాష్ట్రాల అధికారులు నిలిపివేశారు.

# మునిగిన రైలు మార్గాలు

## పలు సెక్షన్లలో పెద్ద సంఖ్యలో రైళ్లు రద్దు

### ప్రత్యామ్నాయ రూట్లలో కొన్ని మళ్లింపు



**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** .ప్రస్తుత వర్షాకాలంలో ఏర్పడిన విపత్కర పరిస్థితిలో ప్రతి రైల్వే ఉద్యోగి పూర్తిస్థాయి నిబద్ధతతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అన్నారు. వాయుగుండం ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో శనివారం ఉదయం నుంచి కురుస్తున్న భారీ వర్షాలు రైల్వే వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నా యని పేర్కొంటూ రైల్వేప్రయాణికులు సాధ్యమైనంత వరకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా మౌలిక సదుపాయాలను కల్పించాలని దిశ నిర్దేశం చేశారు. దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని విజయవాడ-ఖాజీపేట్ సెక్షన్‌లో డోర్నకల్-మహబూబాబాద్ మధ్య చెరువుకట్ట తెగిపోవడంతో వరద నీరు రైలు పట్టాలపై ప్రవహిస్తుండడంతోపాటు, నీటి ప్రవాహానికి కంకర పూర్తిగా కొట్టుకుపోయింది. సిగ్నలింగ్, కమ్యునికేషన్ వ్యవస్థకు సైతం పూర్తిగా కొట్టుకుపోయింది. వర్షం, వరద ప్రభావిత స్టేషన్లలో నీటి ప్రభావం తగ్గితే తప్ప పునరుద్ధరణచర్యలకు అవకాశం లేదని రైలు మార్గాం నిర్వహణ విభాగం అధికారులు చెబుతున్నారు. డోర్నకల్, మహబూబాబాద్, కేసముద్రం, నేకోండ, వరంగల్లు స్టేషన్లలో మధ్య ఎక్కడి రైళ్లు అక్కడే నిలిపివేశారు. దీంతో విజయవాడక్ష-ఖాజీపేట ప్రధాన రైలు మార్గానికి తీవ్ర అంతరాయం ఏర్పడిన కారణంగా ఈ మార్గం మీదుగా తిరిగే >>2

## నేడు విద్యా సంస్థలకు సెలవు

**విజయవాడ, సెప్టెంబరు 1, ప్రభాతవార్త ప్రతినిధి** ఎడతెరిపి లేని వర్షాలతో రాష్ట్ర వ్యాప్తంగా జన జీవనంస్తంభించింది.భారీ వర్షాలు, వరద ఉధృతి కారణంగా సోమవారం (నేడు) విద్యా సంస్థలకు సెలవుఇవ్వాలని సిఎంచంద్ర బాబు ఆదేశించారు. ఆదేశాలు పాటించని ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. భారీ వర్షాలకు ఇప్పటి వరకు 9 మంది మృతి చెందారు.వారిలో పాఠశాల విద్యార్థులు ఇద్దరు, ఉపాధ్యాయుడు పలువురు గల్లంతయ్యారు.



ఆదివారం విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో మంత్రులు నారాయణ,రవీంద్ర, ఎంపి చిన్ని



విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్ వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణానది



మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వద్ద వరదనీటికి కంకర కొట్టుకుపోవడంతో గాలిలో వేలాడుతన్న రైలు పట్టాలు

# వరద ముంపు

>> జరగకుముందే జరుగకుండా శ్రద్ధ తీసుకోవాలి ఇప్పటికైన కొండ చరియల ప్రాంత,లోతట్టు ప్రాంత నివాశితులను సురక్షిత ప్రాంతాలకు చేర్చాలన్నారు.నిన్నంతా వర్షాలపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించిన చంద్రబాబు ఆదివారం ఉదయం నుంచే వర్షం వలన కలిగిన నష్టం,రవాణా వ్యవస్థ,విద్యుత్తు సరఫరా పునరుద్దరణ అంశాలపై అధికారులతో వర్చువల్ సమీక్షలు ప్రారంభించారు.పాఠశాలకు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో ఉప్పలపాడు దగ్గర ఒక టీచరు,ఇద్దరు విద్యార్థులు వరద నీటిలో కొట్టుకు పోయిన ఘటనను తీవ్రంగా పరిగణించాలన్నారు. భారీవర్షాలు,వరదల సమయంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయి అప్రమత్తతతో ఉంటే ప్రజల ఇబ్బందులను తగ్గించవచ్చని సిఎం చంద్రబాబు సూచించారు. ఇరిగేషన్,రెవిన్యూ శాఖలు సమన్వయంతో చెరువుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో రోడ్లపై భారీ స్థాయిలో నీరు చేరి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతోందన్నారు. వీటిపై దృష్టి పెట్టాలని పరిస్థితి అను గుణంగా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలన్నారు. భారీ వర్షాల,వరదల సమయంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయి అప్రమత్తతతో ఉంటే ప్రజలు ఇబ్బందులను తగ్గించవచ్చును. ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో చెరువుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలి. పరిస్థితి అనుగుణంగా ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టి ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు.వర్షాలు,వరదలు కారణంగా మంచినీరు, ఆహారం కలుషితం అయ్యే అవకాశం ఎక్కువ ఉంది. దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. బాధితులకు మెరుగైన వైద్యసాయం అందించాలన్నారు.ముఖ్యంగా ఏజెన్సీలలో జ్వరాల బారినపడిన గిరిజనులకు వైద్యం అందేలా చూడాలన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలు,వాగులు దాటేందుకు ప్రజలను అనుమతించ వద్దు. ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలన్నారు భారీ వర్షాలు, వరదలపై ఆయా ప్రాంతాల ప్రజల ఫోన్లకు అలెర్ట్ మెసేజ్‌లు ఇవ్వాలి. వరద ఉధృతంగా ఉన్న ప్రాంతాల్లో సహాయక శిబిరాలను ఏర్పాటు చేసి,వరద బాధితులను సురక్షితప్రాంతాలకు తరలించాలన్నారు. విద్యుత్ సరఫరాకు ఇబ్బంది ఉండకుండాలని స్పష్టం చేసారు.ప్రతి కుటుంబానికి కచ్చితంగా నాణ్యమైన ఆహారం అందించాలన్నారు.కాగా రైళ్ళు,బస్సులు రాకపోకలు ఆయా స్టేషన్లలో నిలిచిపోవడంతో ప్రయాణీకులకు అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు.ఏపీలో భారీవర్షాలపై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వ ప్రధానకార్యదర్శి,డీజీపీ,మంత్రులు,జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు ఆయా శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా వర్షాలపై పరిస్థితిని ముఖ్యమంత్రి సమీక్షించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్,డీజీపీ సిహెచ్ ద్వారకా తిరుమలరావులతో సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.సీఎం చంద్రబాబు నేడు మధ్యాహ్నం ప్రకృతి విపత్తు నియంత్రణ సంస్థ కార్యాలయానికి వెళ్ళి అక్కడ నుంచి వరదలు తదితర పరిస్థితులను సమీక్షించారు.

**తీరం దాటిన వాయుగుండం,లోతట్టు ప్రాంతాలు అప్రమత్తంగా ఉండాలి**

బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా నడుమ 12.30-2.30ల మధ్య తీరం దాటిందని,దీని ప్రభావంతో సోమ,మంగళవారాల్లోను పలు చోట్ల మోస్తరు నుండి భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉంది.శ్రీకాకుళం,విజయనగరం, మన్యం, అల్లూరి కాకినాడ,నంద్యాల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.ఏలూరు,కృష్ణా,ఎన్టీఆర్,గుంటూరు, బాపట్ల, పల్నాడు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది,విశాఖపట్టణం, అనకాపల్లి, కోనసీమ, తూర్పు గోదావరి,పశ్చిమగోదావరి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి. వైఎస్ఆర్,చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తెలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు.

## పది మంది మరణించడం భాధాకరం

### డి.సిఎం పవన్‌కల్యాణ్

**విజయవాడ, సెప్టెంబరు 1,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో విజయవాడ, గుంటూరు ప్రాంతాల్లో పదిమంది మరణించడం భాధాకరమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలవాలని జనసేన పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం ఒకప్రకటన విడుదలచేశారు. అధికార యంత్రాంగం చేపట్టే సహాయక చర్యలతో పాటు నాయకులు,శ్రేణులు కూడ సహాయం చేయడం అవసరమన్నారు. ఆహారం,రక్షిత నీరు అందించాలని,అదే విధంగా పిల్లలకు పాలు,బ్రెడ్, బిస్కెట్లు వంటివి అందుబాటులో ఉంచాలని, వైద్య శిబిరాలు ఏర్పాటుచేయడం ఎంతో అవసరమన్నారు. అందరూ సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. తన పుట్టిన రోజు పేరిట వేడుకలు చేయవద్దన్నారు.

## మరో 93 రైళ్లు దారి మళ్లింపు

**విజయవాడ, సెప్టెంబరు 1,ప్రభాతవార్త ప్రతినిధి:** భారీ వర్షాల కారణంగా పట్టాలపై నీళ్ళు చేరడంతో విజయవాడ మీదుగా వెళ్లే 132 రైళ్లను అధికారులు రద్దు చేశారు.మరో 93 రైళ్లను దారి మళ్లించారు. కొండపల్లి, రాయన పాడులో పట్టాలపై నీరు చేరడంతో మూడు రైళ్లు అక్కడే ఆగిపోయాయి. 40 ప్రత్యేక బస్సుల్లో 2 వేల మందిని విజయవాడ స్టేషన్‌కు తరలించారు. ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా ఎన్టీఆర్ జిల్లా అధికారులు అల్పాహారం,భోజన ఏర్పాట్లు చేశారు. మరోవైపు,కీసర టోల్ ప్లాజా వద్ద భారీ ట్రాఫిక్ జాం ఏర్పడింది. కంచికచర్ల మండల పరిధిలోని కీసర మునేరు వరద ఉధృతి పెరగటంతో జాతీయ రహదారిపై నీరు ప్రవహించి కీసర టోల్‌ప్లాజా వద్ద రెండు కిలోమీటర్ల భారీగా ట్రాఫిక్ జాంఅయ్యింది. దీంతో వాహనదారులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మూడు గంటల నుండి ఈ ట్రాఫిక్ లోనే ఉన్నామని ప్రజలు అంటున్నారు. తినడానికి తిండి,తాగడానికి నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. ఏపీలో మరో 24 గంటల పాటు కూడ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు ఇప్పటికే ప్రకటించారు.

## సిఎం చంద్రబాబుకు ప్రధాని నరేంద్రమోడీ ఫోన్

**విజయవాడ,సెప్టెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వరద పరిస్థితులపై సిఎం చంద్రబాబుకు ప్రధాని నరేంద్రమోడీ ఫోన్ చేసి ఆరా తీసారు.ఆయనకు చంద్రబాబు రాష్ట్రంలో వరద పరిస్థితులను వివరించారు.కేంద్రంగా విజయవాడ వరదలో మునిగి ఉందని తెలిపారు.గుంటూరులోను ఇదే పరిస్థితి ఉందని వివరించారు.తమకు కేంద్రం నుంచి సహాయక దళాలు,హెలికాప్టర్లు,పవర్‌బోట్లు కావాలని ప్రధా నికి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి చేసారు. విజయవాడ నగరానికి భారీగా నష్టం వాటిల్లిం దని వివరించారు. పలు జిల్లాల్లో గ్రామాలకు, గ్రామాలకు రహదారి వ్యవస్థ దెబ్బతిని పోయిం దని తెలిపారు.వరద నీరు జాతీయరహదారులపై చేరినందున వాహనాల రాకపోకలు నిలిచాయని తెలిపారు.కేంద్రం సోమవారం నాటికి సహాయక బృందాలు,పవర్‌బోట్లు,హెలికాప్టర్లు పంపిస్తుం దని ప్రధాని హామీ ఇచ్చారు.ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ వరదలపై ఆ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డితో ఫోన్లో మాట్లాడారు.

## ట్రాక్‌లు ధ్వంసం

>> కాలంలో రైల్వే ట్రాక్ ధ్వంసం అయిన సందర్భాలలో అనేక రైళ్ల పట్టాలు తప్పిన ఉదంతాలున్నాయి. ఈ విషయాన్ని ముందుగానే తెలుసుకున్న రైల్వే, పోలీసు సిబ్బంది ఆయా ప్రాంతాలలో గస్తీకాయడంతో ప్రమాదం తప్పింది. చిన్న స్టేషన్ అయిన కేసముద్రంలో అర్ధరాత్రి వేళ నిలిచిపోయిన ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణీకులకు పోలీసులు ఆహారం, నీరు అందించి ఊరట కల్పించారు. కేసముద్రం ప్రాంతంలో రైల్వే ట్రాక్ ధ్వంసం అవడంతో ఈ మార్గంలో రైళ్ల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ ఘటన ఇలావుంటే ఎపిలోని విజయవాడ సమీపంలో గల రాయనపాడు రైల్వే స్టేషన్ భారీ వర్షాట కారణం గా పూర్తిగా మునిగిపోయింది. ఈ స్టేషన్‌లో రైల్వే ట్రాక్ పై ఆరు అడుగుల ఎత్తు నుంచి వరద నీరు ప్రవహించడంతో విజయవాడ నుంచి వైజాగ్ వెళ్లే రైళ్లను రద్దు చేశారు. ఈ స్టేషన్‌కు అంతకు ముందు వచ్చిన రైళ్లలోని ప్రయాణీకులు వరదనీటితో బెంబేలెత్తిపోయారు. అయితే ఈ విషయాన్ని గమనించిన అధికారులు రైలు ప్రయాణికులను బోట్లలో సమీపంలోని బస్ స్టేషన్లకు తరలించి అక్కడి నుంచి విజ యవాడకు తీసుకువెళ్లారు. రాయనపాడులో సంభవించిన మెరుపు వరదల వల్ల చైన్నై న్యూఢిల్లీ మధ్య నడిచే తమిళనాడు ఎక్స్‌ప్రెస్ రైలును అక్కడే నిలిపివేశారు. ఇందులోని ప్రయాణీకులను పడవల ద్వారా విజయవాడకు తరలించి అక్కడి నుంచి ప్రత్యేక రైలులో మరోమార్గం ద్వారా చెన్నైకి తరలిం చారు. కాగా తెలుగు రాష్ట్రాలలో భారీ వర్షాల కారణంగా దక్షిణ మధ్య రైల్వే పలు రైళ్లను రద్దు చేయగా ఇంకొన్నింటిని ఆలస్యంగా నడుపుతోంది.

## నీటి కుంటలో మునిగి ముగ్గురు విద్యార్థులు మృతి

### బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం: మంత్రి స్వామి

**పెద్దారవీడు,సెప్టెంబరు 1,ప్రభాతవార్త :** సరదాగా ఈతకు వెళ్లి ముగ్గురు విద్యార్థులు నీట మునిగి మృతి చెందిన విషాదకర సంఘటన పెద్దారవీడు మండలం పిఎస్ కొత్తపల్లిలో ఆదివారం సాయంత్రం జరిగింది. పిఎస్ కొత్తపల్లి గ్రామా నికి చెందిన కొంత మంది విద్యార్థులు సరదాగా ఆటలాడుకోవడానికి సమీప ప్రాంతానికి వెళ్లారు. అయితే కుంటలో నీరు నిండుగా ఉండటంతో సరదాగా ఈత కోసం ముగ్గురు విద్యార్థులు దిగారు. కొత్తపల్లి శివ(10),కొత్తపల్లి మను(8), అర వీటి ఏడుకొండలు(9) నీటిలో మునిగిపోయి మృతి చెందారు. వీరిని కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో కళెదుటే తమ మిత్రులు మృతి ఒడిలో చేరుతుండటంతో కేకలు వేశారు. వారితో పాటు వెళ్లిన విద్యార్థులు కేకలు వేసుకుంటూ గ్రామంలోకి పరుగులు తీశారు. అయితే గ్రామస్తులు వచ్చేలోపే విద్యా ర్థులు విగత జీవులుగా మారారు. తమ కళ్లెదుటే క్షణాల్లో మాయమైన కుమారుల మృతిని జీర్ణించుకోలేని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ముగ్గురు విద్యార్థుల దుర్ఘట నతో పిఎస్ కొత్తపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**విద్యార్థుల మృతి వార్త కలిచివేసంది : మంత్రి స్వామి**

పెద్దారవీడు మండలం పిఎస్ కొత్తపల్లి నీటి కుంటలో మునిగి ముగ్గురు మృతిచెందిన సంఘ టన తనను ఎంతోకలిచివేసిందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజ నేయస్వామి ఆవేదన వ్యక్తంచేశారు. ఎంతో భవి ష్యత్తు ఉన్న విద్యార్థులు నీటి కుంటలో పడి చనిపోవడం బాధాకరమన్నారు.బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి స్వామి భరోసా ఇచ్చారు.

నీటి కుంటలో చనిపోయిన విద్యార్థుల కుటుంబా లకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని యర్రగొండపాలెం టిడిపి ఇంచార్జి ఎరిక్షన్‌బాబు భరోసా ఇచ్చారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 01/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 425783
2nd Prize Rs.7000/- 44907
3rd Prize Rs.3500/-
18512 19284 22581 28772 33145
41116 73567 82251 85651 98387
4th Prize Rs.200/-
0660 0903 0962 1579 4855
4919 6370 8709 9128 9391
5th Prize Rs.100/-
0032 2807 3607 5132 6865
7430 7585 8607 9028 9487
6th Prize Rs.50/-
0151 2163 3625 4885 6788 8713
0265 2247 3656 4991 7252 8721
0327 2299 3810 5025 7281 8978
0351 2317 3819 5028 7350 9142
0731 2636 4009 5047 7517 9162
0817 2645 4117 5059 7606 9217
0920 2675 4283 5130 7639 9248
1115 2694 4315 5178 7668 9353
1174 2844 4330 5292 7669 9502
1199 2861 4499 5436 7688 9541
1368 3063 4548 5781 7795 9589
1448 3234 4570 5830 8093 9595
1683 3312 4620 6064 8148 9633
1795 3328 4667 6122 8267 9770
1855 3503 4729 6389 8530 9813
1983 3531 4799 6634 8559
2140 3544 4878 6695 8710

SINGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 090633
2nd Prize Rs.7000/- 98308
3rd Prize Rs.3500/-
01339 11175 15696 21580 35324
38589 46331 47908 56065 81893
4th Prize Rs.200/-
0709 0758 3511 3558 6569
7038 7312 7794 7936 8530
5th Prize Rs.100/-
0107 0432 2510 2736 2842
2898 3973 6935 7105 7161
6th Prize Rs.50/-
0016 1845 3117 5094 6704 8781
0053 1852 3380 5175 6956 8856
0410 1928 3443 5229 6981 8871
0678 1947 3467 5243 7342 8952
0754 2049 3582 5326 7557 9035
0770 2226 3668 5602 7766 9058
0815 2244 3898 5701 7819 9068
0889 2261 4004 5899 7851 9100
0890 2351 4422 5961 8252 9197
0921 2413 4466 6039 8310 9551
0970 2422 4498 6098 8434 9578
1312 2633 4501 6150 8457 9719
1342 2688 4617 6434 8503 9773
1344 2809 4685 6467 8556 9794
1364 2897 4860 6544 8560 9904
1621 3001 4901 6601 8721
1753 3097 4912 6694 8772

THE GOVERNMENT OF BODOLAND
Results of 01/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 523633
2nd Prize Rs.7000/- 24326
3rd Prize Rs.3500/-
01242 47218 49365 52200 66983
70183 71144 78723 96730 97217
4th Prize Rs.200/-
2125 2403 3666 3918 4515
4743 4893 7478 8992 9835
5th Prize Rs.100/-
0813 1071 1132 1763 2364
5381 5856 5948 6599 6853
6th Prize Rs.50/-
0091 1480 3529 5315 6784 8440
0273 1483 3663 5387 6842 8586
0373 1503 3854 5403 7190 8747
0482 1828 3865 5467 7207 8786
0584 2000 3891 5468 7219 8801
0602 2018 4023 5524 7316 9106
0711 2250 4149 5759 7490 9128
0891 2269 4241 5945 7506 9195
0996 2402 4274 5995 7750 9415
1142 2583 4332 6074 7815 9471
1145 2681 4356 6358 7844 9552
1170 3068 4431 6445 7864 9795
1238 3226 4671 6497 7953 9813
1252 3252 4850 6510 8007 9963
1367 3360 4976 6543 8017 9967
1441 3406 4979 6765 8187
1458 3429 5017 6766 8319

NALLANERAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 984401
2nd Prize Rs.7000/- 22122
3rd Prize Rs.3500/-
12590 20363 31402 32968 36639
39362 52276 60942 74771 87838
4th Prize Rs.200/-
0105 1381 3389 6307 6336
6923 7025 7244 9032 9956
5th Prize Rs.100/-
0816 2331 2825 3011 3174
3362 4582 5117 6325 8368
6th Prize Rs.50/-
0038 1862 3515 4517 6889 8755
0049 1871 3601 4729 6916 8889
0056 1905 3672 4892 7017 9048
0166 2061 3729 4929 7106 9172
0211 2067 3747 5061 7391 9277
0221 2135 3749 5064 7413 9410
0388 2202 3812 5277 7555 9454
0411 2632 3861 5382 8007 9484
0602 2639 3907 5440 8061 9527
1093 3077 4038 5506 8173 9573
1174 3104 4243 5636 8349 9574
1390 3186 4302 5659 8458 9609
1395 3242 4309 5678 8474 9715
1464 3290 4317 6138 8567 9731
1534 3457 4346 6248 8572 9901
1681 3467 4424 6352 8685
1731 3509 4514 6516 8724

KUIL SERIES Dr No:9
1st Prize Rs.100000/- 898849
2nd Prize Rs.7000/- 21896
3rd Prize Rs.3500/-
16828 17868 32911 45421 59874
61450 66235 74850 85570 94507
4th Prize Rs.200/-
0961 1006 3031 3521 5823
6236 6630 7271 8940 9635
5th Prize Rs.100/-
1798 2774 3952 5107 5291
6556 7071 8067 8745 8956
6th Prize Rs.50/-
0027 2346 3780 5019 6342 8640
0186 2476 3866 5245 6392 8946
0595 2493 3882 5259 6618 9006
0619 2558 3915 5310 6620 9134
0916 2620 4032 5348 7197 9172
0925 2636 4107 5484 7447 9219
0966 2646 4143 5517 7547 9250
0995 2709 4232 5652 7725 9376
0997 2933 4433 5690 7775 9407
1153 3000 4446 5777 7886 9458
1197 3018 4497 5829 7930 9519
1289 3151 4621 5840 8050 9694
1412 3252 4860 6039 8173 9752
1825 3310 4881 6139 8227 9943
1834 3316 4925 6269 8329 9984
1917 3414 4959 6274 8530
2287 3501 4967 6304 8586

ROSA SERIES Dr No:9
1st Prize Rs.100000/- 318522
2nd Prize Rs.7000/- 61184
3rd Prize Rs.3500/-
04788 22457 42499 44074 47552
49249 76273 82037 84683 87381
4th Prize Rs.200/-
0858 4196 4381 4603 4846
6190 7944 8405 8978 9088
5th Prize Rs.100/-
0674 0945 4653 5706 5863
7183 7779 8136 9563 9643
6th Prize Rs.50/-
0044 2365 3492 5813 7601 8614
0094 2542 3645 5921 7625 8766
0204 2644 3652 5929 7649 8792
0355 2649 3669 6001 7697 9137
0483 2697 3793 6211 7719 9362
0510 2701 3971 6281 7769 9382
0550 2743 3984 6284 7809 9449
0638 2748 4140 6386 7910 9473
0941 3108 4159 6464 7964 9487
0958 3198 4432 6627 8067 9532
0981 3241 4740 6911 8085 9552
1156 3247 4768 7160 8202 9620
1256 3300 4799 7200 8210 9695
2025 3349 4877 7210 8281 9731
2236 3355 4935 7297 8306 9822
2308 3380 5245 7358 8425
2311 3485 5248 7470 8501

KUMARAN SERIES Dr No:9
1st Prize Rs.100000/- 128715
2nd Prize Rs.7000/- 09605
3rd Prize Rs.3500/-
05053 06884 12416 28616 40413
51678 67316 68628 68663 79319
4th Prize Rs.200/-
0923 1926 2841 3514 3535
3887 5566 6378 6972 9309
5th Prize Rs.100/-
0281 1053 1505 3236 3629
6014 6174 6283 6486 9442
6th Prize Rs.50/-
0115 1852 3245 5766 7199 8858
0202 1885 3357 5882 7264 9000
0380 1906 3573 5911 7511 9103
0415 1911 3602 5936 7563 9171
0536 1921 3743 5996 7646 9212
0605 1990 4438 6010 7663 9253
0633 2056 4551 6115 7728 9312
0824 2117 4812 6306 7729 9362
0871 2159 4879 6528 7779 9443
0922 2266 4931 6604 8206 9450
0997 2368 5037 6652 8248 9487
1428 2446 5072 6769 8394 9560
1482 2637 5190 6790 8485 9749
1611 2985 5192 6793 8575 9854
1739 3066 5467 6897 8578 9884
1741 3092 5669 7144 8624
1816 3093 5757 7145 8835

VISHNU SERIES Dr No:9
1st Prize Rs.100000/- 485497
2nd Prize Rs.7000/- 97577
3rd Prize Rs.3500/-
03328 19142 31594 33524 41717
61336 61413 73030 91770 98448
4th Prize Rs.200/-
0587 1501 2067 2384 2838
4563 4989 6544 7255 8811
5th Prize Rs.100/-
4193 4469 4963 5222 6768
6926 7749 8181 8610 9990
6th Prize Rs.50/-
0054 1709 3190 5533 7155 8534
0073 1806 3219 5636 7176 8701
0158 1808 3406 5785 7222 8745
0177 1911 3476 5809 7473 8863
0400 2039 3534 5860 7527 8907
0655 2052 3594 5877 7549 9002
0868 2114 4328 5879 7608 9144
0947 2144 4347 5963 7747 9248
1092 2176 4506 6174 7973 9300
1162 2437 4583 6190 8005 9470
1248 2489 4684 6192 8042 9509
1368 2516 4733 6200 8058 9518
1470 2623 4801 6350 8247 9745
1479 2657 4929 6383 8368 9818
1486 2682 5006 6793 8485 9891
1487 2809 5025 6830 8490
1668 3037 5203 6915 8522

DEAR SERIES Dr No:9
1st Prize Rs.100000/- 429746
2nd Prize Rs.7000/- 85561
3rd Prize Rs.3500/-
12204 31373 34795 38814 49004
52141 64797 65956 74904 88491
4th Prize Rs.200/-
0405 0587 2316 2540 2723
2974 4035 4068 7477 9957
5th Prize Rs.100/-
0125 0127 2555 2668 4780
5534 6915 7613 9464 9635
6th Prize Rs.50/-
0205 1986 3709 5447 7005 8699
0384 2385 3718 5562 7013 8705
0447 2406 3866 5690 7351 8936
0450 2570 4046 5915 7424 8991
0493 2692 4462 6009 7454 9036
0614 2905 4469 6107 7557 9102
0776 2961 4554 6132 7626 9186
0842 3045 4808 6373 7814 9375
0858 3077 4960 6381 7915 9493
0937 3163 5025 6391 8035 9537
1004 3254 5040 6493 8161 9623
1323 3294 5091 6595 8265 9753
1452 3296 5264 6611 8349 9757
1480 3335 5307 6624 8406 9760
1679 3391 5359 6658 8444 9937
1777 3483 5389 6790 8558
1978 3602 5401 6849 8615

THANGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 873834
2nd Prize Rs.7000/- 03116
3rd Prize Rs.3500/-
03233 26723 38321 40271 42975
49503 62347 65743 67949 83347
4th Prize Rs.200/-
0986 1899 3832 6512 7607
8010 9218 9319 9566 9981
5th Prize Rs.100/-
0853 1003 2178 3816 4211
5596 6745 8868 9185 9969
6th Prize Rs.50/-
0125 2048 4158 5604 6866 8313
0174 2074 4166 5621 6995 8440
0370 2108 4187 5658 7100 8570
0485 2330 4554 5815 7193 8618
0731 2359 4563 5993 7223 8637
0737 2395 4700 6036 7407 8738
0958 2517 4830 6168 7433 8874
0985 2627 4852 6247 7575 8921
1142 2675 4934 6298 7587 8996
1259 2694 4971 6424 7695 9025
1272 2816 5008 6438 7707 9372
1301 2972 5009 6518 7747 9494
1426 3066 5149 6572 7772 9520
1439 3313 5211 6647 7774 9795
1777 3687 5369 6752 7887 9935
1780 3948 5498 6768 8277
1962 4097 5563 6864 8306

SWARNALAXMI SERIES Dr No:9
1st Prize Rs.100000/- 843740
2nd Prize Rs.7000/- 87959
3rd Prize Rs.3500/-
19422 21245 32648 43215 54346
65258 65884 76786 87779 98353
4th Prize Rs.200/-
2126 2318 2323 2394 4481
4568 4719 5047 5486 5797
5th Prize Rs.100/-
0333 3955 5012 5163 7123
7416 7728 8531 8607 9581
6th Prize Rs.50/-
0131 1881 3530 5185 6127 8038
0208 1985 3786 5332 6179 8046
0241 2319 3870 5354 6203 8264
0460 2387 3880 5405 6230 8377
0494 2462 4244 5439 6231 8652
0737 2515 4251 5506 6452 8714
0741 2553 4331 5509 6509 9107
0844 2571 4386 5642 6643 9114
0853 2757 4499 5674 7380 9132
0949 2781 4544 5764 7484 9263
1100 2816 4554 5768 7522 9292
1131 3026 4581 5863 7532 9529
1153 3136 4617 5888 7601 9575
1169 3170 4638 5934 7623 9585
1247 3378 4705 5957 7698 9843
1693 3396 4828 6012 7756
1872 3423 5109 6051 8007

LION SERIES Dr No:9
1st Prize Rs.100000/- 218971
2nd Prize Rs.7000/- 64863
3rd Prize Rs.3500/-
18418 29470 31153 31481 42323
42756 53650 75396 86796 97624
4th Prize Rs.200/-
0729 0863 1932 3077 4894
5368 7266 7412 7741 8620
5th Prize Rs.100/-
0045 0532 1359 2389 5028
7648 7662 8920 9699 9895
6th Prize Rs.50/-
0205 1192 3021 4528 6398 8821
0275 1319 3200 4551 6598 9045
0368 1379 3424 4711 6708 9057
0437 1570 3460 4742 7164 9206
0496 1665 3472 4775 7214 9489
0518 1670 3491 4799 7318 9492
0530 1857 3687 5237 7539 9584
0620 1870 3743 5484 7602 9633
0667 1951 3826 5487 7632 9693
0761 1956 3999 5662 7817 9716
0764 2002 4005 5735 8190 9835
0805 2097 4053 5848 8206 9836
1028 2099 4214 5872 8278 9842
1054 2227 4278 5891 8321 9867
1101 2341 4281 5921 8376 9928
1150 2513 4316 6065 8574
1170 2679 4318 6396 8781

## నీలంసాగర్ డ్యాంకు భారీగా వరద నీరు

### ముమ్మరంగా రెండు జలవిద్యుత్ కేంద్రాలు ఉత్పత్తి



శ్రీశైలం డ్యాం పది గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్న దృశ్యం

**శ్రీశైలంప్రాజక్టు, సెప్టెంబర్ 1,ప్రభాతావార్త:** శ్రీశైలం నీలం సాగర్ డ్యాం కృష్ణమ్మ ఉప్పొంగుతుంది. భారిగా వరద నీటితో జలకళను సంతరించు కుంది. భారి వర్షాలు కురియడంతో ఎగువన ఉన్నా జలశయాలు నిండిపోంగిపోర్లుతున్నాయి. రిజర్వాయర్ల నీటినిల్వ సామర్థ్యం మేరకు ఉంచుకోని అదనపు నీటిని దిగువ జలశయాలకు నీటిని క్రస్ట్‌గేట్లద్వారా విడుదల చేయడం జరుగు తుంది. శ్రీశైలం రిజర్వాయర్‌కు వరద నీటి ఉధృతి మరింత పెరగడంతో జలశయం 10 రెడి యల్ క్రస్ట్‌గేట్ల స్పిల్‌వే గుండా 4,06,242 క్యూసెక్యుల నీటిని దిగువ సాగర్‌కు విడుదల చేయడం జరుగుతుంది. ఒక్కొక్క క్రస్ట్‌గేటును 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి నీటిని విడుదల చేస్తున్నారు. అదే విధంగా కుడిగట్టు జలవిద్యుత్ కే ంద్రం నుండి విద్యుత్ ఉత్పత్తి అనంతరం 30,181 క్యూసేక్యుల నీరు,ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రం నుండి 37,882 క్యూసేక్యుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.డ్యాం స్పిల్‌వే,రెండు విధ్యుత్ ఉత్పత్తి కేంద్రాల నుండి మొత్తం 4,74,305 క్యూసేక్యుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. శ్రీశైలం రిజర్వయర్ నీటిమట్టం ఆదివారం 6గంటల సమయానికి 884.90 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 214.3638 టియంసిలుగా నమొదు అయింది.గడచిన ఇరవైనాలుగు గంటల్లో ఏపి జలవిద్యుత్ కేంద్రంలో 14.577 మీలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేశారు.

## ఎన్డీఆర్ఎఫ్ బృందాల రాక

>>న్నట్లు కేంద్ర హోం కార్యదర్శి తెలిపారన్నారు. సహాయక చర్యలకు ఆరు హెలికాప్టర్లు వచ్చే అవకాశం ఉందన్నారు.సోమవారం నుంచి హెలికాప్టర్‌లు సహాయక చర్యల్లో పాల్గొంటాయని సిఎం చంద్రబాబు తెలిపారు.ఇబ్బందుల్లో ఉన్నవారందరిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తా మని చంద్రబాబు స్పష్టం చేసారు.గతంలో ఎన్నడు లేని రీతిలో కృష్ణా,గుంటూరు జిల్లాలో భారీ వర్షం కురిసిందన్నారు. సహాయకచర్యల కోసం రాష్ట్రం లోని అన్ని జిల్లాల అధికారులను శాఖ చర్యల కోసం విజయవాడ పిలిపిస్తున్నామన్నారు. సహాయ కచర్యల కోసం టోల్‌ఫ్రీనెంబర్లుతో 112,107 కంట్రోలు రూమ్‌లు ఏర్పాటు చేసామన్నారు. ముంపు ప్రాంత ప్రజలకు విజయవాడలోని అన్ని పంక్షన్‌హాళ్లలో పునరావాసం కల్పించామన్నారు. అక్షయపాత్ర ద్వారా భోజనం అందిస్తామన్నారు. నల్గొండ,ఖమ్మంలో పడుతున్న వర్షాలు కృష్ణా ఉప నదుల ద్వారా నీరు కృష్ణకు వచ్చి చేరుతుంద న్నారు.వరదబాధితులందరికి సహాయక చర్యలు అందుతాయన్నారు.

## మునిగిన రైలు మార్గాలు

>> అనేక రైళ్లను భద్రతా కారణాల దృష్ట్యా రద్దు చేయడంతోపాటు అనేక రైలు సర్వీసులను హైదరాబాద్, గుంటూరు, గుంతకల్లు రైల్వే డివిజన్లమీదుగా మళ్లించామన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేకంగా హెల్ప్‌లైన్ నెంబర్‌లను ఏర్పాటు చేశామన్నారు. సికింద్రాబాద్ 040-27786140, 040- 27786170, హైదరాబాద్ 9676904334, 27782660, విజయవాడ 756305697, ఖమ్మం 087422224541, 7815955306, 27782985, వరంగల్లు 906332808, 27782751, ఖాజీపేట 0879-2576430, 27782660, రాజమండ్రి 0883-2420541, 0783-2420543, ఒంగోలు 7815909469, తెనాలి 08644 227600, నెల్లూరు 7815909469, గూడూరు 08624250795, గుడివాడ 7815909462, బీమవరం టౌన్ 7815909462, తుని 7815909479, గుంటూరు 9701379072, నరసరావుపేట 9701379978, నడికూడి 9701379968, 7989875492, నల్గొండ 9791379966, 9030330121, మిర్యాల గూడ 8501978404, నంద్యాల 944028 9105, 7702772080, దొనకొండ 70937 45898. స్టేషన్లలో హెల్ప్‌లైన్‌లుఏర్పాటు చేశారు.

## బాధితుల తరలింపు

>> మొత్తం 17 బృందాలు,7జిల్లాల్లోని 22 ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టామ న్నారు. ఎటువంటి అత్యవసర పరిస్థితులనైన ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. దీనికి అవసరమైన అయిదుబోట్లు,ఒక హెలికాప్టర్ సిద్ధంగా ఉంచామన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అధిక వర్షాల కారణంగా ఏర్పడిన పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ అధికారలతో సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాలని నిర్దేశించారన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 02-09-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
అమావాస్య పూర్తి
మఖ రా. 12.19
వర్జ్యం ఉ.11.03-12.50
దు.ము. 12.41-1.31
2) మ.3.11-4.01
రాహుకాలం - ఉ.7.30-9.00

### వార్తాఫలం

**మేషం :** పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**వృషభం :** ఆర్థిక లావాదేవీలు ఊరటకలిగిస్తాయి. దీర్ఘకాలిక ఋణబాధలు తొలుగుతాయి.

**మిథునం:** ఆకస్మిక ప్రయాణాలు లభిస్తాయి. సొంత ఆలోచనలతో ముందుకు సాగడం మంచిది.

**కర్కాటకం :** ప్రత్యర్థుల పై పట్టు సాధిస్తారు. వృత్తి వ్యాపారాలలో లాభాలు సాధిస్తారు.

**సింహం :** ఉద్యోగులకు ఏర్పడిన చికాకులు తొలుగుతాయి. భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**కన్య:** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాలవారికి ప్రోత్సాహకరంగా వుంటుంది. ధనలాభం.

**తుల :** చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా సాగుతాయి. ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా వుండును.

**వృశ్చికం:** ప్రత్యర్థులు సైతం మిత్రులుగా మారి సాయం అందిస్తారు. వివాహ యత్నాలు ముమ్మరం చేస్తారు.

**ధనుస్సు:** వృత్తి - వ్యాపారాలలో ఎదురైన ఆటుపోట్లు తొలగించుకుంటారు. ప్రయాణాలు.

**మకరం:**నూతన భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. కాంట్రాక్టులు దక్కించుకుంటారు.

**కుంభం :** అనుకోని అతిథులనుండి ఆహ్వానాలు అందుతాయి. సేవా కార్య క్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**మీనం :** కుటుంబ సభ్యులనుండి సహాయసహకారాలు అందుతాయి. శుభవార్తలు వింటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

2-9Pg3exHMNWJQEK.qxd:2-9Pg3exHMNWJQEK.qxd 1/1/02 6:15 AM Page 1



# 30యేళ్ల సిఎం చంద్రబాబు

## ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు చేపట్టి మూడు దశాబ్దాలు

**విజయవాడ, సెప్టెంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** సీబీఎన్ ఆయన పొట్టిపేరు,రాజకీయాల్లో అది విశ్వవిఖ్యాతం,పరిపాలనలో అపర చాణక్యానికి నిదర్శనం.ఆయనే చంద్రబాబునాయుడు, విద్యార్థి దశనుంచి గమనిస్తే 50యేళ్ల దగ్గర, దగ్గర రాజకీయ జీవనం ఆయనది,అధికార పక్షనేత,విపక్షనాయకునిగా ఆయన ఒకే వైఖరి ఒక్కటే.మొక్కవోని ధైర్యం,స్థయిర్యం.ఇప్పటికి నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రి పదవిని చేపట్టినేటి 30ఏళ్ళు ఈ అనితర సాధ్యనేత తొలిసారి 1995 సెప్టెంబర్1 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు తొలిసారి ప్రమాణ స్వీకారం చేసారు.అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌ను గద్దెదించి అధికారం చేపట్టారు.అది రాజకీయంగా ప్రజలను మెప్పించి మరి అధికారంలో అడుగుపెట్టారు. అత్యంత జనాదరణ ఉన్న ఎన్టీఆర్‌ను పక్కన పెట్టి ప్రజలు చంద్రబాబును ముఖ్యమంత్రిగా అంగీకరించడం ఆయన రాజకీయ చతురతకు నిదర్శనం,ఇప్పటి వరకు 14 ఏళ్ళు ముఖ్య మంత్రిగా,15 ఏళ్ళు ప్రతిపక్షనేతగా చంద్రబాబు వ్యవహరించారు.తెలంగాణా ఏపీతో విడిపో యాక ఆంధ్రప్రదేశ్ 2014లో ఆయన తొలి ముఖ్యమంత్రిగా వ్యవహరించారు,2019-24 మధ్య విపక్షనేతగా నిలిచారు.తొలి సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత 30ఏళ్ళ అధికార పాలనా వ్యవస్థలో ఆయన ఓ విశిష్టతను చూపించారు. అయిదేళ్ళ విపక్ష నేతగా ఉండి. మూడునెలల కితం అధికారం చేపట్టిన చంద్రబాబు ఆయనకున్న గ్రేట్ అడ్మినిస్ట్రేటర్, పొలిటికల్ సీఈవో అనే బిరుదులకు తగినట్లుగానే రాష్ట్రాన్ని దేశంలో నెంబరు1 నిలిపేందుకు శక్తివంచనల లేకకుండా శ్రమిస్తున్నారు.రెండు నెలలలో కేంద్రాన్ని ఒప్పించి రాష్ట్రాభివృద్ధి రూ.15వేల కోట్లు నిధులు ఇచ్చేందుకు బడ్జెట్‌లో ప్రతిపాదింప చేసారు.రాష్ట్రంలో అత్యధిక కాలం సీఎంగా చేసిన రికార్డు సీబీఎన్‌దే!

# రైల్వేలో మోగిన ఎన్నికల నగారా

### దేశ వ్యాప్తంగా రైల్వే కార్మిక సంఘాల గుర్తింపునకై ఎన్నికలు

### పోలింగ్ డిసెంబర్ 4 నుంచి 6 వరకు

### డిసెంబర్ 12న కౌంటింగ్, ఫలితాలు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** భారతీయ రైల్వేలో కార్మిక సంఘాల గుర్తింపుకై ఎన్నికల నగారా మోగింది. దేశ వ్యాప్తంగా భారతీయ రైల్వే చరిత్రలో మూడోసారి రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికల నిర్వహించేందుకు రైల్వే బోర్డు ఎస్‌బిఇ కమిటీ కన్వీనర్ రాజీవ్ గాంధీ నోటిఫికేషన్ జారీ చేశారు. జోనల్ రైల్వేలు, మెట్రో రైల్వే ఉత్పత్తి కర్మాగారాలలో నిర్వహించే ఎన్నికల నోటిఫికేషన్‌ను జారీ చేస్తాయని ఆయన తన ఆదేశాల్లో పేర్కొన్నారు. నామినేషన్ల దాఖలుకై అక్టోబర్ 25 చివరి తేది, నవంబర్ 11న నామినేషన్ల పరిశీలన, నవంబర్ 14న నామినేషన్ల ఉపసంహాఖరణకు చివరి తేదీ. కాగా డిసెంబర్ 04 నుంచి 06 వరకు వరుసగా మూడు రోజులపాటు పోలింగ్ ప్రక్రియను నిర్వహిస్తారు. డిసెంబర్ 10న రీ పోలింగ్ అనంతరం, డిసెంబర్ 12న ఎన్నికల కౌంటింగ్, ఫలితాలను వెల్లడిస్తామని రైల్వే బోర్డు అధికార వర్గాలు తెలిపాయి.

# హిడెన్ కెమెరాలు బ్లూమీడియా సృష్టే

### కుంభకోణాల నుంచి పక్కదారి పట్టించేందుకే లేనిపోని ఆరోపణలు

### రాష్ట్రంలోని విద్యార్థులంతా నా బిడ్డల్లాంటివారే

### జగన్ మాదిరి తల్లీ,చెల్లిని రోడ్లపైకి గెంటేసే రకంకాదు

### మంగళగిరి నియోజకవర్గ పర్యటనలో మంత్రి నారా లోకేష్ ధ్వజం



**మంగళగిరి,సెప్టెంబర్ 1,ప్రభాతవార్త :** గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల బాత్రూమ్‌లలో హిడెన్ కెమెరాలు బ్లూమీడియా సృష్టి మాత్రమేనని, అక్కడ కెమెరాలు ఉన్నట్లు ఎటువంటి ఆధారాలు లభించలేదని రాష్ట్ర విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.మంగళగిరి నియోజకవర్గంలో ముంపు ప్రాంతాలను పరిశీలించిన అనంతరం కార్పొరేషన్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ నేతల సినీనటి వేధింపుల కేసు,మద్యం కుంభకోణం,భూ అక్రమాలు వరుసగా బయల్పడుతుండడంతో వాటినుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకే హిడెన్ కెమెరాల నాటకానికి తెరలేపారని ధ్వజమెత్తారు. విద్యాశాఖ మంత్రిగా రాష్ట్రంలో చదివే విద్యార్థులంతా నా బిడ్డల్లాంటి వారేనని,వారిని క్షేమంగా కాపాడుకునే బాధ్యత పూరి_గా తమదేనని అన్నారు.గుడ్లవల్లేరులో నలుగురు విద్యార్థుల మధ్య జరిగిన ఒక వ్యక్తిగత అంశం ఈ గొడవకు కారణమైందని,సంబంధిత విద్యార్థిని డిటెయిన్ చేసి ఇప్పటికే అదుపులోనికి తీసుకున్నామన్నారు.నూజివీడు ట్రిపుల్ ఐటిలో ఆహారం కలుషితమైందని తెలిసిన వెంటనే డైరెక్టర్‌ను విధులనుంచి తొలగించామని,ముగ్గురు ఉన్నతాధికారులతో పర్యవేక్షక కమిటీని నియమించామని తెలిపారు.జగన్మోహనరెడ్డి మాదిరిగా తాను తల్లీ,చెల్లిని రోడ్లపైకి గెంటేసే రకం కాదని, విద్యార్థినులను తన తోబుట్టువులుగా భావించి కంటికి రెప్పలా కాపాడతానని స్పష్టంచేశారు. నాడు-నేడు పేరుతో జగన్ ప్రభుత్వం వేలకోట్లు ఖర్చుచేసినట్లు తప్పుడు లెక్కలు చెబుతోందని,అదే నిజమైతే రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో గత అయిదేళ్ళలో 10లక్షల మంది విద్యార్థులు ఎందుకు తగ్గారని నిలదీశాడు. డిజిటల్ క్లాస్‌రూమ్‌లు జగన్ కొత్తగా ఏమీ కనిపెట్టలేదని,అవి అంతకుముందే ఉన్నాయన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించకుండా రంగులు వేసి వందలకోట్లు దిగమింగారని దుయ్యబట్టారు. విద్యార్థులకు సరఫరాచేసే గుడ్లు,చిక్కీలు, ఆయాల జీతాలు కూడా బకాయి పెట్టి వెళ్ళారని,వాటన్నింటిని ఒక్కొక్కటిగా తాము విడుదల చేస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో ప్రైవేటు స్కూళ్ళకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత ్వ లక్ష్యమని,ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తామని మంత్రి నారా లోకేష్ స్పష్టంచేశారు.

# నూజివీడు ట్రిపుల్ ఐటి విద్యార్థుల అస్వస్థతపై మంత్రి లోకేష్ అసహనం

**విజయవాడ, సెప్టెంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** నూజివీడు ట్రిపుల్ ఐటీలో కలుషితాహారం తిని పెద్ద సంఖ్యలో విద్యార్థులు అనారోగ్యానికి గురైన ఉదంతాన్ని రాష్ట్ర విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా పరిగణించారు. ఎక్స్ వేదికగా ఆయన ఈ అంశంపై స్పందిస్తూ విద్యార్థుల ఆహారం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ చంద్రశేఖర్‌ను ఆ భాధ్యతల నుండి తప్పిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు,ఆయన స్థానంలో వరంగల్ నిట్ ఆచార్యుడైన చంద్రశేఖర్‌ను గత ప్రభుత్వం డైరెక్టర్‌గా నియమించినట్లు తెలిపారు. ట్రిపుల్ ఐటీ విద్యార్థులు వారి తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని పాదుకొల్పే చర్యల్లో భాగంగా పర్యవేక్షణకు త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారు. కళాశాల విద్య కమీషనర్ పోలా భాస్కర్,ఉన్నత విద్యామండలి ఇన్‌ఛార్జి ఛైర్మన్ రామ్మోహనరావు, ఏలూరు కలెక్టర్ వెట్రి సెల్వీ ఇందులో సభ్యులుగా ఉంటారు. ఆహార నాణ్యత కొన్ని సున్నితమైన అంశాలపై ఫిర్యాదుల స్వీకరణ,ఇతరత్రా సమస్యల సత్వర పరిష్కారానికి ఈ కమిటీ ప్రణాళికను రూపొందించాలని మంత్రి లోకేష్ సూచించారు.తీ సభ్య కమిటీకి భాధ్యతలు వెల్లండించారు.విద్యార్థులకందిస్తున్న ఆహార నాణ్యత,పారిశుద్ధ్యం,మెస్‌లో పరిశుభ్రత చర్యల కోసం ప్రామాణిక ఆపరేటింగ్ ప్రోటోకాల్ అమలు,వసతిగృహాల్లో మెరుగైన ప్రమాణాల అమలుకు చర్యలు తీసుకోవడాన్ని ఈ కమిటీ పరిశీలించనుంది.ట్రిపుల్‌ఐటీ అవసరాల మేరకు చిన్న చిన్న మరమ్మత్తులు చేయడం,లైంగిక వేధింపులపై ఫిర్యాదుల పరిష్కారానికి అంతర్గత కమిటీ వేయడం,ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా విచారణ చేపట్టి సత్వరం చర్యలు తీసుకోవడం,ప్రతి డిపార్ట్‌మెంట్ స్థాయిలో తగినయంత్రాంగాన్ని ఏర్పాటు చేసి డ్రగ్,పొగాకు రహితంగా తీర్చిదిద్దడంపై కార్యాచరణ ప్రణాళికను రూపొందించనుంది. విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించడం,జీవన నైపుణ్యానికి చర్యలు తీసుకోవడం,కళాశాల వెల్‌నెస్ టీం ఏర్పాటును కమిటీ పరిశీలిస్తుంది. వెల్‌నెస్ టీంలో విద్యార్థి సంక్షేమ డీన్,ఇద్దరు సీనియర్ అధ్యాపకులు సభ్యులుగా,ప్రతి విభాగంనుండి విద్యార్థి, మానిట్లు, తల్లిదండ్రులు ప్రతినిధులుగా ఉంటారు.

# హాస్టల్ పిల్లలు జాగ్రత్త

## బిసీ వెల్ఫేర్ సెక్రటరీకి మంత్రి సవిత ఆదేశం



**సచివాలయం, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త :** భారీగా వరా ్షల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని,బిసి సంక్షేమ హాస్టళ్ళ పిల్లలను జాగ్రత్తగా చూసుకో వాలని బిసి వెల్ఫేర్ సెక్రటరీ పోలా భాస్కర్‌ను మంత్రి సవిత ఆదేశించారు.ఈ మేరకు ఆదివారం ఫోన్‌లో వెల్ఫేర్ సెక్రటరీని మంత్రి అప్రమత్తం చేశారు.రాష్ట్ర ్ంలో భారీ వర్షాలు కురుస్తున ్న నేపథ్యంలో అంటురోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు.హాస్టళ ్లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.కాచి వడపోసి చల్లార్చిన నీటిని మాత్రమే విద్యార్థులకు ఇవ్వాలన్నారు.ఆహారం కూడా వేడిదే అందివ్వాలని మంత్రి సవిత ఆదేశించారు.ముఖ్యంగా వర్షపునీరు లీకేజి ఉన్న భవనాల నుంచి విద్యార్థులను సురక్షిత భవనంలోనికి తరలించాలన్నారు.వర్షం పూర్తిగా తగ్గిపోయిన తర్వాత ఆయా హాస్టళ్ళ నాణ్యత పరిశీలించి, సురక్షితం అనుకుంటేనే విద్యార్థులను వెనక్కి రప్పించాలని ఆదేశించారు. విద్యార్థులకు జ్వరం,ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించగానే వైద్య సేవలు అందించాలన్నారు. వీలైతే వైద్యుల పర్యవేక్షణలో ఉంచాలని సెక్రటరీ మంత్రి ఆదేశించారు.విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం చెయొద్దని, ఇదే విషయమై జిల్లా అధికారులను,క్షేత్రస్థాయిలో ఉన్న వార్డన్లను అప్రమత్తం చేయాలన్నారు.అలసత్వం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫోన్లో సెక్రటరీ పోలా భాస్కర్‌ను మంత్రి సవిత ఆదేశించారు.

**వర్షాలపై నేతన్నలను అప్రమత్తం చేయండి**

భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని చేనేత కార్మికులను అప్రమత్తం చేయాలని చేనేత,జౌళి శాఖ కమీషనర్ రేఖారాణిని ఫోన్‌లో మంత్రి సవిత ఆదేశించారు.వర్షాలపై వాతావరణ శాఖాధికారుల రిపోర్టును ఎప్పటికప్పుడు కిందిస్థాయి అధికారులతో నేతన్నలకు తెలియజేయాలన్నారు. వరదలు,వర్షాల వల్ల ఎక్కడైనా నష్టాలుంటే తక్షణమే నివేదికలు అందించాలని కమీషనర్ రేఖారాణిని మంత్రి సవిత ఆదేశించారు.



ప్రవాస భారతీయులకు స్వాగతం పలుకుతున్న కోలా ఆనంద్, తదితరులు



రేణిగుంటలో విదేశీ విమానం

# రేణిగుంట విమానాశ్రయానికి వచ్చిన విదేశీ విమానం

## విమానంలో వచ్చిన వారికి స్వాగతం పలికిన బీజేపీ, టీడీపీ నేతలు

**రేణిగుంట, సెప్టెంబరు 1 ప్రభాతవార్త:** రేణిగుంట (తిరుపతి) విమానాశ్రయానికి ఆదివారం మధ్యాహ్నం విదేశీ నుంచి విమానం వచ్చింది. అంతర్జాతీయ విమానాశ్రయానికి ఎక్కువ దూరం ప్రయాణించిన తొలి ప్రత్యేక విదేశీ విమానం కావడం విశేషం. ఈ విమానం బెహరీన్ నుంచి భారత కాలమానం ప్రకారం ఉదయం 7.30 గంటలకు బయలుదేరి రేణిగుంట విమానాశ్రయానికి మధ్యాహ్నం 12.11 గంటలకు చేరుకుంది. సుమారు 4.43 గంటలకు ప్రయాణంచేసి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న తొలి విదేశీ విమానంగా విమానాశ్రవర్గాలు అంటున్నాయి. విమానంలో ప్రవాస భారతీయులు రవిచంద్రన్‌పిళ్లై, ఆయన సతీమణి తో పాటు రవీంద్రపిళ్లై, రేణిగుంట చేరుకున్నారు. విమానాశ్రయంలో వారికి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనందకుమార్, టీడీపీ నేత రేణిగుంట పుర ప్రముఖులు ధర్మరాజులు, ఆయన సోదరుడు గోపాలకృష్ణ(శీను) వారి మిత్ర బృందం ఘనంగా స్వాగతం పలికారు. విదేశీ విమానం రేణిగుంట విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయిందని ఎయిర్‌పోర్టు డైరెక్టర్ మన్నె శ్రీనివాసరావు తెలిపారు. విమానం సేఫ్‌గా ల్యాండ్ అవడానికి సహకరించిన సీఐఎస్ఎఫ్, కస్టమ్స్,ఇమ్మిగ్రేషన్, గ్లోబల్ గ్రౌండ్ హాండ్లింగ్ అధికారులకు అభినందనలు తెలియజేశారు.

# 2.50లక్షల లడ్డూలే దర్శనం భక్తులు కొనుగోళ్లు

### లక్ష లడ్డూలు టోకెన్ లేకుండానే విక్రయాలు

### ప్రతి భక్తునికి తగినన్ని లడ్డూలిస్తాం

### టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చౌదరి



**తిరుమల,సెప్టెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటిపవిత్రంగా భక్తులు భావించే లడ్డూప్రసాదాలు 2.50లక్షలవరకు మాత్రమే దర్శనం చేసుకున్న వాళ్లు అందుకుంటున్నారని టిటిడి ఇఒ జె. శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి వెల్లడించారు. మరో లక్షలడ్డూలు ఎలాంటి దర్శనం టోకెన్ లేకుండా కొనుగోలు చేస్తున్నారని గుర్తించామన్నారు. ప్రతిరోజూ 3.50లక్షల లడ్డూలు భక్తులకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. సాధారణంగానే తిరుమలకు వచ్చిన ప్రతి భక్తుడు తమవెంట స్వామివారి లడ్డూప్రసాదాలను తీసుకెళ్ళి తమ కుటుంబసభ్యులకు, బంధువులకు, స్నేహితులకు పంచిపెట్టడం సంప్రదాయంగా భావిస్తున్నారని, అయితే తిరుమలకు రాకుండానే కొందరు తమ స్వప్రయోజనాల కోసం వివాహాలు, ఇతర కార్యక్రమాల్లో దేవుని ప్రసాదాలను పంచుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇలా లక్ష లడ్డూలు కూడా భక్తులకు చేరేందుకు తాము నూతన ఒరవడికి శ్రీకారం చుట్టామని ఇఒ వెల్లడించారు. ఆదివారం సాయంత్రం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ ఎస్.శ్రీధర్‌తో కలసి మీడియాప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ స్వామివారి దర్శనానికి వెళ్ళని భక్తులు నేరుగా లడ్డూప్రసాదాలను కొనుగోలుచేసేందుకు వారి ఆధార్‌కార్డు ఆధారంగా ఒక్కొక్కరికి 2లడ్డూలు మాత్రమే విక్రయించాలని ఆదేశాలిచ్చామన్నారు. భక్తులు ప్రతిరోజూ కొండపైనే ఉండి లడ్డూలు తీసుకోరని, పక్కదారి పట్టకుండా భక్తులకే లడ్డూలు అందించేలా కొన్ని విధానాలు అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే దళారులు లడ్డూలను అధిక ధరలకు విక్రయించారనే ఫిర్యాదులు తమకు అందాయన్నారు. దాని ఆధారంగా లడ్డూలను దేవుని దర్శనం చేసుకున్న భక్తులకు మాత్రమే ఒక ఉచిత లడ్డూతోబాటు అదనంగా ఆరు లడ్డూలు విక్రయించేలా చూస్తున్నామని, ఈ విషయాన్ని పోటు అధికారులకు, కౌంటర్లలో పనిచేసే కార్పొరేషన్ సిబ్బందికి స్పష్టమైన సూచనలు చేశామన్నారు. లడ్డూలు దళారులు కొనుగోలుచేయకుండా, పక్కదారి పట్టకుండా ఉండేందుకు చూస్తున్నా మని, దీనిపై వస్తున్న వదంతులను నమ్మవద్దని ఇఒ విజ్ఞప్తి చేశారు. తిరుమలలోని లడ్డూ వితరణశాలలోని కౌంటర్లలో పనిచేస్తున్న కార్పొరేషన్ సిబ్బంది భారీ సంఖ్యలో లడ్డూలు విక్రయించినట్లు టిటిడి విచారణలో గుర్తిం చామన్నారు. ప్రస్తుతం అమలుచేస్తున్న విధానం ద్వారా టిటిడి ఐటి వ్యవస్థ సహకారంతో గత మూడురోజులుగా, భక్తుల ఆధార్‌కార్డు నమో దుతో విక్రయిస్తున్న లడ్డూలు ఎవరికి ఇస్తు న్నారు, దర్శనం చేసుకోనివారు ఎన్ని లడ్డూలు తీసుకుంటున్నారు తదితర విషయాలను నమోదు చేయిస్తున్నామన్నారు. ఇప్పటికే లడ్డూ దళారులను గుర్తించామని, సివిఎస్ఒ,పోలీసులు వారిపై నిఘా ఉంచారన్నారు. తిరుమలతోబాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న సమాచార కేంద్రాల్లో లడ్డూలు అక్కడి భక్తులకు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా భక్తులు దళారీల బారినపడకుండా ఉండటానికి వీలవుతుందని ఇఒ తెలిపారు. స్వామివారిని దర్శించుకోకుండా నేరుగా లడ్డూకౌంటర్లకు వెళ్ళే భక్తులకు ఆధార్‌కార్డు ఆధారంగా రోజువారీగా రెండు లడ్డూలు ఇవ్వనున్నట్లు చెప్పారు.

# తిరుమల సమాచారం



## 11న అనంతపద్మనాభ వ్రతం

### శాస్త్రోక్తంగా చక్రస్నానం

**తిరుమల,సెప్టెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో ఈనెల 11వతేదీ అనంతపద్మనాభవ్రతం వైభవంగా జరగనుంది. ఇందులో భాగంగా ఆరోజు ఉదయం 6గంటలకు శ్రీవారి సుదర్శనచక్రత్తాళ్వార్‌ను ఆలయం నుండి ఊరేగింపుగా స్వామివారి పుష్కరిణి వద్దకు తీసుకొస్తారు. అక్కడ అర్చకులు శాస్త్రోక్తంగా వేద మంత్రాలతో స్నపన తిరుమంజనం అభిషేకం నిర్వహిస్తారు. ఈ వ్రతంలో భూభారాన్ని మోస్తున్న అనంతుడిని, ఆదిశేషుడిని శయ్యగా చేసుకుని పవళించి వున్న శ్రీమహావిష్ణువును పూజించడం ప్రత్యేకత.

## 18న తిరుమలలో గరుడసేవ



**తిరుమల,సెప్టెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో శ్రీనివాసుడికి అత్యంత కమనీయమైన, ప్రాధాన్యతవున్న గరుడవాహనసేవ 18వతేదీ బుధవారం జరగనుంది. పౌర్ణమి సందర్భంగా ఆరోజు రాత్రి 7గంటలకు ఈ గరుడవాహనసేవ మొదలవుతుంది. ప్రతి ఏడాది శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో గరుడసేవ నిర్వహించడం పరిపాటి. అయితే ప్రతినెలా పౌర్ణమికి గరుడసేవ జరుగుతుంది. ఈనెల 18వతేదీ పౌర్ణమిన గరుడసేవ నిర్వహిస్తున్నారు.

## స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి

### ఎపి మంత్రులు శ్రీనివాస్, సంధ్యారాణి





**తిరుమల,సెప్టెంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటే శ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని స్వామివారిని వేడుకున్నట్లు రాష్ట్ర మంత్రులు శ్రీనివాస్, సంధ్యారాణి తెలిపారు. ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి వీళ్ళు ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆశీస్సులతో తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలి





**తిరుమల,సెప్టెంబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవారి ఆశీస్సులతో తెలుగుప్రజలు సంతోషంగా వుండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు, హైకోర్టు జ్యుడీషియల్ రిజిస్ట్రార్ కమలాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు.

అనంతరం రంగనా యకులమండపంలో వేదపండితులు వేదా శీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో సినీనటి హన్సిక



**తిరుమల,సెప్టెంబర్ 1ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సు లందుకున్నానని సినీనటి హన్సిక తెలిపారు. ఆదివారం ఉదయం ఆమె తిరుమలేశుని ఆలయం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ టిటిడి అధికారులు స్వాగతం పలికారు. దర్శనానంతరం అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు,శ్రీవారి చిత్రపటం అందజేశారు.

## రిటైనింగ్ వాల్ ఉన్నా ముంపు తప్పలేదు



ఆందోళన చేస్తున్న పేరెల్లి ఎలీషామాదిగ, తదితరులు

**విజయవాడ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిర్మించిన రిటైనింగ్‌వాల్లో వున్న లోపాలవల్ల కరకట్ట ప్రాంత ప్రజల ఇళ్ళన్నీ ముంపుకు గురయ్యాయంటూ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరెల్లి ఎలీషా మాదిగ ఆరోపించారు. ఆదివారం ఆయన కృష్ణలంక కరకట్ట ప్రాంతంలో పర్యటించి అక్కడ ప్రజల వెతలు తెలుసుకుని అనంతరం ఆందోళన చేపట్టారు. ఫేజ్1ను రిటైనింగ్ వాల్ చంద్రబాబు నాయుడు చేపట్టినంతమేర బాగుందని, అనంతరం రు.125కోట్లతో 2వఫేజ్ నిర్మాణం చేసిన జగన్ ప్రభుత్వం లోపాలమయంగా నిర్మాణం చేయడంతో కరకట్ట ప్రాంతప్రజలకు వరద ముప్పు తప్పలేదని ఆరోపించారు. ఆ రిటైనింగ్ వాల్ నిర్మించిన కాంట్రాక్టర్‌పై విచారణజరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మొగల్‌రాజపురంలో కొండచరియలు విరిగిపడి మృతిచెందిన వారికి రు.25లక్షలు, గాయపడిన వారికి రు.5లక్షలు పరిహారం ఇవ్వాలన్నారు. గుడ్లవల్లేరు బాలికలహాస్టల్లో హిడెన్‌కెమేరాల వివాదంపై సమగ్ర విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు.



మంగళగిరి నియోజకవర్గం ముంపుప్రాంతాల్లో పర్యటించిన మంత్రి లోకేష్

# మంగళగిరిలో ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి మాస్టర్ ప్లాన్

## ముంపు ప్రాంతాల్లో మోటార్లతో నీరు తోడాలని మంత్రి లోకేష్ ఆదేశం

## కొండ చరియలు పడి మృతిచెందిన నాగరత్నమ్మ కుటుంబానికి రూ.5లక్షలు అందజేత

**మంగళగిరి, సెప్టెంబర్1,ప్రభాతవార్త :** మంగళగిరి నియోజకవర్గంలో ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి మాస్టర్ ప్లాన్ రూపొ ందిస్తామని ఇందులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ సిస్టమ్ అంతర్భాగాలుగా ఉంటాయని రాష్ట్ర విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.ముంపుకు గురైన తాడేపల్లి నుల కపేట క్వారీ ఏరియా,మంగళగిరి రత్నాల చెరువు, దీన్ దయాళ్ నగర్,టిడ్కో కాలనీ ప్రాం తాలను మంత్రి లోకేష్ ఆదివారం పరిశీలిం చారు.స్థానిక కొత్తపేటలో కొండచరియలు విరిగిపడి దెబ్బతిన్న ఇంటిని లోకేష్ పరిశీలించారు.కొండచరియలు విరిగిపడి మృతిచెందిన నాగరత్నమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించిన లోకేష్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం తరపున రూ.5లక్షల పరిహారం చెక్కును అందజేశారు.రత్నాల చెరువు,నులకపేట క్వారీ ఏరియా ప్రాంతాల్లో ఇళ్ళ మధ్య చేరిన నీటిని ఆయిల్ మోటార్లు ఏర్పాటుచేసి వెంటనే తొల గించాలని కార్పొరేషన్ అధికారులను ఆదేశిం చారు. తాగునీటికి ఇబ్బందిగా ఉందని ఎవరూ ఫోన్ చేసినా గంటలో ట్యాంకర్ పంపేలా ఏర్పా ట్లు చేయాలన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా 4500 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉండగా,3800 ట్రాన్స్ ఫార్మర్లు పరిధిలో విద్యుత్ పునరు ద్ధరించినట్లు ట్రాన్స్‌కో ఈఈ తెలిపారు.

**అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష:** ముంపు ప్రాంతాల పరిశీలన అనంతరం సహాయ చర్యలపై మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయంలో మంత్రి లోకేష్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ వచ్చే వారంరోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులంతా అప్రమత్తంగా ఉం డాలన్నారు.గత 25ఏళ్ళలో ఎప్పుడూ లేని విధంగా వర్షాలుపడ్డాయని,ప్రజలు ధైర్యంగా ముందుకువచ్చి తమ సమస్యలు చెప్పుకు న్నారన్నారు.మున్సిపల్ కమిషనర్ హలీమ్ భాషా మాట్లా డుతూ వందరోజుల ప్రణాళికల్లో భాగంగా మంగళగిరి నియోజకవర్గ పరిధిలో 452కిమీల మేర డ్రైన్లలో రూ.48లక్షల వ్యయంతో పూడిక తీశామన్నారు.

**జనావాసాల్లో నీరు తోడేందుకు మోటార్లు :** నియోజకవర్గ పరిధిలో ఎక్కడా జనావాసాల్లో నీరు నిల్వడానికి వీల్లేదని, అవసరమైన చోట్ల మోటార్లు ఏర్పాటు చేసి వర్షపు నీరు తోడేయాలని కార్పొరేషన్ అధికారులకు సూచించారు.వర్షపు నీరు చేరిన చోట్ల బ్లాకలు క్లియర్ చేసేందుక 7టీమ్‌లు ఏర్పాటుచేశామని చెప్పారు.ఇరిగేషన్ శాఖ అధికారి మాట్లాడుతూ గుంటూరు చానల్ 0-14కిమీ పరిధిలో 8చోట్ల గండ్లు పడ్డాయని చెప్పారు.యుద్ధప్రాతిపదికన ఇసుక బస్తాలు ఏర్పాటుచేయాలని మంత్రి ఆదేశించారు. మంచినీటి సరఫరా కోసం తాము సొంతంగా 5ట్యాంకర్లు ఏర్పాటుచేశామని కార్పొరేషన్,సెక్రటేరియట్ అధికారులు సమన్వయం చేసుకొని ఎక్కడా తాగునీటి సమస్యల తలెత్తకుండా చూడాలన్నారు. సమావేశం అనంతరం మంత్రి లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా 11ప్రాంతాల్లో వర్షపు నీరు చేరిందని,8జేసిబిలు ఏర్పాటుచేసి బ్లాక్‌లను తొలగించినట్లు చెప్పారు. టిడిపి,జనసేన కార్యకర్తలు సహాయ చర్యల్లో పాల్గొంటున్నారని అన్నారు.మురుగునీరు ఇరిగేషన్ కాల్వలోకి వదలకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.టిడ్కో గృహాల వద్ద లీకులున్నాయని వాటిని సరిచేయాల్సిందిగా అధికారులకు ఆదేశాలిచ్చామని తెలిపారు.ముంపు నివారణకు మాస్టర్ ప్లాన్ రూపొందించి శాశ్వత పరిష్కారం చూపు తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.







ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రలను కలుపుతున్న గరికపాడు పాలేటి బ్రిడ్జిని తాకి రహదారిపై పడిన ప్రమాదకర గండి, ముంపున కు గురైన జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామం. వరద ముంపునకు గురైన పంటపొలాలు.

# ప్రజల్ని భీతావహుల్ని చేసిన అతిభారీ వర్షాలు

### క్షణక్షణం భయం..భయం..

### విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై వరద నీరు : రాకపోకలు బంద్

### హైవేపై కోతకు గురైన గరికపాడు పాలేటి బ్రిడ్జి

### ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో భయకంపితులను చేసిన వరదలు

### గ్రామాలను విడిచి సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్న ప్రజానీకం

### ప్రమాదాల్లో చిక్కుకున్న పలు సంఘటనల్లో 17 మందిని రక్షించిన ప్రభుత్వ సిబ్బంది

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** ఈ శతాబ్ధంలో ఎప్పుడూ లేని విధంగా అతిభారీ వర్షాలు ప్రజల్ని భీతావహుల్నిచేశాయి. బంగాళా ఖాతంలో ఏర్పడ్డ తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు జనజీవనం అస్థవ్యస్తంగా మార టమే కాకుండా పలు గ్రామాలు జలదిగ్భందంలో చిక్కుకున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మున్నెన్నడూ లేనివిధంగా వరద నీరు ఇండ్లలోకి చేరటం, రెండు చెరువులకు గండ్లు పడటం, పలు గ్రామాలకు రాకపోకలు నిలిచి పోవటంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంతోపాటు నియోజకవర్గ పరిధిలోని జగ్గయ్యపేట మండలం, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాలలో కురుస్తున్న భారీ వర్షంతో 4,300ల ఎకరాల్లో పత్తి పంట, 7,200ల ఎకరాల్లో వరి పంట, 3,500ల ఎకరాల్లో మిర్చి పంటలు ముంపుకు గురైనట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు వెల్లడించారు. గతవారం నాట్లు వేసిన, మిర్చి, వరి పంటలకు అధిక నష్టం వాటిల్లే అవకాశం ఉందని, వర్షాలు తగ్గిన తర్వాత పూర్తిస్థాయి పరిశీలన చేస్తామని వారు తెలిపారు.

**పిండ ప్రధానానికి వెళ్ళి పాలేటి ముంపులో చిక్కుకున్నారు:** ఇటీవల మరణించిన రెండు కుటుంబాలకు సంబంధించిన వారు ఇరువురు పూజారులతో కలిసి మొత్తం పది మంది పాలేటి శ్మశానవాటికకు ఆదివారం ఉదయం వెళ్ళారు. అంతలోనే క్రమక్రమంగా పాలేటి వరద పెరిగిపోవటంతో వారు ఒడ్డుకు రాలేక పిండప్రధాన ప్రాతంలోని ఒక కట్టుబడిపైకి ఎక్కి రక్షించాలని కేకలు వేశారు. సమాచారం అందుకున్న స్థానిక ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ వెళ్ళి రావిరాల నుండి పడవను, గజ ఈతగాళ్ళను యుద్ధప్రాతిపదికన రప్పించి వారిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. అలాగే వత్సవాయి మండలంలో కరెంటు సరఫరా నిలిచిపోగా ఇరువురు విద్యుత్ ఉద్యోగులు లింగాల మునేటి కాజేవే వద్ద రిపేర్లు చేస్తూ మునేటి వరదకు గురై అక్కడే చిక్కుకుపోయారు. ఎంఎల్‌ఏ రాజగోపాల్ వారిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చేవరకు విశేష పరిశ్రమచేశారు. జగ్గయ్యపేట మండలంలోని బూదవాడ గ్రామం పాలేటి వరద తాకిడికి గురైంది, ఇండ్లలోకి ఐదుగుల వరకు వరద నీరు చేరుతుండగా ఇండ్లను వదలి సమీపంలోని అల్ట్రాటెక్ సిమెంట్స్ ఫ్యాక్టరీలోని సురక్షిత ప్రాంతాని వెళ్ళి ప్రాణాలు నిలుపుకున్నారు. నవాబుపేట, చిల్లకల్లు చెరువులకు వరదలతో గండ్లుపడ్డాయి. కాగా రాష్ట్ర సరిహద్దులోని గరికపాడు పాలేటి బ్రిడ్జిని తాకిన వరద కారణంగా బ్రిడ్జి అంచెన రహదారి కోతకు గురైంది. ఎగువన రామాపురం క్రాస్‌రోడ్, కోదాడ సమీపంలోని ద్వారకుంట వద్ద వరద నీరు హైవే మీదుగా ప్రవహిస్తుండటంతో హైదరాబాద్ నుండి విజయవాడకు వెళ్ళే వాహనాలను నిలిపివేశారు. జగ్గయ్యపేట పట్టణంలోని క్రిష్టియన్‌పేట, విలియంపేటలు పాలేటి వరదకు గురయ్యాయి. పలు ఇండ్లలోని వరద రావటంతో నివాశితులు ఇండ్లు ఖాళీచేశారు. పట్టణంలోని కాకానినగర్ బిలాల్ మసీదు వద్ద 9 ఏండ్ల బాలుడు కాలుజారీ వేపలవాగులో పడిపోయాడు. గమనించిన మౌలానా షేక్ ఆదిల్ అహ్మద్ వాగులోకి దుముకి బాలుడిని రక్షించారు.

**జగ్గయ్యపేట పట్టణంలో పది రోజులపాటు మంచినీటి సరఫరా బంద్:** పాలేటి వరద మున్సిపల్ హెడ్ వాటర్ వర్క్స్ యూనిట్‌ను ముంచివేయటంతో జగ్గయ్యపేట పట్టణానికి మంచినీటి సరఫరా విభాగం పూర్తిగా దెబ్బతింది. యూనిట్‌ను తిరిగి పునరుద్ధ రించేందుకు కనీసం పది రోజుల వ్యవధి పడుతుందని ఇంజనీరింగ్ అధికారులు అంటున్నారు. దీంతో నీటి సరఫరాకు ఎన్నడూ లేని విధంగా అవరోధం కలిగిందని, సాధ్యమైనంత వరకు ట్యాంకర్లతో మంచినీటి సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తామని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు.

# రైతులకు భరోసా కల్పించండి

### వ్యవసాయశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్

### వ్యవసాయశాఖ సంచాలకులు ఎస్.డీల్లీ రావు

**సచివాలయం. సెప్టెంబర్ 1. ప్రభాతవార్త:** వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లా పాలన యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ రైతులకు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు ఎస్.డీల్లీరావు అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల వ్యవసాయ అధికారులు మరియు అనుబంధ శాఖల అధిపతులతో రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాను రాష్ట్ర తీరం దాటి వర్షాలు తగ్గుముఖం పట్టిన దృష్ట్యా అధికార యంత్రాంగం పంటలను కాపాడుకుని రైతులకు భరోసాను కల్పించే తక్షణ చర్యలపై చర్చించారు. ఉత్తర కోస్తా మరియు రాయలసీమ జిల్లాల్లోని అధికారులు మాట్లాడుతూ ఈ వర్షాలు ఈ ప్రాంత పంటలకు అనుకూలంగా వుండి మేలు చేసివిగా ఉన్నాయన్నారు. దీనిపై వ్యవసాయ సంచాలకులు ఎస్.డీల్లీరావు స్పందిస్తూ ఈ వర్షాలను రాయలసీమ మరియు ఉత్తర కోస్తా అధికారులు అవకాశంగా తీసుకొని రైతులకు మేలైన పంటలు, ఎరువుల యాజమాన్య పద్ధతులను అనుసరించే విధంగా ప్రచారం చేయాలన్నారు. పంటలు ఎక్కువగా ముంపునకు గురైన కృష్ణా నది బేసిన్ పరివాహక జిల్లాలైన ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల మరియు ఏలూరు జిల్లాల వ్యవసాయ అధికారులతో మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ముంపు బారిన పొలాలను గుర్తించడం, డ్రైయన్ల నుండి నీరు బయటకు పోని ప్రాంతాలను గుర్తించి, స్థానిక జిల్లా యంత్రాంగంతో నీటి పారుదల అధికారులతో సంప్రదిస్తూ సమన్వయం చేసుకుంటూ ముంపు ప్రాంతాల పంటల నుండి నీళ్లను బయటకు వెళ్లగొట్టే ప్రక్రీయ చేపట్టాలని ఆదేశించారు. తెలంగాణ ప్రాంతం నుండి దిగువ పల్లపు ప్రాంతానికి పారుతున్న వర్షపు నీటి మూలంగా ఎన్టీఆర్ జిల్లాలోని మున్నేరు, కట్టలేరు, బుడమేరులలో నీరు పొంగి ప్రవహిస్తూ పొలాలను ముంపునకు గురవుతున్నాయన్నాని, అధికారులందరు అప్రమంతంగా ఉండాలన్నారు. వరి, పత్తి, మొక్కజొన్న, కంది పంటల వారీగా విడుదల చేసిన శాస్రీయ సూచనలను వివిధ మాధ్యమాల ద్వారా రైతులకు తెలియజేసి పంటలను కాపాడాలన్నారు. ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్ మాట్లాడుతూ ముంపుబారిన పొలాలను అంచనా వేయడానికి సాంకేతికతను ఉపయోగించాలన్నారు. డ్రోన్ల మరియు శాటిలైట్ ద్వారా పంట నష్టాన్ని అంచనా వేసి ఏ మేరకు చేయవచ్చో రాష్ట్ర రిమోట్ సెన్సింగ్ వారితో చర్చంచమని యూనివర్సిటీ పరిశోధన సంచాలకులు డాక్టర్ సత్యనారాయణకు సూచించారు.

డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ సాగులో ఉన్న వరి రకాలు పూర్తిగా ముంపు బారిన పడిన కూడా నీరు బయటకు పోయిన తరువాత తిరిగి పూర్తి స్థాయిలో కోలుకునే శక్తి వాటికి ఉందన్నారు. బీపీటీ 5204 సాంబమసూరి రకం 3 రోజుల వరకు, యం.టీ.యు 1318 రకం 5 రోజుల వరకు, యం.టీ.యు 1061 రకం 7 రోజుల వరకు పూర్తిగా ముంపు బారిన పడినా కూడా వరి పంటకు ఏవిధమైన ప్రమాదం లేదని తెలియ జేస్తూ రైతులకు భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరలు పాల్గొన్నారు.



భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ పి.జగదీష్ ఇతర అధికారులు

# క్రికెట్ ఆటగాళ్ల భద్రతపై జిల్లా ఎస్పీ సమీక్ష

**అనంతపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో:** ఈ నెల 5 నుంచి 22వ తేది వరకు అనంతపురం ఆర్డిటి మైదానంలో జరిగే దులీప్ ట్రోఫీలో పాల్గొనేందుకు విచ్చేస్తున్న భారత క్రికెట్ ఆటగాళ్ల భద్రతపై జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదివారం సమీక్షించారు. క్రికెట్ ఆటగాళ్లు అనంతపురంలో బస చేస్తున్న మాసినేని, అలెగా ఒడర్ లాడ్జిలలో కేటాయించిన గదులను పరిశీలించారు. భద్రతా పరంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో పోలీసు అధికారులకు దిశ నిర్దేశం చేశారు. అనంతరం భారత క్రికెట్ ఆటగాళ్లు స్థానిక ఆర్డిటి మైదానానికి వెళ్లొచ్చే రూట్లలో ఎస్పీ పర్యటించి పలు సూచనలు చేశారు. ఆర్డిటి మైదానంలో ఎలాంటి చర్యలు చేపట్టాలో పోలీసు అధికారులకు వివరించారు. డ్రెస్సింగ్ రూమ్‌లు, పార్కింగ్ ప్రదేశాలు, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు, గ్యాలరీలు, పార్కింగ్ స్థలాలు, తదితర ప్రదేశాలను నిశితంగా పరిశ్శీలించారు. అదే విధంగా.. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వాహనాల రాకపోకలు సాఫీగా జరిగేలా సూచనలు చేశారు. జిల్లా ఎస్పీతోపాటు అనంతపురం రూరల్ డిఎస్పీ బి.శివారెడ్డి, ఏఆర్ డిఎస్పీ మునిరాజ, వన్ టౌన్ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్, టూ టౌన్ సిఐ శ్రీకాంత్, రాప్తాడు సిఐ శ్రీహర్ష, ఆర్ఐకె. రాముడు, వన్ టౌన్ ఎస్సై రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఐతవరం జాతీయ రహదారిపై మున్నేరు వరదనీరు

## పూర్తిగా నిలిచిపోయిన వాహనాల రాకపోకలు

**విజయవాడ.సెప్టెంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ- హైదరాబాద్ 65వ జాతీయ రహదారిపైకి నందిగామ శివారు అయితవరం వద్ద ఉపనది మున్నేరు వరద నీరు పొంగి ప్రవహిస్తుంది.కృష్ణవేణికి ఉపనది మున్నేరు వరద ఉదృతి రెండు రోజులుగా అధికంగా ఉంటుంది.నీరు రోడ్డుపైగా పొర్లిపారుతుండటంతో ముందు జాగ్రత్త చర్యగా వాహనాల రాకపోకలును వెవెన్యూ అధికారులునియంత్రించారు. ఒక దానివెంట ఒకటి ఆపి పోలీసుల సహాయంతో పంపించారు.అయితే వరద ఉదృతి తీవ్రంగా పెరిగి ఆదివారం సాయంత్రానికి 65వ జాతీయరహదారిపై మూడు అడుగులపైకి చేరింది. సమీప పంటపొలాలు ముంపుకు గురయ్యాయి. దీంతో పూర్తి ఇటుగా వాహనాలు రాకపోకలను నిలిపివేసారు.ఆర్డీవో రవీంద్రరావు,ఎసీపీ.ఇతర అధికారులు ఇక్కడ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.ముంపుకు గురైన రోడ్డు ప్రాంతానికి కిలో మీటరు అవతల మోటారు వాహనాలను నిలిపివేసారు.విజయవాడ నుంచి వచ్చిన వాహనాలను కీసర నుంచే వెనక్కి మళ్ళించారు.అయితవరం నుంచి వెనక్కు పంపించారు.హైదారాబాద్ వైపు నుంచి వస్తున్న వాహనాలను చిల్లకల్లు టోల్‌ప్లాజా వద్ద,విజయవాడ వైపు కీసర టోల్‌ప్లాజా వద్ద నిలిపివేసారు.దీంతో హైవే స్తంభించిపోయింది,వరద తగ్గేవరకు హైవేపై ఎవ్వరిని అనుమతించబోమని నందిగామ ఆర్డీవో రవీంద్రరావు స్పష్టంగా చేసారు. విజయవాడ వైపునుంచి వచ్చే వాహనాలను ఖమ్మంజిల్లా వైపు మళ్ళించే అవకాశం లేకుండా పోయింది.ఈ పరిస్దితి కారణంగా హైదారాబాద్‌నుంచి వచ్చే వాహనాలు విజయవాడ వైపు వచ్చే పరిస్దితి లేదు.దీంతో వాహనాలన్ని 65వ జాతీయ రహదారిపై నిలియివున్నాయి..అన్ని వైపుల జాతీయరహదారులపై కీలకంగా ఖమ్మం- కొదాడ నడుమ రోడ్డుపై వరద నీరు రావడంతో విజయవాడ- హైదారాబాద్‌ల నడుమ రాకపోకలు నిలిచాయి.గుంటూరు మీదుగాను వాహనాలను మళ్ళించడానికి అధికారులు అంగీకరించడం లేదు.

# యువతకు ఉపాధి, విదేశీపెట్టుబడుల సేకరణకు ప్రాధాన్యత

### మంత్రి కొండపల్లి శ్రీనివాస్




మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** ఆంధ్రరాష్ట్ర ప్రజలు ఉమ్మడి ప్రభుత్వంపై ఎన్నో ఆశలతో పట్టం కట్టారని వారి ఆశలు, ఆలోచనలకు అనుగుణంగా ఎంతో అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారని రాష్ట్ర మైక్రో,చిన్న, మధ్య ఎంటర్‌ప్రైజస్,గ్రామీణ పేదరిక నిర్మూలన, ఎన్ఆర్ఐ సాధికారికత మరియు సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం శ్రీజ్ఞానప్రసూనాంబసమేత శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న ఆయన విలేకరులతో మాట్లాడుతూ యువత కు ఉపాధి కోసం పరిశ్రమల స్థాపనకు విదేశీపెట్టుబడులను, పారిశ్రామిక వెత్తలను ఆకర్షించుటకు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని మంత్రి శ్రీనివాస్ వివరించారు.గత పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా మారిందన్నారు. నాలుగు నెలల నుంచి ఏ శాఖలో ఏం లోసుగులున్నాయో తెలుసుకోవటానికి సరిపోతుందన్నారు.

**యువతకు ఉపాధే లక్ష్యంగా అడుగులు:** ఆంధ్ర రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధితో పాటు రాష్ట్రానికి సంబంధించిన మేధా సంపత్తి బయట వెళ్ళిందన్నారు. వారి సేవల్ని ఆలోచనల్ని మన రాష్ట్రంలో ఉపయోగించుకొనుటకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందడుగు వేస్తున్నారని వివరించారు.నిత్యం పారిశ్రామిక వెత్తలతో చర్చిస్తూ పెట్టుబడులు,పరిశ్రమల స్థాపనతో ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో పని చేస్తున్నారన్నారు.ఓ వైపు యువత సేవలు ఉపయోగించుకొనుట మరో వైపు రైతు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు వివరించారు.లక్షలాది మంది యువకులు విదేశాల్లోనూ, ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేస్తున్నట్లు ఇటీవల జరిగిన ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకొనుటకు రావటం నిదర్శనం అన్నారు. ఆ యువత అందరికి మన రాష్ట్రంలోనే పెద్ద పెద్ద పరిశ్రమలు ఏర్పాటుచేస్తే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని రాష్ట్రం అభివృద్ధితోపాటు యువత కుటుంబాలతో సంతోషంగా ఉంటారని భావిస్తూ బడా కంపెనీల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

**రాష్ట్రం అభివృద్ధి: సంక్షేమానికి పెద్ద పీట:** రాష్ట్రం అభివృద్ధి చెందాలని అలాగే సంక్షేమ పథకాలు ఏవీ కూడా ఆగరాదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచన అన్నారు. అందుకు ఆయన అహర్నిశలు పని చేస్తూ తమను పరుగులు తీయిస్తున్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు.తాము ఎంత కృషి చేసినా ప్రతి పథకం విజయవంతం కావాలన్నా,నిధులు సమకూరాలన్నా భగవంతుని ఆశీస్సులు ఎంతో అవసరం అన్నారు. ఆ వరాన్నే తాను మహిమాన్వితుడైన పరమేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో స్వామితో పాటు అమ్మను కూడా వేడుకున్నానని మంత్రి వివరించారు. ఆయనతో పాటు శ్రీకాళహస్తి మండల తెలుగుదేశం నాయకుడు కామేష్‌యాదవ్ ఉన్నారు.

# జానపద కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

### ప్రజా నాట్యమండలిచే జానపద ఉత్సవాలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:** మన సంప్రదాయాలు,సంస్కృతిని భావితరాలకు అందించిన జానపద కళలను ప్రభుత్వం ఆదరించాలని ప్రోత్సహించాలనికళాకారులను ఆదుకోవాలని తిరుపతి జిల్లా ప్రజానాట్యమండలి ఉత్సవాల్లో ముఖ్యఅతిథులు పిలుపు నిచ్చారు.ఇక్కడి అంబేద్కర్ భవన్‌లో జిల్లా జానపద కళాకారుల ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఉత్సవాలు కళాకారుల్లో కొత్త ఊపిరి పోస్తుందనటంలో సందేహం లేదన్నారు. నేడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ఉన్న పవన్‌కళ్యాణ్ వృత్తిరీత్యా కళాకారుడు కాబట్టి ఆయన హయాంలో కళాకారులకు న్యాయం జరుగుతుందన ఆశాభావం వ్యక్తం చేసారు.

జానపద కళలను భావి తరాలకు అందించాలి: జానపద కళలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని హరినాథ్‌రెడ్డి అన్నారు. తన పసితనంలో గ్రామాల్లో 'ఏల పదాలు' పాడేవారన్నారు. అదేవిధంగా పొలాల్లో పనులు చేసే సమయంలో పాటలు పాడుతూ పని చేస్తూ శ్రమను మరచే వారన్నారు. పొలాల వద్ద పాటలు పాడేందుకు ప్రత్యేక కళాకారులుండేవారన్నారు. నేడు యాంత్రిక యుగంలో మన సంప్రదాయాలు కనుమరుగౌతున్నాయన్నారు. పూర్వం ప్రసార మాధ్యమాలు ఉండేవి కాదన్నారు. భారత,భాగవత,రామాయణలను జానపద కళాబృందాలే ప్రచారం చేసేవారన్నారు. సినిమాలు రాకతో జానపద కళలకు ఆదరణ తగ్గిందన్నారు. నేడు సోషల్ మీడియాతో చీకటి మయమైందన్నారు.

**డిజేలతో సంప్రదాయ కళలు కనుమరుగు:** నేడు సమాజంలో డిజేలతో సంప్రదాయ కళలకు ముప్పు వాటిల్లిందన్నారు. ఆదిమ మానవుని నుంచి ఇటీవల కాలం వరకుచర్మవాయిద్యం డప్పుకు ఎంతో ప్రాచుర్యం ఉండేదన్నారు. ప్రజలకు ఏ సమాచారం అందించాలన్నా జానపద గీతాలు ఆలపించాలన్నా డప్పును వాడే వారని నేడు డప్పు శబ్దం మాయమౌతుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో పాటు గ్రామీణ కళలనుకాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో జానపద కళలు ఎంతో కీలక పాత్ర పోషించాయన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో జానపద కళల అభివృద్ధికి ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. సంప్రదాయ కళలను ఆదరించటానికి ఆడిటోరియాల నిర్మించాలన్నారు. కళలను బతికించి కళాకారులను ఆదుకునే బాధ్యతను రాష్ట్రం




ప్రజానాట్యమండలి ఉత్సవాల్లో మాట్లాడుతున్న హరినాథ్‌రెడ్డి

తీసుకోవాలని హరినాద్‌రెడ్డి కోరారు.

**డప్పు మోగితే ఎవ్వరైనా ఆడాల్సిందే: సినీ దర్శకులు** జానపద కళల్లో మనిషిని ఆకర్షించే శక్తి నిగూఢంగా ఉందని డప్పు మోగితే ఎంతటి వారైనా ఆడాల్సిందే అని సినీ దర్శకులు భీమాస్ ఆశోక్ అన్నారు.ఆధునిక సమాజంలో గ్రామీణ సంప్రదాయాలు,సంస్కృతిని యువత మరచిపోతున్నారన్నారు. పాశ్చాత్య సంప్రదాయాల మోజులోమనం ఎటు వెళుతున్నామో అంతు పట్టడం లేదన్నారు.వీధి నాటకాలు, కోలాటాలు, భారత రామాయణం నేడు మాయమౌతు న్నాయన్నారు.భారతీయ సంప్రదాయాలు సంస్కృతిని ఎవరూ మరువరాదన్నారు. భవిష్యత్తులో తన సినిమాల్లో ప్రతిభ ఉన్న కళాకారులకు అవకాశం కల్పిస్తామన్నారు.

ఈ ఉత్సవాల ప్రారంభోత్సవం లో ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచులయ్య,జిల్లా కార్యదర్శి నాగరాజు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, సినీ నటుడు కృష్ణ చైతన్య ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు,డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి కాలయ్య, నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల్లోనూ క్యాస్టింగ్ కౌచ్!

**తిరువనంతపురం, సెప్టెంబరు 1:** మళయాళ చిత్ర పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై జస్టిస్ హేమ కమిటీ ఇచ్చిన నివేదిక మాలివుడ్‌ను కుదిపేస్తున్న సంగతి తెలిసిందే. ఈ కమిటీ తర్వాత ఎంతోమంది నటీమణులు మీడియా ముందుకు వచ్చి తమ చేదు అనుభవాలు ఆవేదన పంచుకుంటున్నారు. ఈ పరిణామాల వేళ కేరళకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టిస్తున్నాయి. క్యాస్టింగ్‌కౌచ్ అనేది సినీరంగానికే పరిమితం కాలేదని రాజకీయాల్లో కూడా ఈ విపరీత పోకడ ఉందని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కేరళయూనిట్‌లో క్యాస్టింగ్ కౌచ్ తరహా పరిస్థితులు ఉన్నాయంటూ సీనియర్



నాయకురాలు సిమీ రోజ్‌బెల్‌జాన్ తీవ్ర ఆరోపణలు చేసారు. పార్టీలో చాలామంది మహిళలు పురుష నేతలనుంచి అభ్యంతరకర ప్రవర్తనను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆ భయానక అనుభవాలను కొంతమంది తనతో పంచుకున్నారని, అందుకు సంబంధించిన ఆధారాలు తనవద్ద ఉన్నాయని పేర్కొన్నారు. సమయం చూసుకుని వాటన్నింటినీ బయటపెడతానన్నారు. పదవుల ఆశచూపి కొంతమంది సీనియర్ నాయకులు మహిళానేతలపట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని రోజ్‌బెల్ ఆరోపించారు. అధిష్ఠానంతో సన్నిహిత సంబంధాలున్నవారికే అవకాశాలు వస్తున్నాయని అలా కేరళ కాంగ్రెస్ యూనిట్‌లో కొంతమంది అర్హత లేని మహిళలు ఉన్నత హోదాల్లో ఉన్నారని అన్నారు. అయితే ఆమె ఆరోపణలు పార్టీలో అంతర్గత విభేదాలకు దారితీసాయి. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ విభాగం పార్టీ హైకమాండ్‌కు ఆమెపై ఫిర్యాదుచేసింది. 2017లో మళయాళ నటి కిడ్నాప్‌కేసు సంచలనం రేపింది. కారులో ఆమెపై లౌంగిక వేధింపులకు రౌడీలను వినియోగించినట్లు నటుడు దిలీప్‌పై ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో ఆతడు అరెస్టు అయ్యాడు. ఈక్రమంలో 2019లో జస్టిస్ హేమ నేతృత్వంలో ఒక కమిటీ ఏర్పాటయింది. ఇటీవలే ఈ కమిటీ తన నివేదికను అందించింది. అనంతరం మాలివుడ్‌కు చెందిన పలువురు ప్రముఖ నటులపైనా లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే వారిపై కేసులు కూడా నమోదయ్యాయి.



## కపిల్ సిబల్‌పై ధ్వజమెత్తిన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** బెంగాల్‌లోని కోల్‌కత్తా ఆర్జీకర్ వైద్యకళాశాలలో ట్రైనీ వైద్యురాలిపై హత్యాచార ఘటన రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ ఘటనపై సీనియర్ న్యాయవాది రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్‌చేసిన వ్యాఖ్యలపై స్పందించిన ఉపరాష్ట్రపతి ధనకడ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆయనచేసిన వ్యాఖ్యలకు గాను క్షమాపణ కోరాలని డిమాండ్ చేసారు. ఈఘటన సర్వసాధారణమంటూ కపిల్ సిబల్ తీవ్ర వ్యాఖ్యలు చేసారు. ఆయన వ్యాఖ్యలను ధన్‌ఖడ్ తీవ్రంగా తప్పుపట్టారు. ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలా మాట్లాడటం తగదన్నారు. ఆసుపత్రిలో వైద్యురాలి హత్యాచరా ఘటన మానవత్వానికి సిగ్గుచేటని బాధితురాలికి జరిగిన అన్యాయం పట్ల కొందరు వ్యక్తులు చేస్తున్న వ్యాఖ్యలు ఆ బాధను మరింత పెంచుతున్నాయన్నారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడి స్థానంలో ఉన్న ఆయన మాట్లాడటం ఎంతో బాధాకరం అని కపిల్‌నుద్దేశించి ధనకడ్ అన్నారు. ఈతరహా వ్యాఖ్యలుమంచిది కాదు. అలా మాట్లాడినందుకు ఒక్కసారి వారు ఆత్మపరిశీలన చేసుకోవాలి. రాజకీయాలుచేయడానికి ఇది సమయం కాదు బాధితురాలిగురించి అలా మాట్లాడినందుకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ధనకడ్ డిమాండ్‌చేసారు ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన దేశవ్యాప్తంగాప్రకంపనలు సృష్టిస్తోంది. పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళన కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఈకేసు సిబిఐ దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే.

## కిమ్‌కు పుతిన్ మేలుజాతి గుర్రాల బహుమతి

**సియోల్, సెప్టెంబరు 1:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ఉత్తరకొరియా అధినేత కిమ్‌జోంగ్‌ఉన్‌లు బహుమతులు ఇచ్చి పుచ్చుకోడాన్ని తరచూ చూస్తున్నాం. తాజాగా పుతిన్ మరోసారి కిమ్‌కు గిఫ్ట్‌లను పంపించారు. మేలిమి జాతికి చెందిన 24గుర్రాలను కిమ్‌కు బహూకరించారు. ఉక్రెయిన్‌తో యుద్ధం వేళ ఉత్తరకొరియానుంచి ఆయుధాలను సరఫరాచేసినందుకు కృతజ్ఞతగా ఈ రిటర్నుగిఫ్ట్‌ను పంపినట్లు స్థానిక మీడియా కథనాలుప్రచురించింది. కొన్నిరోజులక్రితం పుతిన్ ఉత్తరకొరియాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ దేశ నియంత కిమ్‌తో పలు ద్వైపాక్షిక ఒప్పందాలుచేసుకున్నారు. పాశ్చాత్య దేశాలనుంచి తమ రెండుదేశాల్లో ఎవరిపై దాడిజరిగినా పరస్పర సాయం చేసుకుంటామని స్పష్టం చేసారు. ఈనేపథ్యంలోనే ఉక్రెయిన్‌తోయుద్ధం



కొనసాగుతున్న వేళ రష్యాకు సాయంగా ఆయుధాలు పంపించారు. ఇందుకు బదులుగా ఈ గుర్రాలను పంపించినట్లు తెలుస్తోంది. ఓర్లోవ్ ట్రోటర్ జాతికి చెందిన 19 స్టాలియన్లు, ఐదు మరే జాతి గుర్రాలనురష్యా పంపించింది. ఈ జాతి గుర్రాలంటే కిమ్‌కు ఎంతో ఇష్టమట. ఈ జాతిగుర్రాలు ఉత్తరకొరియా వారసత్వానికి ప్రతీకలుగా భావిస్తారు. గడతంలోట్రోటర్ గుర్రంపై కిమ్ స్వారీ చేసిన చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. గతంలో కూడా పంగ్సన్ అనే తెల్లటి వేటాడే శునకాలను పుతిన్‌కు కిమ్ గిఫ్ట్‌గా ఇచ్చారు. అందుకు రష్యా అధ్యక్షుడు కూడా ఆరుస్ లిమోసిన్‌కారును బహు మతిగా ఇచ్చారు. ఇరువురు దేశాధినేతలు ఆకారులో కొద్దిసేపు షికారుచేసారు. ఆ తర్వాత కిమ్‌కు 447 మేకలను ఇచ్చారు. తాజాగా మేలి జాతికి చెందిన గుర్రాలను నియంత కిమ్‌కు బహు మతిగా ఇచ్చారు.

## మూడు నెలల్లోనే వందేభారత్ స్లీపర్ రైళ్లు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** వందేభారత్ ఎక్స్‌ప్రెస్ స్లీపర్ రైళ్లనుత్వరలోనే పట్టాలు ఎక్కించేందుకు రైల్వేశాఖ కసరత్తుచేస్తోంది. ఈనేపథ్యంలో వందేభారత్ స్లీపర్‌కోచ్ ప్రొటోటైప్ వెర్షన్‌ను కేంద్ర రైల్వేశాఖమంత్రి అశ్వినీవైష్ణవ్ ఆవిష్కరించారు. బెంగళూరులోని భారత్ ఎర్త్‌మూవర్స్ లిమిటెడ్ ఫెసిలిటీలో వీటిని ప్రారంభించారు. బిఎంఇఎల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వందే భారత్ తయారీ కేంద్రానికి మంత్రి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా సభలో మాట్లాడుతూ ఈరోజు ముఖ్యమయిన ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నామని వందేభారత్ చైర్‌కార్ విజయవంతమైన తర్వాత వందేభారత్ స్లీపర్ కోసం చాలా శ్రమించామన్నారు. వీటితయారీ ఇప్పుడే పూర్తియిందని, పదిరోజులపాటు వీటిపై కఠినమైన ట్రయల్స్ టెస్ట్‌లు జరుగుతాయని వైష్ణవ్ చెప్పారు. రానున్న మూడునెలల్లో ప్రయాణికులకు ఈసేవలు అందుబాటులోకి వస్తాయని మంత్రి తెలిపారు. స్లీపర్ కోచ్‌ల్లో రీడింగ్ ల్యాంప్స్, ఛార్జింగ్ ఔట్‌లెట్‌లు, స్నాక్ టేబుల్, మొబైల్ మ్యాగజైన్ హోల్డర్లు ఉంటాయి. రైల్వేప్రమాదాలకు అట్టుకట్టవేసే కవచ్ వ్యవస్థ. అన్ని కోచ్‌లు స్టెయిలిన్‌లెస్ స్టీల్‌కార్ బాడీతో ఉంటాయి. జిఎఫ్‌ఆర్‌పి ఇంటీరియర్ ప్యానెల్స్ ఉంటాయి. అగ్నిమాపక భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉంటాయనిఆటోమేడిక్‌డోర్లు మెరుగైన సదుపాయాలతో మరుగుదొడ్లు కొతనత టెక్నాలజీతోరూపొందించిన సీటు కుషన్‌లు ఇందులో అమర్చారు. 16 కోచ్‌లు 832 బెర్త్‌లతో స్లీపర్‌ట్రైన్‌రానుంది. వీటిలో 11 టైర్ ఎసి కోచ్‌లు అంటే 600బెర్త్‌లు, నాలుగు టూటైర్ ఎసి కోచ్‌లు మొత్తం 188 బెర్త్‌లు, ఒక ఫస్ట్‌టైర్ ఎసికోచ్ 24 బెర్త్‌లతో ఉంటుంది. మూడు వెర్షన్లలో ఈరైళ్లు వస్తున్నాయి. సెమి హైస్పీడ్ వందేభారత్ చైర్‌కార్ రైళ్లుదేశవ్యాప్తంగా మెట్రోనగరాలమధ్య నడుస్తున్నాయి. వందేమెట్రో రైలును కూడా తీసుకువచ్చే కసరత్తులు చేస్తోంది. ఎక్కువ దూరం ప్రయాణించేవారికి మెరుగైన సదుపాయాలు అందించడం కోసం ఈ స్లీపర్ వెర్షన్‌ను కొన్నినెలల్లోనే పట్టా

## రూ.12 కోట్ల విలువైన ఐఫోన్ల దోపిడీ




**భోపాల్, సెప్టెంబరు 1:** మధ్యప్రదేశ్‌లో భారీ చోరీ జరిగింది. సాగర్ జిల్లాలో ఒక కంటైనర్‌ట్రక్కు నుంచి దాదాపు 1500కు పైగా ఐఫోన్లలను దుండగులు చోరీ చేసారు. ఆ ట్రక్కు హర్యానా నుంచి చెన్నై వెళుతుండగా ఈ ఘటన చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. చోరీ అయి న ఐఫోన్ల విలువ 11-12 కోట్లవరకూ ఉంటుం దని వెల్లడించారు. కాగా విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకుగాను ముగ్గురుపోలీసులపై వేటుపడింది. ఆగస్టు 15న జరిగిన ఈ సంఘటన ఆలశ్యంగా వెలుగులోకి వచ్చింది. గురుగ్రామ్‌నుంచి వచ్చిన ట్రక్కుమధ్యప్రదేశ్‌లోకి రాగానే కొందరు దుండగులు దానిపై దాడచేసారు. డ్రైవర్‌కు మత్తుమందు ఇచ్చి ఆతడిని బంధించి ట్రక్కులోని ఐఫోన్లను ఎత్తుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. స్పృహలోకి వచ్చిన డ్రైవర్ చోరీని గుర్తించి వెంటనే పోలీసులను ఆశ్రయించాడు. దీనిపై దర్యాప్తుచేపట్టిన పోలీసులు ట్రక్కులో ఉన్న సెక్యూరిటీ గార్డును ప్రధాన నిందితుడిగా అనుమానిస్తున్నారు. ఆతడే తన అనుచరులకు ఫోన్‌చేసి దాడిచేయించినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. నిందితులకోసం గాలిస్తున్నామని, డ్రైవర్ ఫిర్యాదు చేసిన వెంటనే కేసు నమోదుచేయకుండా అలసత్వం ప్రదర్శించిన ముగ్గురు సిబ్బందిపై పోలీసు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ఈ చోరీపై ఇప్పటివరకూ యాపిల్ సంస్థ పోలీసులను సంప్రదించకపోవడం గమనార్హం.

## ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే 70 స్థానాలు మావే

### ఢిల్లీ ఎమ్మెల్యే మనిష్ సిసోడియా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** ఇప్పటికిప్పుడు ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహిస్తే మొత్తం 70 స్థానాల్లో తమ పార్టీయే విజయం సాధిస్తుందని ఆప్ నేత మాజీ డిప్యూటి సిఎంమనీష్ సిసోడియా అన్నారు. రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో పాదయాత్ర చేపట్టిన ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రిమనీష్ సిసోడియా బిజెపిపై విమర్శల దాడిచేసారు. తనను, ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్‌ను తప్పుడు కేసుల్లో ఇరికించి జైలులోపెట్టారని ఆరోపించారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో తాను చేపడుతున్న ప్రచారంలో తనకు లభించిన అభిమానాన్ని సిసో



డియా గుర్తు చేసుకుంటూ ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఆమ్ ఆద్మీపార్టీకి మొత్తం 70 స్థానాల్లోనూ విజయం తథ్యం అని అన్నారు. మొత్తం ఓట్లలో 70శాతం సాధిస్తుందని అన్నారు. తాను ఏ తప్పూ చేయలేదని అందుకే జైలునుంచి నువ్వుతూ బయటకు వచ్చానన్నారు. మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, అరుణాచల్‌ప్రదేశ్‌తో సహా అనేక ప్రభుత్వాలను బిజెపి పడగొట్టిందని తమ నాయకులపైకి ఈడీ సిబిఐలను పంపించి పార్టీని విచ్ఛిన్నం చేసే ప్రయత్నంచేసిందన్నారు. అయితే ఆమ్ ఆద్మీపార్టీ ఏమాత్రం బెదరకుండా మరింత బలం పుంజుకున్నదని అన్నారు. సీఎం అరవింద్‌కేజ్రీవాల్ త్వరలోనే మన మధ్యకు వస్తారని అన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో 70స్థానాలకుగాను 62 స్థానాల్లో ఆప్ విజయం సాధించింది. ఇటీవలజరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం మొత్తం ఏడు స్థానాలను బిజెపి గెలుచుకుంది. మద్యం కుంభకోణంలో అరెస్టు అయిన మనీష్ సిసోడియా17 నెలలపాటు తీహార్‌జైలులో గడిపిన తర్వాత గత నెల ప్రారంభంలో విడుదలయ్యారు.

## రూ.39 పెరిగిన కమర్షియల్ గ్యాస్ సిలిండర్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** చమురు మార్కెటింగ్ కంపెనీలు వాణిజ్య ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లధరలను సవరించాయి. సెప్టెంబరు ఒకటినుంచి ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ రూ.39 రూపాయలు పెరిగింది. కోల్‌కత్తాలో వాణిజ్య సిలిండర్ రూ.1802.50గా ఉంటే ముంబయిలో కొత్తధర 1644గా ఉంది. చెన్నైలో వాణిజ్య సిలిండర్ 1855కి చేరింది. గడచిన జులై ఒకటవ తేదీ వాణిజ్యసంస్థలకు ఉపశమనం కలిగించేందుకు చమురు మార్కెటింగ్ కంపెనీలు వాణిజ్య ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. జులై ఒకటిన 19 కిలోల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్‌ధర రూ.30 తగ్గింది. ప్రతినెల ప్రారంభంలో ఎల్పీజీ సిలిండర్‌ధరల్లో చోటుచేసుకుంటున్న సర్దుబాట్లు మార్కెట్‌ను ప్రభావితం చేస్తుంటాయి. అంతర్జాతీయ చమురుధరలు, పన్నుల విధానాలు, సరఫరా, డిమాండ్ వంటి వివిధ అంశాలు ఈధరల నిర్ణయాల్లో కీలకంగా ఉంటాయి.

## వాయిదాల పద్ధతి కట్టడితోనే సత్వరన్యాయం



### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** సత్వరం న్యాయం కక్షిదారులకు అందించాలంటే కోర్టుల్లో వాయిదాల సంస్కృతి మారాల్సిన అవసరం ఉందని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు. పెండింగ్‌కేసులు భారీ స్థాయిలో పెరిగిపోవడం అతిపెద్ద సవాల్ అన్నారు. జిల్లా న్యాయవ్యవస్థ జాతీయ సదస్సులో ప్రసంగించిన ఆమె న్యాయాన్ని రక్షించాల్సిన బాధ్యత దేశంలోని న్యాయమూర్తులందరిపైనా ఉందన్నారు. కోర్టులకు హాజరుకావడం అనేది సామాన్యులపై ఒత్తిడిని పెంచుతుందని కోర్టుల్లో వాయిదాల పద్ధతిని మార్చేందుకు అన్ని విధాలా కృషి చేయాలని న్యాయాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని రాష్ట్రపతి ముర్ము అన్నారు. న్యాయవ్యవస్థలో మహిళా అధికారుల సంఖ్య పెరగడంపై సంతోషం వ్యక్తం చేసారు. భారత్ మండపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భారత ప్రధాన న్యాయమూర్తి జ.స్టిస్ డీవై చంద్రచూడ్, న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్‌మేఘవాల్‌లు హాజరయ్యారు. మరోవైపు ముందురోజు ఇదే సదస్సులో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోడీ మహిళలపై జరిగే నేరాల్లో బాధితులకు సత్వర న్యాయం లభించాలని, అప్పుడే వారికి భద్రతపై భరోసా లభిస్తుందని ఉద్ఘాటించారు. ఈ క్రమంలోనే 2019లో ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల పథకాన్ని తీసుకువచ్చామని ప్రధాని మోడీ గుర్తు చేసారు.



## రష్యాపై అర్ధరాత్రి విరుచుకుపడిన ఉక్రెయిన్

# 158 డ్రోన్లు కూల్చివేత

**మాస్కో, సెప్టెంబరు 1:** రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య డ్రోన్ల యుద్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మాస్కో సహా పలు ప్రాంతాలు లక్ష్యంగా దూసుకొచ్చిన 158 ఉక్రెయిన్ డ్రోన్లను సమర్ధవంతంగా కూల్చేసినట్లు రష్యా రక్షణమంత్రిత్వ శాఖ పేర్కొంది. మాస్కో సహా మరో తొమ్మిది ప్రాంతాలపై అర్ధరాత్రివేళ ఈ దాడులు జరిగినట్లు తెలిపింది. ఇందులో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని వివరించింది. యుద్ధం మొదలైన తర్వాత ఉక్రెయిన్ జరిపిన అతిపెద్ద డ్రోన్ దాడుల్లో ఇదిఒకటని అధికారులు వెల్లడించారు. ఉక్రెయిన్ సరిహద్దుల్లో ఉన్న కుర్స్క్, బ్రయాన్స్క్, వొరోనెజ్, బెల్గోరోడ్ ప్రాంతాల్లో 122 డ్రోన్లు కూల్చినట్లు రష్యా అధికారులు తెలిపారు. బ్రాయన్స్క్ ప్రాంతం భూభాగంపై భారీ యుఎవి డ్రోన్‌ను మా దళాలు తిప్పికొట్టా యని ప్రాంతీయ గవర్నర్ అలెగ్జాండర్ బోగో మాజ్ వెల్లడించారు. ఇక, మూడు డ్రోన్లు కషీరా బొగ్గు ఆధారిత పవర్ స్టేషన్ ఢీకొట్టేందుకు ప్రయత్నించాయని స్థానిక అధికారి తెలిపారు. అయితే ఎటువంటి నష్టం జరగలేదన్నారు. ఈ దాడుల కారణంగా నగర సరహద్దులోని బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్ దెబ్బతిన్నట్లు తెలిపారు. రష్యా వార్తా సంస్థలు సైతం ఈవిషయాన్ని ధ్రువీకరించాయి. బెల్గోరోడ్‌లోని మూడు నివాస భవనాల్లోని అద్దాలు దెబ్బతినగా, ఒక ప్రైవేట్ నివాస యుటిలిటీ భవనం పూర్తిగా ధ్వంసమైందని స్థానిక గవర్నర్ వ్యాచెస్లావ్ గ్లాడ్కోవ్ తెలిపారు.



## బంగ్లాదేశ్‌లో వేలాది ఆయుధాల లూటీ!

### అప్పగించాలని పోలీసుల ఆదేశం

**ఢాకా, సెప్టెంబరు 1:** రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలతో ఇటీవల బంగ్లాదేశ్ అట్టుడికిపోయింది. దేశవ్యాప్తంగా హింసాత్మక ఘటనలు చెలరేగాయి. కల్లోల పరిస్థితులు, పోలీసుల గైర్హాజరును అదనుగా తీసుకుని పోలీసు స్టేషన్లపైనా ఆందోళనకారులు విరుచుకుపడ్డారు. ఈ క్రమంలోనే పెద్దఎత్తున ఆయుధ సామగ్రిని లూటీ చేశారు. ప్రస్తుతం పరిస్థితులు అదుపులోకి వచ్చిన నేపథ్యంలో పోలీసులు కీలక ప్రకటన చేశారు. దోచుకున్న ఆయుధాలను ఈ నెల 3వ తేదీనాటికి అప్పగించాలని హెచ్చరించారు. ఆందోళనకారులు లూటీ చేసిన వాటిలో శనివారం నాటికి మొత్తం 3,872 ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 2.86 లక్షల బుల్లెట్లు, 22వేలకుపైగా టియర్‌గ్యాస్ షెల్స్, రెండు వేలకుపైగా గ్రనేడ్‌లనూ స్వాధీనం చేసుకున్నారు. హసీనా 15 యేళ్ల పాలనలో పౌరులకు జారీ చేసిన ఆయుధ లైసెన్సులను రద్దు చేయాలని మధ్యంతర ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది. ఈ క్రమంలోనే సంబంధిత ఆయుధాలనూ సెప్టెంబరు 3వ తేదీనాటికి అప్పగించాలని ప్రభుత్వం ఆదేశించింది. అనంతరం మిగిలిన ఆయుధాలను స్వాధీనం చేసుకునేందుకు ఈనెల 5న ప్రత్యేక తనిఖీలు ప్రారంభించనున్నట్లు తెలిపింది. బంగ్లాదేశ్‌లో నిరసనలు హింసాత్మకంగా మారడంతో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. నిరసనలు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు మృతుల సంఖ్య 600దాటింది. ఈ ఘటనల్లో 43 మంది పోలీసులూ ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.



## ఐఎఎస్ అకాడెమీకి ఐదు లక్షల జరిమానా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** సివిల్స్ పరీక్షల శిక్షణా సంస్థ శంకర్ ఐఎఎస్ అకాడమీకి జరిమానా పడింది. 2022 సివిల్ సర్వీస్ పరీక్షకు సంబంధించి తప్పుదోవపట్టించే ప్రకటనలు చేసినందుకుగాను కేంద్ర వినియోగదారుల భద్రత సంస్థ చర్యలు చేపట్టింది. ఈ అకాడమీకి రూ.5 లక్షలజరిమానా విధించింది. సిసిపిఎ ఒక ప్రకటనలో వివరాలను తెలిపింది. తమ సక్సెస్‌రేటు, సివిల్స్‌లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు తీసుకున్న కోర్సుల గురించి ఈ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ తప్పుడు ప్రకటనలుచేసిందని సిసిపె గుర్తించింది. 2022 యుపిఎస్‌సి సివిల్ సర్వీస్ కోసం శంకర్ ఐఎఎస్ అకాడమీ ఒక యాడ్ ఇచ్చింది. అందులో ఆలిండియా లెవెల్‌లో ఎంపికైన 933 మందిలో 336మంది తమ అకాడమీలో శిటక్షణ తీసుకుంటున్నట్లు తెలిపింది. ఇక టాప్ 100లో తమ ఇన్‌స్టిట్యూట్ నుంచి 40మంది అభ్యర్థులు ఉన్నట్లు ప్రచురించింది. దేశంలోనే ఉత్తమ ఐఎఎస్ అకాడమీ తమదేనంటూ ప్రకటనలో రాసుకుంది. ఫిర్యాదులు చేయడంతో సిసిపిపె దర్యాప్తు చేసింది. శంకర్‌ఐఎఎస్ అకాడమీ ఉద్దేశ్యపూర్వకంగా ఈ ప్రకటన ఇచ్చినట్లు తెలిసింది. ఉత్తీర్ణత సాధించినఅభ్యర్థులు తీసుకున్న కోర్సులను ఇన్‌స్టిట్యూట్ దాచిపెట్టినట్లు తేలింది. ఈ అకాడమీనుంచి ఉత్తీర్ణత సాధించినట్లు చెపుతున్న 336 మందిలో 221 మంది కేవలం ఉచిత ఇంటర్వ్యూ గైడెన్స్ ప్రోగ్రామ్‌నుమాత్రమే తీసుకున్నారని దర్యాప్తులో వెల్లడయింది. మిగతావారు కూడా షార్ట్‌టర్మ్ కోచింగ్‌కు తీసుకున్నవారేనని తెలిసింది. దీంతో ఈ వ్యవహారాన్ని సిసిపిఎ తీవ్రంగా పరిగణించింది. మన దేశంలో ఏటా పదిలక్షలమందికిపైగా సివిల్స్ పరీక్షలకు హాజరవుతున్నారు. ఇలాంటి తప్పుదోవ పట్టించే ప్రకటనలు వారిపై ప్రభావం చూపిస్తాయని పేర్కొంది. అందువల్ల ఈ అకాడమీకి ఐదు లక్షల జరిమానా విదిస్తున్నట్లు వెల్లడించింది. ఈ అకాడమీ ప్రధాన కార్యాలయం చెన్నైలో ఉండగా దేశవ్యాప్తగా అనేక రాష్ట్రాల్లో దీనికి కోచింగ్ సెంటర్లు ఉన్నాయి.

# గాజా సొరంగంలో బందీల మృతదేహాలు..

**జెరూసలేం, సెప్టెంబరు 1:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య కాల్పుల విరమణ, బందీల విడుదలకు ప్రయత్నాలు కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. హమాస్ చెరలో ఉన్న వారిలో ఆరుగురి మృతదేహాలు లభ్యమైనట్లు ఇజ్రాయెల్ శనివారం వెల్లడించింది. దక్షిన గాజా పట్టీలోని రఫా నగరంలో ఐడిఎఫ్ దళాలు చేపట్టిన ఆపరేషన్‌లో వీరి మృతదేహాలను గుర్తించారు. వీరిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. రఫాలో హమాస్‌కు చెందిన ఓ సొరంగంలో ఆరుగురు బందీలు మృతి చెంది కన్పించినట్లు ఐడిఎఫ్ వెల్లడించింది. ఇజ్రాయెల్ దళాలు అక్కడకు వెళ్లడానికి కొద్ది గంటల ముందే హమాస్ ఉగ్రవాదులు ఆ బందీలను అతికిరాతకంగా చంపేసినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. గతేడాది అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై జరిపిన మెరుపు దాడి సమయంలో హమాస్ వీరిని బంధించినట్లు తెలిపారు. అప్పటి నుంచి వీరిని చిత్రహింసలకు గురిచేసి ఉంటారని అనుమానిస్తున్నారు. గతవారం ఇదే రఫా ప్రాంతంలో ఓ

### అతి దారుణంగా చంపేసిన హమాస్



బందీని ఐడిఎఫ్ దళాలు సొరంగం నుంచి కాపాడాయి. ఆ సొరంగానికి కిలోమీటరు దూరంలో ఉన్న మరో సొరంగంలో ఈ బందీల మృతదేహాలు లభించడం గమనార్హం. మృతుల్లో ఒకరు ఇజ్రాయెల్-అమెరికన్ అయిన 23 యేళ్ల హెర్ష్ గోల్డ్‌బర్గ్‌పొలిన్ అని ఐడిఎఫ్ తెలిపింది. అతడి మృతిని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ కూడా ధ్రువీకరించారు. అతడి మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈనేరాలకు గానూ హమాస్ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. మిగతా బందీల విడుదల కోసం ఇజ్రాయెల్-హమాస్ మధ్య సత్వర ఒప్పందం కుదిరేలా కృషి చేస్తామన్నారు. ఇదిలా ఉండగా తాజా మరణాల వార్తతో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బందీల ప్రాణాల గురించి ఆయన పట్టించుకోవడంలేదని ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. గతేడాది అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపుదాడికి పాల్పడి వందల మందిని అతికిరాతకంగా చంపేసిన సంగతి తెలిసిందే. కొందరిని బందీలుగా చేసుకొని గాజా తీసుకెళ్లింది. దీనికి ప్రతీకారంగా గాజా పట్టీపై ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగిస్తోంది. ఐడిఎఫ్ దాడుల్లో ఇప్పటివరకు 40,691 మంది మరణించినట్లు పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

ఇక, ఒప్పందంలో భాగంగా హమాస్ చెరలో ఉన్న బందీల్లో కొంతమందిని గతంలో విడుదల చేయగా ఇంకా ఎంతమంది ప్రాణాలతో ఉన్నారన్నది స్పష్టత లేదు.

## దోహా ప్రపంచ తెలుగు సదస్సుకు మూర్తికి ఆహ్వానం

విశాఖపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



నగరానికి చెందిన ప్రముఖ సామాజిక విశ్లేషకులు, రచయిత వక్త సన్‌మూర్తికి నవంబర్ 22, 23తేదీలలో ఖతార్ రాజధాని దోహాలో జరగబోవు 9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సుకు ఆహ్వానం అందింది. ఆంధ్ర కళావేదిక అమెరికా తెలుగు సాహిత్య వేదిక వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా సంయుక్త నిర్వహణలో తెలుగు సదస్సుకు అధ్యక్షులు వెంకప్ప భాగవతుల ఆహ్వాన పత్రాన్ని పంపించారు. వివిధ డాక్యుమెంటరీ చిత్రాలను నిర్మించిన మూర్తి సదస్సులో పాల్గొనే అవకాశం రావడం పట్ల విశాఖ రచయితలు, కళాకారులు, అభినందనలు తెలిపారు. వివిధ సంస్థలచే జాతీయ, అంతర్జాతీయ అవార్డులు పొందిన మూర్తి ప్రతిభను గుర్తిస్తూ అనేక సంస్థలు ఇప్పటికే ఆయనను అతిథిగా వక్తగా ఆహ్వానించారు. ప్రముఖ పాత్ర పోషిస్తున్న సన్‌మూర్తికి ఆహ్వానం లభించడం పట్ల వివిధ పౌర సంస్థల ప్రతినిధులు అబినందనలు తెలిపారు.

## సినీ కార్మికుల సంక్షేమానికి కృషిచేస్తా

జగదాంబ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



తెలుగు సినీ పరిశ్రమను విశాఖకు తీసుకువచ్చి 24 క్రాఫ్ట్ కార్మికులకు పూర్తిస్థాయిలో జీవనోపాధి కల్పించ డమేలక్ష్యంగా పనిచేస్తానని ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ డా.కంచర్ల అచ్యుతరావు పేర్కొన్నారు. డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞానకేంద్రంలో ఏర్పాటైన కార్యక్రమంలో ప్రముఖ సినీ నిర్మాత, ఉప కార్ సేవా ట్రస్ట్ అధ్యక్షులు కంచర్ల అచ్యుతరావు ఆం ధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మ న్‌గా ప్రమాణ స్వీకారం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపో యినా ఇంకా తెలుగు పరిశ్రమ తెలంగాణకే పరిమితం అయిపోయిందన్నారు. ఫలితంగా ఇక్కడి సినీ పరిశ్రమ ద్వారా వచ్చే ఆదాయం మొత్తం తెలంగాణ నుంచి వేరుపడి రాష్ట్రానికి చెందిన వాటా ఇక్కడికి రావాలన్నారు. సినీ పరిశ్రమ విశాఖకు తరలిరావాలని కోరారు.విశాఖలో ఫిల్మ్ చాంబర్‌ను, సెన్సార్ బోర్డును కూడా ఇక్కడే ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు.సినీమా షూటింగ్‌లకు అన్ని విధాలా విశాఖ ఎంతో అనుకూలమైనదన్నారు. సినీ కార్మికుల కోసం ఒక ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ విషయంను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ల దృష్టికి తీసుకెళ్తామన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక, జానపద కళారూపాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. లక్ష్మీస్వరూప, రాజేంద్రప్రసాద్ వ్యా ఖ్యాతలుగా వ్యవహరిం చారు. అనంతరం కళాకారులు డా.కంచర్ల అచ్యుతరావును గజమాలతో ఘనంగా సన్మా నించారు.ఫెడరేషన్ అధ్యక్షులు తోరంరాజా,ప్రధానకార్యదర్శి అచ్యుతరామస్వామి పాల్గొన్నారు.

## 7 నుండి శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో వినాయక మహోత్సవాలు

జగదాంబ, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త



నగరంలోని వన్‌టౌన్‌లో గల కన్యకాపరమేశ్వరి ఆలయంలో వాసవి వరసిద్ది వినాయక మహోత్స వాలు ఈనల 7వ తేదీ నుండి 15వరకు ఘనంగా నిర్వహించ నున్నట్టు దేవాలయ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు అరిసెట్టి దినకర్, పెనుగొండ కామరాజు తెలిపరు. ఆదివారం ఉదయం దేవాలయ సమావేశమందిరంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో వినాయక నవరాత్రి ఉత్సవ కమిటీ చైర్మన్ పాలూరి వర్ధన బాబు మాట్లాడుతూ వినాయక నవరాత్రుల్లో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దేవాలయంలో ప్రతిష్ఠించబడిన వినాయకునికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని, భక్తులు తమ గోత్రనామాల పేరిట పూజలు నిర్వహించుకోవడానికి ముం దుగా దేవాలయ కార్యాలయంలో సంప్రదించి తమ గోత్రనామాలు నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వినాయకచవితి ఉత్సవాల కార్యక్ర మాలకు సంబంధించిన పోస్టర్‌ను కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలోవినాయక నవరాత్రి మహోత్సవాల నిర్వహణ కమిటి అధ్యక్షుడు పాలూరి వర్ధనబాబు, ఉపాధ్యక్షు లు కొత్త అరుణ్‌కుమార్, కల్లూరి సత్తిబాబు, సలహాదారులు కొల్లూరు వెంకటరత్నం, రాము, నల్లూరి నూకరాజు కోశాధికారి బాలాజీకుమార్, మాజీ అధ్యక్షుడు పెనుగొండ వెంకటచంద్రశేఖర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా గండిబాబ్జి జన్మదిన వేడుకలు

జగదాంబ, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త

టిడిపి పెందుర్తి సమన్వయకర్త విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు గండిబాబ్జి పుట్టినరోజు వేడుకలు ఘనంగా ఏర్పాటు చేసారు. 14వ వార్డు టిడిపి నా యకు లు, కార్యకర్తలు అభిమానులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ దాడిసత్యనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు పద్మావతి గెస్ట్‌హౌస్ ప్రసాద్ విశాఖ పార్లమెంట్ రజక సాధికార యూత్ కన్వీనర్ బీరుపల్లి వెంకటసత్య స్వరూప్, ఎల్లంకి కృష్ణ, ప్రేమ్, ఎ.భాస్కర్ అలీ, చిగురు పాటి కృష్ణ, రాంబాబు, చౌదరి, శ్రీలక్ష్మి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టి గణపతి బొమ్మలు ఉపయోగించండి

### ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాశరావు

జగదాంబ, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త



వినాయక చవితి పండుగను పురస్కరించుకొని బాలవికాసఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ గ్రీన్ క్లైమేట్ సంస్థ సహకారంతో మట్టితో వినాయక బొమ్మల తయారీలో ఉచిత శిక్షణ వర్క్‌షాప్‌ను ఆదివారం ఫిషింగ్ హార్బర్ బీచ్‌రోడ్డు ప్రాంగణంలో గల బాల వికాస ఫౌండేషన్ బ్రిడ్జి స్కూల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా నరవప్రకాశరావు మాట్లాడు తూ ప్లాస్టిక్ తోను, రంగులతో ఉన్న గణపతి బొమ్మలు వాడటం హానికరమన్నారు. వాతావరణాన్ని కలుషితం చేసే వినాయక బొమ్మలను వాడవద్దని విజ్ఞప్తిచేసారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసామన్నారు.గ్రీన్ క్లైమేట్ అధినేత జె.వి.రత్నం ఆధ్వర్యంలో వారి శిక్షణ పొందిన మట్టితో గణపతి బొమ్మల తయారీలో మెళకువలు నేర్పించారు. సుమారు 45 మంది బాలలు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ రాజేశ్వరి బ్రహ్మకుమారి రామేశ్వరి, సిద్దు, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం

విశాఖపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం సంతోషకరం, ఆపదలో ఉన్నవారికి అత్యంత అవసరమైన రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలి అని పిలుపు నిచ్చారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చేసేందుకు భారీ ఎత్తున క్యూలో నిలబడి రక్తదానం చేశారు. స్వచ్ఛంద రక్తదానం చేసేందుకు కదలివస్తున్న యువత, వంశీకృష్ణ అభిమానులు ప్రత్యేకంగా వీర మహిళలు బ్లడ్ డొనేట్ చేయడం విశేషంగా నిలిచిందన్నారు. సుమారు 100యూనిట్లు పైగా బ్లడ్ కలెక్షన్ అని తెలిపారు. రక్తదాన శిబిరానికి పోటెత్తిన జనసైనికులు, అభిమానులు వీరమహిళలు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంకుతో టయోటా కిర్లోస్కర్ మోటార్స్ భాగస్వామ్యం

అల్లిపురం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

టొయోటా కిర్లోస్కర్ మోటార్ నేడు వినియోగదారులకు సమగ్రమైన వాహన ఫైనాన్సింగ్ పరిష్కారాల సులభంచడం కోసం యూనియన్ బ్యాంక్‌తో ఇండియాతో భాగస్వామ్యం చేసుకుంది. కస్టమర్ అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడం టొయోటా వాహనాలను గతంలో కంటే మరింత మెరుగ్గా అందుబాటులోకి తీసుకురావడానికి ఆకర్షణీయమైన పరిష్కారాలను అందించడం లక్ష్యం అని అన్నారు. సంస్థ సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ తెలిపారు. వ్యక్తిగత వినియోగం కోసం కొనుగోలు చేసిన ఏదైనా టొయోటా వాహనాల ఆన్ రోడ్ ధరపై 90శాతం వరకు ఫైనాన్సింగ్‌ను అందించవచ్చన్నారు. వీటితో పాటుగా యూనియన్ పరివాహన్ పథకం కింద వాణిజ్య వాహనాల కోసం 60నెలల వరకు ఫైనాన్సింగ్ అవకాశాలు అందిస్తామన్నారు. దేశవ్యాప్తంగా వాహన ఫైనాన్సింగ్ అవకాశాలను విస్తరింపజేయడానికి యూనియన్ బ్యాంకుతో భాగస్వామ్యం చేసుకున్నామని తెలిపారు.

## డోలీమోతలు మోక్షమేలేదా

గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

గిరిజన ప్రాంతాలలో సీజనల్ వ్యాధులు పట్టిపీడిస్తున్నాయి గ్రామాలలో పదుల సంఖ్యలో జ్వరాల బారిన పడి అనేకమంది ఇబ్బందులకు గురవుతున్నారు. దానికి తోడు రహదారి సౌకర్యాలు పూర్తిస్థాయి లో లేక డోలిమోత మరణాల ఆగడం లేదు తరచూ ఏదో ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు పునరా వృత్తం అవుతూనే ఉన్నాయి... పాలకులు గిరిజన ప్రాంత సమస్యలపై నర్లక్ష్యంతో ఎన్నో ప్రాణాలు మార్గమధ్యలోనే బలవుతూ ఎన్నో కుటుంబాలకు విషాద గాధను మిగుల్చుతున్నాయి. నేటికీ కనీస మౌలిక సదుపాయాలు లేక అనారోగ్యం వస్తే ఆసుపత్రికి వెళ్లేందుకు అంబులెన్సు రాక డోలిమోతలే శరణ్యంగా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఆసుపత్రికి చేరుకోవాల్సిన దుస్థితి గిరిజన ప్రాంతాలలో నెలకొంది. అభివృద్ధి చేస్తున్నామని అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రగల్బాలు పలికిన అవి గిరిజన ప్రాంతాలలో కార్యరూపం దాల్చడం లేదని ఇలాంటి సంఘటనలే బట్టబయలు చేస్తున్నాయి. దారకొండ పంచాయితీ ములసలవీధి గ్రామంలో రహదారి సౌకర్యం లేకపోవడంతో గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న గ్రామపెద్ద శెట్టి సన్యాసిపడాల్‌ను గ్రామస్తులు డోలిమోత సహాయంతో దారకొండ ఆరోగ్య కేంద్రానికి తరలిఇంచారు రహదారుల సౌకర్యం లేకపోవడంతోనే ఇలాంటి దుస్థితి తమకు నెలకొందని అత యవసర సమయాలలో ప్రాణాలు పోతున్నాయని మారుమూల గిరిజన ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారిన అధికారులు మారిన తమ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడిలా గే ఉన్నాయని గిరిజనుల ప్రాణాలంటే ప్రభుత్వాలకు చులకన సరికాదని వాపోతు న్నారు 78ఏళ్ల స్వాతంత్ర భారతావనిలో నేటీకి మా గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత జిల్లా యంత్రాంగం స్పందించి కనీస మౌలిక రహదారి సదుపాయాల కల్పనకు కృషి చేయాలని ప్రస్తుత సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వేడుకుంటున్నారు.

## జీవనాధారం చూపాలి



గోపాలపట్నం, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:

ఎల్జీ ప్రమాద కారణంగా సంస్థ మూసివేయడంతో తామంతా ఉపాధి కోల్పోయామని, తమకు తగిన న్యాయం చేయాలని కోరుతూ పశ్చిమ ఎమ్మెలే పి.గణ బాబుకు ఆదివారం వెంకటాపురం ల్యాండ్ లూజర్స్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేసారు. దీనిపై గణబాబు సానుకూలంగా స్పందిస్తూ ఎల్జీ పాలిమర్స్ ప్రమాద ఘటన జీవితంలో మరువలేనిదని, తద్వారా ఉపాధి కోల్పోయిన అందరికి తగిన న్యాయం చేసేలా ప్రయత్నిస్తానని హామి ఇచ్చారు. ఉద్యోగ భద్రత కల్పించేలా ఎల్జీ యాజమాన్యంతో, ఉన్నతాధికారులతో చర్చించి అవసరమైన చర్యలు చేపడతామన్నారు.

## కూనవరం మండలంలో భారీ వర్షాలతో పొంగి ప్రవహిస్తున్న గోదావరి, శబరి నదులు, వాగులు

### వరద పరిస్థితిని పరిశీలించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్

కూనవరం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:



గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అల్లూరి జిల్లా కూనవరం మండలంలో వాగులు, వంకలు, నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి, శబరి నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. కూనవరం వద్ద గోదావరి నీటిమట్టం ఆదివారం సాయంత్రానికి 32 అడుగులకు చేరుకుంది. అలాగే గత 24 గంటలలో పడ్డ వర్షపాతం 136.4 మిల్లీమీటర్లగా నమోదు అయ్యింది. మండలంలో కొండ్రాజుపేట, పంద్రాజుపల్లి వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కొండ్రాజుపేట కాజ్‌వేపై వరదనీరు ఉధృతంగా ప్రవహించటంతో సమీప గిరి జన గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. భారీ వర్షాల కారణంగా జనజీవనం పూర్తిగా స్తంభించింది. అధికారులు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.



### మండలంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ పర్యటన..

ఇటీవల నూతనంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అపూర్వ భరత్ ఆదివారం మండలంలో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. పంద్రాజుపల్లి కల్వర్టును సందర్శించి నాలుగు వైపులా వరదకు కోతకు గురైన రోడ్డును పరిశీలించారు. ఇందుకు సంబంధించిన రోడ్డు పనిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తర్వాత భీమవరం రోడ్డు మీద ప్రవహిస్తున్న చెరువు నీరును గమనించి అక్కడ పోలీస్ మరియు రెవెన్యూ డిపార్టుమెంట్ ఆఫీసర్‌ని డ్యూటీని కేటాయించామని స్థానిక తహసీల్దార్‌గా గిరిబాబును ఆదేశించారు. తర్వాత కొండ్రాజుపేట కాజ్‌వేపై ప్రవహిస్తున్న వరదనీరును పరిశీలించారు. అనంతరం స్థానిక శబరి బ్రిడ్జిని సందర్శించి గోదావరి, శబరి నదుల ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ పర్యటనలో ఆయన వెంట స్థానిక తహసీల్దార్ గిరిబాబు, ఎస్సై శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## విద్యుదఘాదంతో యువకుడు మృతి



కూనవరం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:

విద్యుదఘాదంతో యువకుడు మృతిచెందిన విషాద సంఘటన ఇది. అల్లూరి జిల్లా కూనవరం మండలం పల్లూరు గ్రామానికి చెందిన ఆవుల వెంకట రామారావు (28) విద్యుత్ వైరింగ్ పనిమీద సమీప పల్లూరు గ్రామంలోని ఇంటికి వెళ్లడం జరిగింది. ఇంటిలో విద్యుత్ పనిచేసే క్రమంలో ఒక్కసారిగా విద్యుదఘాదానికి గురికావడం జరిగింది. వెంటనే ఆసుపత్రికి తరలించగా మార్గ మధ్యలోనే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతిచెం దిన రామారావుకు భార్య 11 నెలల పాప ఉన్నారు. ఈ సంఘటనతో పల్లూరు గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. స్థానిక ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కొత్తరంగుల్లో తిరుగులేని శైలి, క్లాసిక్ 350ని విడుదల చేసిన రాయల్‌ఎన్‌ఫీల్డ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

రాయల్ ఎన్‌ఫీల్డ్ స్వచ్ఛమైన వ్యక్తికరణ డీఎన్‌ఏతో, క్లాసిక్ ఐఎన్ఆర్ ప్రారంభమైయ్యే ధరలతో బుకింగ్, టెస్ట్ రైడ్‌లు ఆదివారం నుంచి ప్రారంబమవుతాయి. ఇండస్ట్రీ మొదటి బెస్పోక్ డిజైన్ స్టూడియో సర్వీస్ రాయల్ ఎన్‌ఫీల్డ్ ఫ్యాక్టరీ తన సొంత క్లాసిక్ 350ని పర్సనలైజ్ చేయించునేందుకు మొదటిగా వచ్చే వినియోగదారులకు ప్రత్యేక ఆఫ్‌ర్‌లు రాయల్ ఇన్‌ఫీల్డ్ సీఈఓ బి గోవిందరాజన్ మాట్లాడుతూ క్లాసిక్ 350అనేది రాయల్ స్వచ్ఛమైన మోటార్ సైక్లింగ్ డీఎన్‌ఏ కు నిజమైన ప్రతిరూపం అని అన్నారు. ప్రత్యేకమైన వన్‌టైమ్ ఆఫర్‌గా పదేహేనుమంది వినియోగదారులు తిరవొత్తియూర్ వంటి వాటిని సందర్శించేందుకు చెన్నైకి 2రోజులు ట్రిప్‌కు అవకాశం వుందన్నారు. కంపెనీ ఎబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. రాయల్‌ఎన్‌ఫీల్డ్.కమ్ ద్వారా కనుగొనవచ్చు టెస్ట్ రైడ్‌ను బుక్ చేసుకోవచ్చు, ఆర్డర్ చేయవచ్చు అని అన్నారు.

## గొల్లబాబురావు పార్టీ మార్పు భవిష్యత్తు పై క్లారిటి

విశాఖపట్నం, సెప్టెంబర్1 ప్రభాతవార్త

పార్టీ మారుతున్నట్లు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని వైయస్ఆర్ సీపీ రాజ్యసభ సభ్యుడు గోల్ల బాబారావు మండిపడ్డారు. దళితుడిని కాబట్టే తనపై ఇటువంటి దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఇదే సమయంలో సూర్ సిక్స్ హామీలను అమలు చేయకపోగే చంద్రబాబుకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తానని చెప్పుకొచ్చారు. తనపై ఎందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారో అర్థం కావడం లేదని పార్టీ మారుతానని జరుగుతున్న ప్రచారంపై చాలా బాదేస్తోందని చెప్పుకొచ్చారు.

### బాబురావు క్లారిటీ...

వైస్ కుటుంబంతో తనకు ఎంతో అనుబంధం ఉందన్నారు. నాడు వైఎస్ఆర్ తనకు ఎమ్మెల్యే పదవి ఇస్తే జగన్ తనకు రాజ్యసభకు పంపించారని చెప్పారు. వైఎస్ జగన్ పట్ల తాను ఎంతో నిబద్ధతతో ఉంటానని వెల్లడించారు. వైఎస్ఆర్ మృతి చెందిన సమయంలో తాను లేనని స్పష్టం చేసారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని ప్రకటించారు. ఇప్పటికే ఇదే రకమైన ప్రచారం పై ఎంపీలు మేడా రఘునాధరెడ్డి,పిల్లి సుభాష్‌చంద్రబోసు, ఆర్.క్రిష్ణయ్య క్లారిటీ ఇచ్చారని తెలిపారు. తాము పార్టీ మారటం లేదని స్పష్టం చేసారు. మరో వైపు ముగ్గురు ఎమ్మెల్సీలు వైసీపీకి రాజీనామా చేసారని పోతుల సునిత ను టీడీపీ లోకి తీసుకోకూడదని ఆపార్టీ నిర్ణయింతీసుకున్నాట్లు తెలిసిందని తెలిపారు. రానున్న రోజుల్లో చోటు చేసుకొనే రాజకీయం పైన ఆశక్తి కొనగాగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## మరెంత సౌకర్యాలతో వందేభారత్ స్లీపర్ రైలు





విశాఖపట్నం, సెప్టెంబర్1 ప్రభాతవార్త

రైలు ప్రయాణికుల సౌకర్యార్థం వందేభారత్ స్లీపర్ రైలు ఆధునీకరించారు. ఈ రైలు గరిష్టంగా 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. భారతదేశంలో మొట్టమొదటి సారిగా ఈ రైలు సెట్‌ని ఫంక్షనల్ ఎక్సలెన్స్ తో సౌందర్యంతో పాటు ఆకర్షణీయంగా రూపొందించబ డింది. రైలు సెట్‌లో ఉపయోగించే అన్ని భాగాలు కూడా ధృడంతోపాటు అగ్ని మాపకంతో భద్రతా ప్రమాణాలకు కట్టుబడి ఉంటాయి. ప్రపంచస్థాయి సౌకర్యాలు ఉన్న తమైన ఇంటీరియర్స్‌తో రూపొందించారు. వందేభారత్ స్లీపర్ రైలు సెట్ భారతదేశం యొక్క రైలు సామర్థ్యాలు పురోగతిని సూచిస్తుంది. ఇది యూరోపియన్



ప్రమాణాలతో తయారు చేసారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక బెర్త్ లు తోపాటు టాయిలెట్లు, ఆటోమేటిక్‌గా తెరుచుకొనే తలుపులు (సెన్సార్ ఆధారిత ఇంటర్కమ్యూనికేషన్ తలు పులు), బోగీ చివరిలో రిమోట్‌గా పనిచేసే ఫైర్ బారియర్ డోర్లు, డ్రైవింగ్ సిబ్బంది కోసం టాయిలెట్, 1 వ ఏసీ కారులో స్నానం చేసేందుకు వేడినీరు. యూఎస్‌బి ఛార్జింగ్ సదుపాయంతో ఇంటిగ్రేటెడ్ రీడింగ్ లైట్‌తో ఏర్పాటుచేసారు. ఇందులో ఏసీ 3టైర్ బెర్త్‌లు 11 కోచ్‌లులో 611 బెర్త్‌లు, ఏసీ 2 టైర్‌లో 4 కోచ్‌లు 188 బెర్త్‌లు, ఫస్ట్ క్లాస్ ఏసీ బెర్త్‌లు 1 కోచ్ లో 24 బెర్త్‌లుతో మొత్తం 16 కోచ్‌లు 823 బెర్త్‌లను ఏర్పాటు చేసారు.

## త్వరితగతిన విద్యుత్ పునరుద్ధరణ

7వ పేజీ తరువాయి

ఏలూరులో 6, 11కేవి ఫీడర్లు 100కి , 100, 11కేవి స్తంభాలు 67కి 58, ఎల్‌టి స్తంభాలు 78కి 70, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు 26కి 20, వ్యవసాయ కనెక్షన్లు 56కి, 42, సర్వీసులను పునరుద్ధరించినట్లు వెల్లడించారు. వర్షాల ప్రభావంతో తెగపడిన విద్యుత్ వైర్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, పాడైపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. విద్యుత్ అంతరాయాలకు సంబంధించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెం.1912కు, కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ల కార్పొరేట్ ఆఫీసు 9440816373, విజయనగరం 9490610102, శ్రీకాకుళం 94906 12633, పలాస 7382585630, టెక్కలి 7095875259, విశాఖపట్నం 7382299975, రాజమండ్రి 7382299960, ఏలూరు 9440902926, సంబంధిత సెక్షన్ కార్యాలయాలకు తెలియజేసి పరిష్కారం పొందవచ్చని సీఎండీ పృధ్వీతేజ్ వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.

## ప్రజాసేవే పవన్‌కళ్యాణ్ ప్రధమ లక్ష్యం...!

విశాఖపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త



విశాఖ జనసేన పార్టీ కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది వీర మహిళలు జనసైనికుల కోలాహలంతో జాతరను తలపించిం ది. పవర్ స్టార్ పవన్‌కళ్యాణ్ జై పవన్ కళ్యాణ్ నినాదాలతో హోరెత్తి పోయంది. జనసేన అధ్యక్షుడు, దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరానికి మెగా స్పందన లభించింది వందలాదిమంది వీర మహిళలు జనసేనికులు రక్తదానం చేయడానికి బారులు తీరారు. సుమారు 600మందికి పైగా రక్తదానం చేసి పవన్‌కళ్యాణ్ పై తమకున్న విశ్వాసాన్ని చూపించారు. ముందుగా వంశీకృష్ణ చేతుల మీదుగా కేక్ కట్ చేసి కార్యకర్తలు అందరూ ఒకరికొకరు తినిపించుకొని సందడి చేశారు. నగరంలో ఎన్నడూ లేని విధంగా పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించి ఆనంద డోలికల్లో మునిగారు. ఈసందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాసేవలో ముందుండాలని పిలువపునిచ్చారు. అందులో భాగంగానే మెగా రక్తదానం నిర్వహించి భారీగా రక్తం సేకరించి ఎందరో ప్రాణాలను కాపాడాలని సంకల్పించారని వెల్లడించారు. ఎన్టీఆర్ రెడ్ క్రాస్ కేజీహెచ్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో ఏర్పా టుచేసిన శిబిరంలో రెండు గంటలు లోపే 150యూనిట్ల రక్తదానం చేయడం కార్యకర్తల సేవా దృక్ప ధానికి నిదర్శనం అన్నారు. రక్తదానంపై ప్రజల్లో కొన్ని అపోహాలు ఉన్నాయన్నారు. సరైన సమయంలో రక్తం లభ్యమే ఎవరూ చనిపోరని చెప్పారు. జనసేన పార్టీ తరపున కొంతమంది ప్రాణాలైన రక్షించాలని మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. వేడుకలో నగరంలోని జనసేన నాయకులు కార్యక ర్తలు భారీగా పాల్గొన్నారు. విశాఖ తూర్పు 13వ వార్డు నుంచి 100మంది, 57వ వార్డు సుభాష్‌నగర్ నుంచి 150మంది, 19వ వార్డు నుంచి 50మంది, 31వ వార్డు నుంచి 200మంది 57వ వార్డు నుంచి 100మంది, 46వ వార్డు నుంచి 100మంది, 42వ వార్డు నుంచి 50మంది పార్టీలో చేరారు.

## మన్యం ప్రజల మనస్సు గెలిచిన ఐటిడిఎ పివో సమయస్ఫూర్తి

### ఆదివారమైన విధి నిర్వహణలోనే -ఆకస్మికంగా ఆసుపత్రి తనిఖీ



చింతూరు సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగా శుక్రవారం బాధ్యతలు చేపట్టి అపూర్వ భరత్ సమయస్ఫూర్తి మన్యం ప్రజల మనస్సు గెలుచుకుంది. తుఫాను ప్రభావంతో ముంపు మండలాల్లో శనివా రం నుంచి కుంభ వృష్టి కురుస్తుంది. దాంతో చింతూరు, కూనవ రం, వి.ఆర్.పురం మండ లాల్లో వాగులు పొంగిపొర్లు తుండట ంతో ఆదివారం సెల వుదినం అయినా దానిని ప్రక్కన పెట్టిన పివో భారీ వర్షంలోను నాలుగు మండలాల్లో పర్యటించి అధికారులను అప్రమత్తం చేశారు.వాగులు పొంగిపొర్లు తున్న చోట నాటు పడవలు ఏర్పాటు చేసి ప్రజలు వరద నీటిలోకి దిగి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకో వాలని ఆదేశాలిచ్చారు.చింతూరు మండలం సోకిలేరు వద్ద ఉదయం పరిస్థితిని సమీక్షించిన పివో అక్కడి నుండి కూనవరం చేరుకోని కూనవరం తాశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేయిం చారు.అక్కడి నుండి శబరి వంతెన వద్ద వరద ఉధృతిని సమీక్షించిన ఆయన వి.ఆర్.పురం మండలాన్ని సందర్శించి తన వాహనంలో చింతూరు మండలం ఎజి కొడేరు వరకు ప్రయాణిం చారు. కొడేరు -ఉలుమూరు గ్రామాల మధ్య రొడ్డుపై రెండు అడుగుల మేర వరద నీరు ఉండటంతో తమ గ్రామానికి వెళ్ళే మార్గం లేక ఒక తల్లి తన ఇద్దరు చిన్నా రులతో అక్కడ వేచిచూస్తుంది. అది గమనించిన పివో వారితో మాట్లాడి వారిని తన వాహనంలో ఎక్కించి వరద నీటి దాటించారు. అటువైపు ఉన్న మహిళలు వరదనీటిని దాటే సహసం చేయలేక ఎదురుచూస్తుండగా వారిని సైతం కారులో ఎక్కించి ఇటువైపు దింపి అమ్మ నేను మీలో ఒకడిని అంటు ఆ గిరిజనులతో



ఆయన మాట్లాడిని తీరు అందరి మనస్సులను గెలుచుకుంది. సోషల్ మీడియాలో పివో సమస్ఫూర్తి ప్రజలు ఫిదా అయ్యారు. వరదల సమయంలో జిల్లా కలెక్టర్ దినేష్‌కుమా ర్‌తో పాటు నలుగు ఐఎయస్ అధికారులు దాదాపు 14 రోజుల పాటు పడవలు,ట్రాక్టర్‌లపై ప్రయాణం చేసి ప్రజలకు మేమూన్నాం అంటూ భరోసా కల్పించిన రోజులు ఇంకా కళ్ళముందె కదలాడుతూనే ఉన్నాయి.వీరి కోవలోకి చింతూరు ఐటిడిఎ పివోగా వచ్చిన అపూర్వ భరత్ సైతం ప్రజా సేవకే అంకితం అన్నట్టు పనిచేస్తున్న తీరు ఇక్కడి ప్రజలను ఆకట్టుకుంటుంది.అన్నం ఉడికిందా లేదా అని ఒక్క మెతుగు పట్టుకుంటె తెలుస్తుంది. అలాగే ఎంతో కష్టపడి ఐఎయస్ సాధించి మారుమూల ప్రాంతానికి ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగా వచ్చిన అపూర్వ భరత్ సమయస్ఫూర్తి రెండు రోజులకే ఇక్కడి ప్రజల మనస్సు గెలుచుకుంది.ఆదివారం సాయంత్రం చింతూరు ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన పివో ఆసుపత్రిలో అన్ని విభాగాలను పరిశీలించారు. వైద్యం పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగితెలు సుకున్నారు.ఆసుపత్రిలో ఉన్న చిన్నారులతో ముచ్చటించారు. శాశ్వత వంట షెడ్డు నిర్మించటానికి ప్రతిపాధనలు ఇవ్వాల్సిందిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

## 40లక్షలు విలువ గల 786 కేజీలు గంజాయి స్వాధీనం



పాడేరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:

ముందస్తు సమాచారంతో వాహనాలు తనిఖీ చేస్తుండగా గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వాహనానికి పైలెట్‌గా వ్యవహారి స్తున్న ఇద్దరు యువకులు చెరుకుంపాకల గ్రామం నుంచి చింతపల్లి వైపు వస్తున్న సమయంలో చౌడుపల్లి ప్రాంతంలో చింతపల్లి ఎస్ఐ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీని గమని ంచి వెనక్కి వెళ్లి తప్పించుకోవడానికి ప్రయత్నించగా ఆయువకుల్ని పట్టుకుని విచారించగా గంజాయి అక్రమ రవాణా బయటపడిందని అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ తెలిపారు.శనివారం పాడేరు పోలీస్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అల్లూరి జిల్లా అదనపు ఎస్పీ ధీరజ్,చింతపల్లి సిఐ రమేష్‌తో కలిసి వివరించారు.ముందస్తు సమాచారం మేరకు చింతపల్లి మండం చౌడుపల్లి శివారు ప్రాంతంలో వాహనతనిఖీలు చేస్తుండగా అనుమానస్పదంగా చెరుకుంపా కల గ్రామం వైపు నుండి చింతపల్లి వైపుగా ఒక పల్సర్ బైక్‌పై ఇద్దరు యువకులు వస్తుండగా ఆ యువకులు పోలీసులు వాహనాలు తనిఖీలను గమనించి బైక్‌ను వెనక్కి వెళ్లేందుకు ప్రయత్నించగా వారిని పోలీసులు గమనించి పట్టుకుని విచారిస్తుండగా కొ ంత సమయానికి తెలుపురంగు టాటా సఫారీ కారులో వస్తున్న వ్యక్తులు పోలీసులు వాహన తనిఖీలను గుర్తించి కారును వెనక్కి తిప్పడానికి ప్రయత్నిస్తుండగా ఇలోగా కారు ఇంజన్ ఆగిపోవడంతో కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులు కారును వదిలి అక్కడ నుంచి పరారయ్యారు.దీంతో కారును పరిశీలించి తనిఖీ చేయగా కారులో 21 గంజాయి మూటలను గుర్తించామన్నారు. ఈ అక్రమ గంజాయి రవాణాకు పైలెట్‌గా వ్యవహారించిన ఇద్దరు వ్యక్తులను విచారించగా చింతపల్లి మండలం బలపం పంచాయితీ ఇటుకుబెడ్డలు గ్రామానికి చెందిన తిమురు సోమలింగం(48),అదే గ్రామానికి చెందిన తిమురు అప్పారావు(40) చెందిన వ్యక్తులుగా పేర్కొన్నారన్నారు.వారి నుంచి స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ 18లక్షల 50 వేల రూపాయలు విలువ ఉంటుందన్నారు.వీరిద్దరినీ అదుపులోకి తీసుకుని అరెస్టు చేసామన్నారు.ఘటనా స్థలం నుంచి తప్పించుకున్న ముగ్గురు వ్యక్తులు పాత నేరస్తులన్నారు.ఈ గంజాయిని ఒడిశా రాష్ట్రం మల్కన్‌గిరి జిల్లా చిత్రకొండ బ్లాక్ గజ్జెడు గ్రామానికి చెందిన వ్యక్తి నుండి కొనుగోలు చేసి తుని జాతీయ రహదారి వరకూ తరలించడానికి ప్రయత్నించరన్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి 415.328 కేజీలు ఉన్నట్టుగా ఎస్పీ తెలిపారు.సుమారు వీటి విలువ 20 లక్షల రూపాయలు వరకూ ఉంటుందన్నారు.ఈ అక్రమ గంజాయి రవాణా కు పైలెట్‌గా వ్యవహారిస్తున్న ఇద్దరు యువకులకు పది వేల రూపాయలు ఒప్పందం కుదిరిందన్నారు. గంజాయి తీ పాటు సఫారీ కారు, ఒక పల్సర్ బైక్, ఐదు సెల్ ఫోన్లు,250 రూపాయలు నగదు సీజ్ చేయడం జరిగింద న్నారు.ఇదిలా ఉండగా గంజాయి ఎక్కడికి తరలించడానికి ప్రయత్నిస్తున్నారో పరారీలో ఉన్న ముగ్గురు వ్యక్తుల ను మాత్రమే తెలుస్తుందని వారిని కూడా త్వరలో పట్టుకుంటామని ఎస్పీ అమిత్‌బర్ధర్ స్పష్టం చేసారు.అలాగే అన్నవరం పోలీస్ ఎస్ఐ రాజారావు ఆధ్వర్యంలో బలపంపంచాయితీ ఇటకుబెడ్డలు గ్రామంలో గంజాయి నిల్వలపై దాడులు చేయగా శ్రీను,రాజుల వద్ద 370.7 కేజీలు గంజాయి స్వాధీనం చేసుకుని అరెస్టు నిందితులను అరెస్టు చేసినట్టు ఎస్పీ తెలిపారు.మొత్తం 40 లక్షలు విలువ గల 786 కేజీలుగంజాయి స్వాధీనం చేసుకుని నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు ఎస్పీ అమిత్‌బర్ధర్ తెలిపారు.

## పలు ముఖ్యమైన రైళ్లను రద్దు

విశాఖపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

వర్షాల వల్ల పలు రైళ్లను రైల్వే అధికారులు రద్దు చేసినట్లు తెలిపారు. ఆదివారం బయలుదేరాల్సిన విశాఖ-హైదరాబాద్ గోదావరి ఎక్స్‌ప్రెస్, విశాఖ సికింద్రాబాద్ గరీబ్ రథ్, విశాఖ లోకమాన్య తిలక్, విశాఖ మహబూబ్‌నగర్ సూపర్‌పాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేసినట్లు వాల్తేరు రైల్వే డివిజన్ డీసీఎం కే సందీప్ ఒకప్రకటనలో తెలిపారు. హైదరాబాద్-షాలిమార్, ఈస్ట్‌కోస్ట్, సికింద్రాబాద్-హౌరా ఫలక్‌నా మాను కూడా రద్దు చేస్థున్నట్లు ఆయన తెలిపారు.

### రైళ్లు రద్దు ..రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ దారి మళ్లింపు

తెలుగు రాష్ట్రాల్లో కురుసున్న భారీ వర్షాలతో ఇప్పటికే 30కి పైగా రైళ్లను చేసిన అధికారులు తాజాగా మరికొన్ని రైళ్లను రద్దు చేసారు. తీవ్ర వర్షాలు కారణంగా ట్రాక్‌లు పైకి నీరురావడం తోపాటు ట్రాక్‌లు కొట్టుకుపో వడంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కాజీపేట, రాయనపాడులో ట్రాక్ తెగిపోవ డంతో రైళ్లు నిలిపివేశారు. ఆదివారం సోమవారం కలిపి మొత్తం 80 రైళ్లు రద్దు చేయగా, మరో 48 రైళ్లను దారి మళ్లించారు. హైదరాబాద్ -విజయవాడ రూట్‌లోని అత్యధిక రైళ్ల రద్దుయ్యాయి. మరో వైపు పలు ప్రాంతాలకు వెళ్లే రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. కాకినాడ నుంచి తిరుపతి వెళ్లే కాకినాడ పోర్టు ఎక్స్‌ప్రెస్‌ను రాజమండ్రిలో నిలిపివేసి రైలును రద్దు చేశారు. విశాఖపట్నం నుండి కడప వెళ్లేతిరుమల ఎక్స్‌ప్రెస్‌ను కూడా రద్దు చేసారు. విశాఖపట్నం నుంచి విజయవాడ వెళ్ళుతున్న రత్నాచల్ ఎక్స్‌ప్రెస్ ను భీమవరం మీదుగా దారా మళ్లించారు.

## విశాఖ రేంజ్‌లో భారీగా సీఐల బదిలీలు

7వ పేజీ తరువాయి

రేంజికి సరెండర్ చేశారు. పోలీస్ కంట్రోల్ రూంలో ఉన్నవి. గోపీనాథ్‌ను విశాఖ రేంజికి పంపించారు. విశాఖ రేంజివీఆర్ ఉన్న కె రామారావును సీసీఎస్-2, విభాగ ఇన్స్పెక్టర్‌గా తీసుకువచ్చారు. ఆరిలోవ సీఐ గంగుల గోవిందరావును విశాఖ రేంజికి బదిలీ చేశారు. అల్లూరి జిల్లా డీసీఆర్బీ ఇన్స్పెక్టర్‌గా ఉన్నహెచ్ మల్లేశ్వరరావును ఆరిలోవ సీఐగా నియమించారు. విశాఖ రేంజి వీఆర్‌లో ఉన్న షేక్ ఎండీ హుస్సేన్‌ను పోలీసు కంట్రోల్ రూంలో వేశారు. ద్వారకాపోలీసు స్టేషన్ సీఐ ఎస్ రమేష్‌ను విశాఖ రేంజికి సరెండర్ చేశారు. సౌత్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఉన్న వానపల్లి నాగరాజును కూడా విశాఖ రేంజికి బదిలీ చేశారు.

# త్వరితగతిన విద్యుత్ పునరుద్ధరణ

● ఏపిఈపిడిసిఎల్ సిఎండి పృథ్వీతేజ్



విశాఖపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

వర్షాల ప్రభావంతో దెబ్బతిన్న ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా వ్యవస్థను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరిస్తున్నామని ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్ పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు, ఇందనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఇంధనశాఖ కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ త్వరితగతిన అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు, సెల్‌టవర్లకు, అత్యవసర సర్వీసులు ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలిచ్చామన్నారు. ఈ చర్యల్లో భాగంగా అన్ని సెక్షన్ కార్యాలయాలకు 9 జనరేటర్లు పోల్ డ్రిల్లింగ్ యంత్రాలు, పవర్‌స్టాలు స్థంభాలు ట్రాన్స్ఫార్మర్లు అవసరమైన సామాగ్రి సిబ్బందిని అందుబాటులో ఉంచడం ద్వారా పునరుద్ధరణ చర్యలను త్వరితగతిన చేపట్టగలిగామన్నారు. వర్షాల కారణంగా ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని 5 సర్కిళ్లలోని 9 మండలాలు 60 గ్రామాల్లో 3,299 సర్వీసు కనెక్షన్‌కు 56 వ్యవసాయ సర్వీసు కనెక్షన్‌లకు విద్యుత్ అంతరాయం ఏర్పడగా యుద్ధప్రాతి పదికన సరిచేయటం జరిగిందన్నారు. టోల్‌ఫ్రీ నెంబరు 1912 , కంట్రోల్ రూమ్ నెంబర్లకు వచ్చిన 2583ఫిర్యాదులకు కాల్ సెంటర్ సిబ్బంది ఎప్పటికప్పుడు నమోదు చేసుకొని వాటిని క్షేత్రస్థాయి సిబ్బందికి త్వరితగతిన తెలియజేయటం ద్వారా కేవలం ఒక్క రోజులోనే 2175 ఫిర్యాదులను పరిష్కరించగలిగామన్నారు. డైరెక్టర్ ఆపరేషన్స్ వి.విజయలలిత నేతృత్వంలో సిజిఎం ప్రాజెక్ట్స్ టివిఎస్ఎన్ మూర్తిని విజయనగరం సర్కిల్‌కు జనరల్ మేనేజర్లు జి. ప్రసాద్ ఎల్ దైవప్రసాద్‌లను శ్రీకాకుళం సర్కిల్‌కు నోడల్ ఆఫీసర్‌గా నియిమించామని తెలిపారు.9మండలాలకు 9,60 గ్రామాలకు 60, 3,299 సర్వీసు కనెక్షన్లకు 3,251, 33కేవి ఫీడర్లు 14కి విజయనగరంలో 3, విశాఖపట్నంలో 1, రాజమండ్రిలో 3, – మిగతా 6లో

# ఏయూ బోర్డు ఆఫ్ స్టడీస్ డిపార్టుమెంట్‌కి సభ్యుల నియామకం



విశాఖపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :

ఆంధ్రా యూనివర్శిటీ బోర్డు ఆఫ్ స్టడీస్ ఇన్ మెరైన్ లివింగ్ రిసోర్సెస్ డిపార్టుమెంట్‌లో సభ్యులను నియమించారు. బోర్డు ఆఫ్ స్టడీస్ ఇన్‌మెరైన్ లివింగ్ రిసోర్సెస్ పిజి బోర్డు పునర్నిర్మాణం కొరకు మెరైన్ లివింగ్ రిసోర్సెస్ బోర్డు ఆఫ్ ఛైర్మన్ నుండి జూలై 16 న 15 మంది సభ్యుల నామినేషన్ ఇంటిమేషన్ స్వీకరించారు. వారిలో ఛైర్మన్‌గా టి.జానకిరామ్ , మెంబర్స్ కె.రమేష్‌బాబు, పి.ఏడుకొండలరావు, సి.మమత, టి.రాఘవరావు, పి.సుజాత, జి.మణి , ఎ.బిజూకుమార్, కె.ధనపాల్, జి.సింహాచలం, ఎల్.జయశ్రీ, ఆర్.రఘు ప్రకాష్, జోయ్ కీజకుడన్, శ్రీనివాస్‌మహంతి, వి.దొరబాబును నియమించారు. ఈ 15 మంది సభ్యులను ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ తోపాటు వైస్ ఛాన్సలర్ బోర్డు ఆఫ్ స్టడీస్ మెరైన్ లివింగ్ రిసోర్సెస్ డిపార్టెమెంట్ లో సభ్యులుగా విశ్వవిద్యాలయానికి తమ సలహాలు సూచనలు అందించేందుకు నియమించడం జరిగింది. వీరు బోర్డు ఆఫ్ స్టడీస్ ఇన్ మెరైన్ లివింగ్ రిసోర్సెస్ డిపార్టుమెంట్ సభ్యులుగా మూడేళ్ల పాటు విశ్వవిద్యాలయంలో విధులు నిర్వర్తించనున్నారు. ఈ సభ్యులను బోర్డు ఆఫ్ స్టడీస్ ఇన్ మెరైన్ లివింగ్ రిసోర్సెస్ డిపార్టుమెంట్ ఛైర్మన్ టి.జానకిరామ్ సిఫార్సుల మేరకు ఆంధ్రయూనివర్శిటీ హెడ్ ఆఫ్ ద డిపార్టుమెంట్ మెరైన్ లివింగ్ రిసోర్సెస్ కాలేజీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రొఫెసర్ కొండమూడి రమేష్ బాబు ఆధ్వర్యంలో అకడమిక్ డిప్యూటీ రిజిస్ట్రార్ కె.ఉమామహేశ్వరరావు నియమించడం జరిగింది.

డోలీ మోతలకు ..

# మోక్షమే లేదా?

● పాలకులు మారినా ... గిరిపుత్రుల తలరాతలు మారడం లేదు
● పట్టిపీడిస్తున్న వైరల్ జ్వరాలు
● ధారకొండ పంచాయతీలో సరైన రహదారి సౌకర్యం కరువు
● పట్టించుకోని అధికారులు



6లో

# మెగా రక్తదాన శిబిరం

● డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని..
● జనసేన పార్టీ నగర కార్యాలయంలో ఏర్పాటు



6లో

# 786 కేజీల గంజాయి స్వాధీనం



● విలువ రూ. 40 లక్షలు, నలుగురి అరెస్టు, సఫారీ కారు, బైక్, ఐదు సెల్‌ఫోన్లు సీజ్
● వివరాలు వెల్లడించిన అల్లూరి జిల్లా ఎస్పి అమిత్ బర్దర్

6లో



6లో

పలు ముఖ్యమైన

# రైళ్ల రద్దు

-వాల్తేరు రైల్వే డివిజన్ డిసిఎం కె.సందీప్

# నేడు పాఠశాలలు, కళాశాలలకు సెలవు

● ప్రకటించిన విశాఖ జిల్లా కలెక్టర్ హారేందిర ప్రసాద్



విశాఖపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

భారీ వర్షాలు, వరదలు నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా సెప్టెంబర్ 2వ తేదీన విశాఖ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ఈమేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైయివేట్ యాజమాన్య పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు సోమవారం సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎంఎన్ హారేంధిర ప్రసాద్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎట్టి పరిస్థితులోనూ ఎవరూ పాఠశాలలు, జూనియర్ కళాశాల స్థాయి విద్యాసంస్థలను నిర్వహించడానికి వీలు లేదని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ మేరకు సంబంధిత జిల్లా అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు.

# గొల్ల బాబూరావు.. పార్టీ మార్పు..భవిష్యత్‌పై క్లారిటీ

● కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని వైసిపి నేత ఆవేదన
● ప్రజాసమస్యలపై నిరంతర పోరాటం చేస్తానని ప్రకటన



6లో

# నేడు జివిఎంసిలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక రద్దు

● ప్రకటించిన జివిఎంసి కమిషనర్ సంపత్ కుమార్
● భారీ వర్షాల నేపథ్యం కారణంగానే..
● ప్రజలు గమనించాలని విజ్ఞప్తి



9లో

డెలివరీ బాయ్‌ని కారుతో వెనుక నుంచి ఢీ కొట్టి...

# ఎస్ఐ అంటూ దౌర్జన్యం

● సోషల్ మీడియాలో వీడియో హల్‌చల్
● గాజువాక రోడ్డులో ఘటన
● సదరు వ్యక్తిపై పిడిగుద్దులు



9లో

# చంద్రబాబు అవసరం రాష్ట్రానికి ఎంతో ఉంది

● సెప్టెంబర్ 1న సిఎంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రోజు... శుభాకాంక్షలు తెలిపిన కర్రి సాయికృష్ణ




విశాఖపట్నం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

ఏపీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు తొలిసారి బాధ్యతలు స్వీకరించి ఆదివారంతో 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ మునగపాక తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. రాష్ట్రనికి ఒక విజన్‌ఉన్న నాయకుడు ఉంటే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని అటువంటి చంద్రబాబు రాష్ట్రానికి అవసరమని వారు చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట విజయ్ మునగపాక గ్రామ పార్టీ అధ్యక్షుడు దాడి శివ,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పెంటకోట శ్రీరామ్మూర్తి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెంటకోట వెంకట సూర్యనారాయణ దాడి భీమునాయుడు విల్లూరి నూక నరసింహారావు దాడి అప్పలనాయుడు ఆడారి కన్నబాబు, ఆడారు వెంకటి, సూరిశెట్టి శ్యాము, ఆడారి గోవింద, వెలగా మురళి బేల లక్ష్మణరావు కాండ్రేగుల భాగ్యరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# భారీగా సిఐల బదిలీలు

● ఉత్తర్వులు జారీ చేసిన డిఐజి



విశాఖక్రైమ్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త

విశాఖపట్నం రేంజ్‌లో భారీగా బదిలీలు జరిగాయి. ఈ మేరకు డిఐజి ఉత్తర్వులు జారీ చేశారు. పెందుర్తి సీఐ లడ్డు రామకృష్ణను విశాఖ రేంజ్‌కి సరెండర్ చేశారు. పీఎంపాలెం సీఐ వై. రామకృష్ణను విశాఖ రేంజికి సరెండర్ చేశారు. సీసీఎస్–3 ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న పి.శోభన్‌బాబును రేంజికి సరరెండర్ చేశారు భీమిలి సీఐడి రమేష్‌ను రేంజికి సరెండర్ చేశారు. ఏసీబీలో సీఐగా పనిచేస్తున్న కర్రి వెంకటేష్ సతీష్‌కుమార్‌ను పెందుర్తి సీఐగా నియిమించారు. విశాఖ రేంజి వీఆర్‌లో ఉన్న గేదెల బాలకృష్ణను పీఎంపాలెం సీఐగా బదిలీ చేశారు. సీసీఎస్–2విభాగ ఇన్స్పెక్టర్‌గా ఉన్న ఎన్ వేణుగోపాల రావును విశాఖ రేంజికి సరెండర్ చేశారు. విశాఖ రేంజి వీఆర్లో ఉన్న ఆర్.మల్లికార్జునరావును టాస్క్ ఫోర్స్ జోన్–1కు సీఐగా తీసుకువచ్చారు. అల్లూరి జిల్లా సోషల్ మీడియా సైబర్ సెల్‌లో ఉన్న బొడ్డేపల్లి సుధాకర్ ను భీమిలి సీఐగా బదిలీ చేశారు. అల్లూరి జిల్లా సీసీఎస్ ఇన్స్పెక్టర్ వెలగాడ శంకర నారాయణను సీసీఎస్–3 విభాగ సీఐగా బదిలి చేశారు. ఇంటెలిజెన్స్ విభాగ ఇన్స్పెక్టర్‌గా ఉన్న డీవీ రమణను ద్వారకా సీఐగా నియమించారు. జీఆర్పి ఇన్స్పెక్టర్‌గా ఉన్న కిల్లి వెంకటరావును సౌత్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బదిలీ చేశారు. ఇంటెలిజెన్స్‌లో ఉన్న ఇన్స్పెక్టర్ ఇనుకోటి కేశవరావును స్టీల్ ప్లాంట్ సీఐగా బదిలీ చేశారు స్టీల్ ప్లాంట్ సీఐగా ఉన్న వీరమళ్ల శ్రీనివాసరావును విశాఖ – మిగతా 6లో

## మూత బడిన చాపరాయి



దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో మూడు రోజులకు భారీ తుఫాన్ కారణంగా అధికారుల ఆదేశాల మేరకు ప్రముఖ పర్యాటక కేంద్రం చాప్రైజ్ జలపాతం వద్ద ప్రవేశము ఆదివారం నిలిపివేశారు. చాపరాయి వద్ద ప్రవేశం లేదని అంటున్నారు. గెడ్డ తగుముఖం పట్టిన తర్వాతే ప్రవేశం ఉంటుందని అధికారులు అంటున్నారు.

## పసుపు కొమ్ములతో అమ్మవారి అలంకరణ



అనకాపల్లి, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానంలో శ్రావణమాసం విశేష పర్వదినం నాలుగవ ఆదివారం సందర్భంగా బాలాలయంలో అమ్మవారికి పసుపు కొమ్ములతో ప్రత్యేకంగా అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ సహాయ కమిషనర్ బందారు ప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు అన్నవరం చప్టపై పోటెత్తిన వరద.. స్తభించిన రాకపోకలు



వి.ఆర్.పురం, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

గడిసిన మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అన్నవరం చప్ట పై వరద పోటెత్తింది. ఆదివారం మార్గంలో రాకపోకలు స్థభించాయి. వి.ఆర్.పురం, చింతూరు ఆర్. అండ్.బి ప్రధాన రహదారిలోని అన్నవరం- ఉమ్మడి వరం గ్రామాల మధ్య చప్ట పూర్తిగా నీట మునిగింది.అడవుల్లో కురిసిన అతి భారి వర్షాలకు పెద్ద, పెద్ద చెట్లు కొట్టుకొని వచ్చి చప్ట తూరల్లో ఇరుక్కొని పోయాయి. విషయం తెలుసుకున్న సర్పంచ్ పూనెం సరోజిని వెంటనే సంఘటన స్థలానికి జెసిబి రప్పించి, తూరల్లో ఇరుక్కొని పోయిన చెట్లను తొలగించారు. రహదారి మార్గం రాకపోకలకు సుఖాంతమయ్యింది. కార్యక్రమంలో ఎఎస్ఐ రాధాకృష్ణ, గ్రామ పంచాయతి కార్యాదర్శి శివప్రసాద్, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు కొర్రా రామలక్ష్మి



దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

దుంబ్రిగుడ మండలంలోని జాముగుడ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ కొర్రా రామలక్ష్మి ఆదివారం సందర్శించారు. మెనూ సక్రమంగా ఉందో లేదో పరిశీలించారు. ఆర్వో ప్లాంటు మరమ్మతులకు గురైనా పట్టించుకునే నాథుడు లేరని, సరిపడా మరుగుదొడ్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎస్టీ కమిషన్ సభ్యురాలు కొర్రా రామలక్ష్మి ముందు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం అరకులోయ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శించారు. చికిత్స పొందుతున్న విద్యార్థులను మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు.

## వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

గిరిజన గ్రామాల్లో ఏర్పాటు చేసుకుని వినాయక మండపాలకు పోలీస్ శాఖ అనుమతులు తప్పకుండా ఉండాలని దుంబ్రిగూడ ఎస్ఐ సంతోష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.పూర్తి సమాచారం కోసం ఆయనలో దరఖాస్తు చేసుకుని పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఆయన కోరారు.

## వాగులను దాటవద్దు. ఐ. టి.డి.ఏ పిఓ కె.సింహాచలం



రాజవొమ్మంగి సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

తీవ్రంగా కురుస్తున్న వర్షాలకు పొంగి ప్రవహిస్తున్న వాగులు ప్రజలు దాటవద్దని రంపచోడవరం ఐ. టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం సూచిస్తున్నారు. ఆదివారం రాజవొమ్మంగి మండలం ఎర్రంపాడు గ్రామం వద్ద పొంగి ప్రవహిస్తున్న వాగు ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు.. వాగు అవతల ఉన్న గ్రామాలు, వారికి అత్యవసర పరిస్థితుల్లో ప్రధాన కేంద్రానికి రావడానికి రహదారి సదుపాయాలపై తహసీల్దారు కె.వెంకటరమణ, ఎంపీడీఓ యాదగిరేశ్వరరావు లను అడిగి తెలుసుకొన్నారు. మండలంలో వాగు ప్రాంతాల్లో పోలీసులు పర్యవేక్షణ విధులను నిర్వహిస్తున్నట్లు సి.ఐ సన్యాసినాయుడు పి.ఓ కు తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దారు కె.వెంకటరమణ, ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దారు అల్లు సత్యనారాయణ, సి.ఐ సన్యాసినాయుడు, వి.ఆర్.ఓ భారతి, పంచాయితీ గ్రేడ్ 5 కార్యదర్శి బాలిరెడ్డి పాల్గొన్నారు. రాజవొమ్మంగి మండలంలో నెల్లిమెట్ల, ఎర్రంపాడు, శాంతినగర్, అప్పలరాజుపేట, జడ్డంగి, చేరుకుంపాలెం, పెదగర్రంగి, జి.కొత్తపల్లి గ్రామాలకు వద్ద వాగులు ప్రాంతాల వద్ద పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని సి.ఐ సన్యాసినాయుడు వెల్లడించారు. తీవ్రంగా కురుస్తున్న వర్షాలకు వాతంగి..ఓగిపాలెం మధ్య బి.టి రహదారి గండి పడింది. చేరుకుంపాలెం ..మర్రిపాలెం గ్రామాలమధ్య ఆర్.అండ్ బి.రహదారిపై వాగు పొంగి ప్రవహించడంతో ద్విచక్ర వాహనాల పై ప్రయాణం చేసే వారు ఇబ్బందులు పడ్డారు. వరద నీటి ముంపుకు చేరుకుంపాలెం అంగన్వాడీ కేంద్రం, జడ్డంగి గ్రామంలో 50 ఎకరాల్లో వరి పంట ముంపుకు గురికావడంతో ఏ. ఓ రమేష్ నాయుడు, సచివాలయ వ్యవసాయ సహాయకులు ప్రవీణ్ కుమార్ పరిశీలించారు..

## వినాయక విగ్రహ ఏర్పాట్లకు పోలీస్ శాఖ అనుమతి పొందాలి : ఎస్.ఐ వెంకయ్య



రాజవొమ్మంగి సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

వినాయక చవితి సంధర్భంగా విగ్రహాలు, మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతిని పొందాలని రాజవొమ్మంగి ఎస్.ఐ వెంకయ్య తెలియజేస్తున్నారు రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ పరిధిలో గలవారు వినాయక మండపాలకు తప్పనిసరిగా ఆన్ లైన్ దరఖాస్తులు చేసుకోని పోలీసు శాఖ అనుమతి పొందాలని సూచిస్తున్నారు.

## పలు సమస్యలపై వినతిపత్రాలు అందుకున్న హోంమంత్రి 'అనిత'



నక్కపల్లి, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున వచ్చిన ప్రజల నుంచి పలు సమస్యల పైన వినతి పత్రాలు రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత స్వీకరించారు. శనివారం క్యాంపు కార్యాలయానికి తరలివచ్చిన పలువురు నుంచి వివిధ సమస్యలతో వినతిపత్రం సేకరించారు.

## పింఛన్ల పంపిణీ



నక్కపల్లి, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

రాష్ట్రం ప్రతిష్టాత్మంగా ఒకరోజు ముందుగా పంపించే పెట్టిన పింఛన్ల కార్యక్రమం శనివారం రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి ల నాయకత్వంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ మేరకు ఉపమాకలో కొప్పిశెట్టి బుజ్జి, సర్పంచ్ ప్రగడ వీరబాబు, ఇలా చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామకృష్ణ, వైయస్సార్ సిపి నాయకులు సిద్ధ బత్తుల నూకతాత, జోగారావు కుమారుడు తదితరులు ఉన్నారు.

## ఘనంగా వన మహోత్సవ కార్యక్రమం



నక్కపల్లి, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

నక్కపల్లి పట్టణంలో శనివారం వనమహొత్సవ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. 'మొక్కలు నాటుదాం-హరితాంధ్ర కోసం అడుగులు వేద్దాం' అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు కోసూరి నాని బాబు ఆధ్వర్యంలో విజయవంతం నిర్వహించారు. స్థానిక అంగన్వాడి కేంద్రం ఆవరణలో ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని జనసేన కార్యకర్తలు నిర్వహించారు. ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున జనసేన నాయకులు బద్రి, కర్రి రవి, కోనేటి సురేంద్ర, శ్రీను ,రాజేష్, కొప్పిశెట్టి వాసు,ఈశ్వర్,,ఆయా ,స్కూల్ టీచర్లు . పాల్గొన్నారు.!

## పెద్ద తీనార్లలో పింఛన్ల పంపిణీ



నక్కపల్లి, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

మండలంలోని పెద్ద తీనార్ల గ్రామం లో శనివారం పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆ గ్రామ ఎంపీటీసీ మెరుగు నాగేశ్వరరావు జంపన రాజేశ్వరమ్మ( 101 )వయసు కలిగిన వృద్ధురాలికి ఇంటికి వెళ్లి పింఛన్ అందజేశారు. సీఎం చంద్రబాబు, నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హెూమ్ మినిస్టర్ అనిత లకు కృతజ్ఞతలు తెలిపారు. డిజిటల్ అసిస్టెంట్ రామలక్ష్మి నాయకులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు



వి.ఆర్.పురం, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించేందుకు, జనసేన పార్టీ నాయకులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఆదివారం మండల కేంద్రం వి.ఆర్.పురంలో జనసేన పార్టీ మండల కమిటీ ప్రత్యేక సమావేశ అయ్యారు. పార్టీ అధినేత జన్మదినోత్సవం సంధర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలను, పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,రూపొందించారు. కార్యక్రమంలో జనసేన మండల ప్రధాన కార్యాదర్శి బాగుల అంజనరావు,మండల నాయకులు పెట్ట నాగేంద్ర, కోట్ల రాజిరెడ్డి,పవన్,మణికంఠ,శ్రీరామ్,సాయి బాబు తదితరులు పాల్గొన్నారు

## పాయకరావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా "అప్పన్న"



నక్కపల్లి, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

పాయకరావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జి. అప్పన్న నియమతులయ్యారు ఇక్కడ ఇప్పటివరకు పనిచేసిన బి. అప్పలరాజు చోడవరం సర్కిల్ కు బదిలీ అయ్యారు. అప్పన్న ఎస్ రాయవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ప్రస్తుతం పని చేస్తున్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ట్రాఫిక్ ఎస్సైగా నక్కపల్లి ఎస్సైగా పనిచేసిన అనుభవాలు చివరగా ఎస్. రాయవరం సర్కిల్ సిఐగా పనిచేస్తూ పాయకరావుపేటకు సీఐగా నియమితులయ్యారు. రెండు రోజుల్లో బాధ్యతలు చేపట్టనున్నారు.

## మెరైన్ ఏస్పీగా బాధ్యతలు స్వీకరించిన రవి వర్మ



విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

మెరైన్ సూపెరెండెంట్ ఆఫ్ పోలీస్( ఎస్పీ ) గా పి.వి.ఆర్.ఎస్.ఎస్.ఎస్.ఎమ్.వి రవి వర్మ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. సిఐడి విభాగం అదనపు ఎస్.పిగా బాధ్యతలు నిర్వర్తించిన రవి వర్మ పదోన్నతి పొంది వీఎమ్మర్డియే కార్యాలయం ఆవరణలో ఉన్న మెరైన్ కార్యాలయంలో ఎస్.పి (మెరైన్) గా బాధ్యతలు స్వీకరించారు.

## మత్స్యగెడ్డ పరివాహక ప్రజలకు తక్షణమే స్టీమర్ బోట్లు మంజూరు చేయాలి



ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం సుజన కోట పంచాయితీ పరిధిలో గల మత్స్య గెడ్డ పరివాహక ప్రాంతాల్లో నాటు పడవల సహాయంతో గడ్డ దాటుతున్న గిరిజన ప్రజలకు తక్షణమే స్టీమర్ బోట్లు అందించాలని , అదేవిధంగా తాత్కాలిక ఐరన్ బ్రిడ్జిని నిర్మించాలని సుజన కోట పంచాయతీ సర్పంచ్ వెంగడ. రమేష్ ప్రభుత్వాన్ని, ప్రజా ప్రతినిధులను, అధికారులను కోరారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మత్స్య గెడ్డ పరివాహక ప్రాంతంలో సుమారుగా 20 కి పైగా గ్రామాల్లో గిరిజనులు జవన, ఇతర అవసరాలకు నాటుపడవలపైనే ప్రయాణిస్తారని, దానివల్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయని వారి ప్రయాణ సౌకర్యార్థం స్టీమర్ బోటులను తక్షణమే అందించి రవాణా సదుపాయం కలిగే విధంగా చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను ప్రజాప్రతిథులను సర్పంచ్ రమేష్ కోరారు. అనంతరం పంచాయతీ నిధులతో బోటు నడిపేందుకు అవసరమైన 150 మీటర్ల ప్లాస్టిక్ తాడును కొని బోటు నిర్వాహకులకు ఆయన అందజేశారు.

## ఏజెన్సీ వాసులు అప్రమత్తంగా ఉండాలి... ఎమ్మెల్యే శిరీష దేవి



రంపచోడవరం సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

ఏజెన్సీలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు కాలవలు పొంగి ప్రవహిస్తున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే శిరీష దేవి తెలిపారు. ఏజెన్సీలో కాలువలన్నీ ఉధృతంగా ప్రవహిస్తున్నాయని అత్యవసరమైతే తప్ప నదులు కాలవలు దాటవద్దని తెలిపారు. ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్న వెంటనే దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందాలని తెలిపారు.

## బొడ్డపాలెంలో మెగా రక్తదాన శిబిరం



ఆనందపురం, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఆనందపురం మండలం వెల్లంకి పంచాయతీ బోడ్డపాలెం గ్రామంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. పార్టీ మండల ఉపాధ్యక్షుడు బాలు, సర్దార్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 40 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన భీమిలి పార్టీ ఇన్ చార్జి పంచకర్ల సందీప్ మాట్లాడుతూ రక్తదానం చేసిన దాతలను అభినందించారు. వారికి మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాఖరి శీను బాబు, మండల పార్టీ ప్రెసిడెంట్ తమ్మిన అప్పలరాజు, వైస్ ప్రెసిడెంట్ బాలు, అక్రమాని దివాకర్, మాస్టర్ రాజు, టి రమణ, వినోద్ ,రమేష్, ఎస్. రాంబాబు, రాజేష్ ,సాయి, కళ్యాణ్ ,గంగరాజు, శేఖర్, కేశవ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రేడ్5 సెక్రటర్లను ఏజెన్సీలోనే కొనసాగించాలి

**మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ కి వినతి:**



పాడేరు, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరులో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో గ్రేడ్ 5 సెక్రిటర్లు సమస్యలు పరిష్కారం చేయాలని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రేడ్ 5 సెక్రటర్లును గిరిజన ప్రాంతంలోనే కొనసాగించాలని గ్రేడ్ 5 సెక్రటేర్లకు ప్రమోషన్ ఇవ్వడం వల్ల గ్రేడ్ 4 సెక్రీటర్లు అవుతారని ట్రాన్సఫర్స్ వల్ల మైదాన ప్రాంతానికివెళ్ళిపోతే కుటుంబాలు ఇబ్బందులకు గురవుతారని గిరిజన ప్రాంతంలోనే మమ్మల్ని కొనసాగించేలా చూడాలని కిడారిను గ్రేడ్ 5 సెక్రటర్లు కోరారు. ఆయన స్పందిస్తూ ప్రభుత్వం తో మాట్లాడి న్యాయం జరిగేటట్లు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## నేడు అన్ని విద్యాసంస్థలకు సెలవు : జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

పాడేరు, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ఈ నెల 2వ తేది సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలలకు, ప్రభుత్వ శెలవు దినముగా ప్రకటిస్తున్నట్లు తెలియజేశారు. ప్రైవేట్ పాఠశాలలు కూడా విధిగా సెలవు ఇవ్వాలని, ఎటువంటి తరగతులు నిర్వహించరాదని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు సెలవును గమనించి పిల్లలను పాఠశాలకు పంపించరాదని సూచించారు. ఎట్టి పరిస్థితులలోనూ పిల్లలు వాగులు గడ్డలు దాటరాదని కలెక్టర్ సూచించారు.

## అరకు రోడ్లపై తిరిగే పశువులను వేలం వేస్తాం

**పెదలబుడు సర్పంచ్ - పెట్టెలి దాసుబాబు**



అరకులోయ, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

పర్యాట కేంద్రం అరకులోయ ప్రధాన రహదారిలో విచ్చలవిడిగా తిరుగుతున్న పశువులను వేలం వేస్తానని పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు అన్నారు. ఆదివారం విలేకరితో ఆయన మాట్లాడుతూ పర్యాటకంగా ప్రపంచ స్థాయిలో ఆకర్షిస్తున్న అరకు మరింత సుందరంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో అరకు మెయిన్ రోడ్డు మధ్యలో ఇటీవల మొక్కలు నాటడం జరిగిందన్నారు. అయితే వీటిని పశువులు తినేస్తున్నాయన్న విషయాన్ని వాటి యజమానులకు తెలియజేసినా పట్టించుకోలేదని అన్నారు. ఇక నుంచి అరకు మెయిన్ రోడ్డు పై పశువులు తిరిగితే వాటిని పంచాయతీ అధికారుల స్వయంగా బంధించి, వేలం వేస్తారని తెలిపారు. అరకు అందాలను కాపాడాల్సిన బాధ్యత అందరి పైన ఉంటుందని అందుకోసమే అనేక మార్లు అరకు మెయిన్ రోడ్డుపై తిరిగే ఆవుల యజమానుకు వాటిని విడిచి పెట్టకుండా ఉండాలని అనేకమార్లు తెలియజేయడం జరిగిందన్నారు. పశువుల వల్ల వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇకనైనా పశువుల యజమానులు జాగ్రత్త పడి పశువులను వ్యక్తిగతంగా సంరక్షించుకోవాలని, లేని యెడల వాటిని వేలం వేస్తామని తెలిపారు.

## మండలంలో 95.13 శాతం పింఛన్లు పంపిణీ





రాజవొమ్మంగి సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో గల 6,413 మంది పింఛనుదారులకు 6,101 మందికి పింఛను సొమ్ములను ఆదివారం సాయంత్రం అరుగంటల వరకూ పంపిణీ చేసి 95.13 శాతం జరిగిందని ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. 6,101 మందికి రూ.2,49,35,500 పింఛను సొమ్ములను అందించి 95..11 శాతం నమోదు పూర్తి అయ్యిందని ఎంపీడీఓ యాదగిరేశ్వరరావు వివరించారు.

## తుఫాను వర్షాలతో జరజాగ్రత్త సుమీ...!..

### కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్



కొయ్యూరు, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

తుఫాను ప్రభావంతో గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనూహ్య సంఘటనలు జరిగే ప్రమాదం ఉందని, ప్రజలు జాగ్రత్త వహించాలని ఎంపీపీ బడుగు రమేష్ బాబు సూచించారు. కురుస్తున్న వర్షాలకు కొండవాగులు పొంగి ప్రవహించడంతోపాటు, కొన్ని గ్రామాలలో చెట్ల కూలిపోవడం, విద్యుత్ స్తంభాలు విరిగిపడడం వంటి ప్రమాదాలు సంభవించవచ్చునని, వీటిని ప్రజలు ముందుగా గుర్తించి అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసర పనులు తప్పా, మిగతా పనులు వాయిదాలు వేసుకోవడం మంచిదన్నారు. చిన్నపిల్లలను, వృద్ధులను బయటికి పంపించకుండా ఉండడం మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

## పార్సిల్ కవర్‌పై పవన్ కళ్యాణ్ చిత్రం..



నక్కపల్లి, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి. పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఆయన రూపాన్ని పార్సిల్ అట్టమీద ధర్మాకోల్ సీట్ మీద మండలంలోని చిన్నదొడ్డిగల్లు గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు దార్ల రవి రూపాన్ని చెక్కడం జరిగింది. ఇది తయారు చేసేందుకు రెండు గంటల సమయం పట్టిందని రవి తెలిపారు. ఈ రూపాన్ని చూసిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు రవిని అభినందించారు.

## జరగబోవు నష్టాలను ముందే గుర్తించండి: జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



పాడేరు, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

భారీ వర్షాలు వలన ప్రమాదం సంభవించిన తర్వాత నివేదికలు తయారు చేసే కంటే జరగబోవు ప్రమాదాలను నష్టాలను ముందే గుర్తించాలని అల్లూరి జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ సూచించారు. వివిధ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జరగబోవు ప్రమాదాలను నష్టాలను ముందే గుర్తించాలని అందుకు తగ్గ ఏర్పాట్లలో భాగంగా అందిన సమాచారాన్ని గ్రామస్థాయికి కన్వర్ట్ చేసి సంబంధిత గ్రామాలలో విస్తృత ప్రచారం గా ఉంచాలన్నారు. పాడైన కల్వర్టులు, లోలెవెల్ కల్వర్టులు, కాజ్ వేలు, మట్టి నిర్మాణాలు, కచ్చా గృహాలు, పాడైపోయిన ప్రభుత్వ ప్రైవేటు భవనాలు, పాఠశాలలు, అంగన్వాడీలను గుర్తించి ప్రొఫార్మ సిద్ధం చేయడం ద్వారా ఒక డాక్యుమెంటేషన్ తయారవుతుందని, దాని ప్రకారం భవిష్యత్తులో ఎటువంటి నష్టాలు జరగకుండా చేపట్టవచ్చని కలెక్టర్ సూచించారు. మండలం, సచివాలయం, హాబిటేషన్, నిర్మాణ శైలి, నిర్మాణ వయసు, ప్రస్తుత స్థితి, సురక్షితమా కాదా మొదలగు అంశాలతో ప్రొఫార్మాలను సచివాలయ సిబ్బంది ద్వారా సేకరించి డాక్యుమెంటేషన్ చేయాలని ఆదేశించారు. కల్వర్టు కూలిపోతే ఏ ఏ గ్రామాలకు నష్టం వాటిల్లుతుంది, ఎంతమంది ప్రజలు సమస్యను ఎదుర్కొంటారు, అటువంటి పరిస్థితుల్లో వారిని ఎక్కడ సురక్షిత ప్రాంతాలకు చేర్చాలి లాంటి వివరాలు పొందుపరచాలన్నారు. తద్వారా ఆయా ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి నష్ట నివారణకు చర్యలు తీసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.

## సమాచారం వచ్చింది.. రాకపోకలు నిలిపింది..!

### సెల్ టవర్ల నిర్మాణాలతో అస్తవ్యస్తమైన గరిమండ రోడ్డు



కొయ్యూరు, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

కొండనాలుకకు మందేస్తే, ఉన్న నాలుక ఊడినట్టు అయింది ఆ గ్రామాల పరిస్థితి. మండలంలోని అతి మారుమూల బూదరాళ్ల పంచాయతీలోని పలు గ్రామాలకు ఇంతవరకు సరైన రోడ్డు సదుపాయమే లేదు. అయితే ఐదారేళ్ళ నుండే ఈ గ్రామాలకు రోడ్డు నిర్మాణాలు సాగుతున్నాయి. కాలినడకన వెళ్లే ఈ గ్రామాలను, ఇప్పుడు ద్విచక్ర వాహనాలతో చేరుకోగలుగుతున్నాం. అయితే ఇటీవల ఈ గ్రామాలలో బిఎస్ఎన్ఎల్, ఎయిర్టెల్, జియో సెల్ టవర్ల నిర్మాణం కూడా చురుగ్గా సాగుతుండడంతో ఈ గ్రామాల గిరిజనులు ఎంతో సంతోషించారు. టవర్ల నిర్మాణానికి అవసరమైన కేబుల్ కోసం కొత్తగా నిర్మాణమైన, నిర్మితమవుతున్న రోడ్ల వెంబడి గోతులు తీసి, వాటిని పూడ్చకపోవడంతో ఈ రోడ్లన్నీ అస్తవ్యస్తంగా తయారయ్యాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు బురదమయం అవడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రధానంగా గరిమండ గ్రామం నుండి అటు పెదవలస ఇటు కొయ్యూరు లకు ఎక్కువగా సాగే రాకపోకలు గరిమండ రోడ్డు పూర్తిగా బురదమయం అవడంతో నిలిచిపోయాయి. ఉన్నతాధికారులు స్పందించి తమకు రహదారి సౌకర్యం కల్పించాలని గరిమండ గిరిజనులు కొర్ర రమణ బాబు, కె.తిరుపతి,బి.సతీష్ తదితరులు ప్రాధేయ పడుతున్నారు.

## ఏడు మండలాల ప్రధాన రహదారి పై పొంగి ప్రవహించిన వాగు.

రాజవొమ్మంగి సెప్టెంబర్, 01, ప్రభాతవార్త



ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వర్షాలు వల్ల మండలం నుండి ఏడు మండలాలను వెళ్లే ఆర్.అండ్ బి ప్రధాన రహదారిపై వాగు పొంగి ప్రవహించడంతో రాకపోకలకు ఇబ్బంది పడ్డారు. జడ్డంగి ఏఎస్ఐ సురేష్ పర్యవేక్షణలో హెడ్ కానిస్టేబుల్. శాస్త్రి, అగ్రికల్చర్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, పోలీసులు విధులను. నిర్వహించారు. చేరుకుంపాలెం అంగన్వాడీ కేంద్రం, ప్రక్కన ఇల్లు ముంపుకు గురికావడం జరిగింది.ఈప్రాంతాన్ని సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, ఎంపీటీసీ మీనవల్లి సుబ్బారావు, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, జెట్టి మధు పరిశీలించారు. జడ్డంగిలో 50 ఎకరాల వరి పొలం వరదనీటిలో ముంపుకు గురికావడంతో ఈప్రాంతాన్ని ఏ. ఓ రమేష్ నాయుడు, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ లు పరిశీలించారు. వాతంగి.. ఓగిపాలెం గ్రామాల మధ్య బి.టి.రహదారి ప్రక్కన గండి పడింది. వాగులు వద్ద జడ్డంగి, రాజవొమ్మంగి పోలీసులు విధులను నిర్వహిస్తున్నట్లు రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ సన్యాసినాయుడు తెలిపారు.

### గోదావరి పరివాహక ముంపు మండలాల

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి**



వి.ఆర్.పురం, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలవరం ప్రాజక్ట్ ముంపు మండలాల ప్రజలు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, స్దానిక ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, మఠం భాస్కర్ లు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, మఠం భాస్కర్ లు స్దానిక తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులకు ఛారువాణి ద్వారా పలకరించి, వరద పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శబరి, గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న వి.ఆర్.పురం,కూనవరం, చింతూరు,ఎటపాక నాలుగు మండలాల అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి, అప్రమత్తంగా ఉండాలంటూ పలు సూచనలు చేశారు.టోల్ ఫ్రీ నెంబర్లు అందుబాటులో ఉన్నాయని ఆమె ప్రజలకు సూచించారు.

## జామిగూడ పాఠశాలలో జరిగిన కల్తీ హారం ఘటనపై విచారించి చర్యలు చేపట్టాలి



అరకులోయ, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

అరకులోయ నియోజకవర్గం డుంబ్రిగూడ మండలం జామిగూడ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న ఆదివాసి విద్యార్థులు 79 మంది కల్తీ హారం తిని అస్వస్థతకు గురైన ఘటనపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఏఎస్ఆర్ జిల్లా కన్వీనర్ రామారావు దొర డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ వసతి గృహాలలో ఐదు వందలకు పైగా విద్యార్థులుంటే నలుగురుకు మించి వంట పని వారు లేరని, అలాంటప్పుడు నాణ్యమైన ఆహారం వండి పెట్టడం ఎలా సాధ్యమవుతుందని రామారావు దొర అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణమే స్పందించకపోతే దళవారీగా ఆందోళనకు దిగవలసి ఉంటుందని రామారావు దొర హెచ్చరించారు.

## మాచ్ ఖండ్ జలవిద్యుత్ కేంద్రంలో వినియోగంలోకి వచ్చిన 1వ నెంబర్ జనరేటర్

### 1,3,4,6 నెంబర్ల జనరేటర్ల సహాయంతో 80 మెగావాట్లకు చేరిన విద్యుత్ ఉత్పత్తి







ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

ఆంధ్ర ఒడిశా రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మాచ్ ఖండ్ జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి గణనీయంగా మెరుగుపడుతుంది. వర్షాభావ పరిస్థితులు, జల విద్యుత్ కేంద్రంలో జనరేటర్లు పురాతనమైనవి కావడంతో తరచూ మరమ్మత్తులకు గురవుతూ పూర్తిస్థాయి విద్యుత్ ఉత్పత్తికి అనేక ఆటంకాలు ఏర్పడుతూ వస్తున్నాయి. ఈ విషయంపై ఇరు రాష్ట్రాల విద్యుత్ అధికారులు ప్రభుత్వాలు స్పందించి జనరేటర్ల మరమ్మతుకు చర్యలు చేపట్టడం ప్రారంభించారు ఇందులో భాగంగా గతంలో మరమ్మతులకు గురైన జనరేటర్ లను మరమ్మత్తులు చేసి విద్యుత్ ఉత్పత్తిని కాస్త మెరుగుపరిచారు. అయితే ఈ ఏడాది మే నెల 19 వ తేదీన పలు సాంకేతిక కారణాలతో 1 వ నెంబర్ జనరేటర్ విద్యుత్ ఉత్పత్తిని చేయలేకపోయింది. జనరేటర్ కు సంబంధించి ఎం బి.ఎంలో సాంకేతిక లోపం తలెత్తడంతో ప్రాజెక్ట్ అధికారులు విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు. గత రెండు రోజులుగా ప్రాజెక్టు ఇంజనీర్లు మరియు సిబ్బంది మరమత్తు పనులను ప్రారంభించి ఎట్టకేలకు శ్రమించి శనివారం మధ్యాహ్నం 11.30 నిమిషాలకు 1 వ నెంబర్ జనరేటర్ ను వినియోగంలోకి తీసుకొచ్చి విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించారు. దీంతో 1, 3, 4, 6 నెంబర్ల జనరేటర్ల సహాయంతో 80 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. ఆరు జనరేటర్ల సహాయంతో 120 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతూ ఉండేది. శనివారానికి 1, 3 , 4, 6, నెంబర్ల జనరేటర్ల సహాయంతో 80 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది.ప్రస్తుతం 2,5 నెంబర్ల జనరేటర్లు మరమ్మతులకు గురై ఉన్నాయి. వీటిని సైతం వినియోగంలోకి తెచ్చేందుకు మాచ్ ఖండ్ ప్రాజెక్ట్ అధికారులు చర్యలు మొదలుపెట్టారు. త్వరలోనే 2,5 నెంబర్ల జనరేటర్ల మరమ్మతులు పూర్తిచేసి పూర్తిస్థాయిలో 120 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ప్రాజెక్టు అధికారులు సిద్ధమయ్యారు.మాచ్ ఖండ్ జలవిద్యుత్ కేంద్రానికి నీ అందించే జోలాపుట్టు, డుడుమ జలాశయాలకు భారీగా వరద నీరు వచ్చి చేరడంతో రెండు జలాశయాలు జలకళను సంతరించుకుంటున్నాయి. జోలాపుట్టు జలాశయం నీటి సామర్థ్యం 2750 అడుగులు కాగా శనివారం నాటికి 2545.30 అడుగులుగా నమోదయింది. అదేవిధంగా డుడుమ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 2590 అడుగులు కాగా శనివారం నాటికి 2581.90 అడుగులుగా నమోదయింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు 481.58 క్యూసెక్కుల నీరు జోలాపుట్టు జలాశయం లోకి వచ్చి చేరుతోంది.

## 117 జీవోను రద్దు చేసి, ఉపాధ్యాయులకు పూర్వ పద్ధతిలో ఉపాధ్యాయులు కొనసాగేలా చర్యలు తీసుకోవాలి

పాడేరు, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఎ పీ టి ఎఫ్ అల్లూరి జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు రావుల జగన్మోహన్ అధ్యక్షన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఏ.పీ.టీ.ఎఫ్. ఉపాధ్యక్షులు కె. అశోక్ కుమార్ , రాష్ట్ర పూర్వ కార్యదర్శి వెంకటపతి రాజు , పూర్వ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ హాజరయ్యారు. అశోక్ కుమార్ మాట్లాడుతూ జి.పి.ఎస్, యు.పి.ఎస్, సి.పి.ఎస్. కాకుండా ఓ. పి. ఎస్. అమలు చేయాలని డిమాండ్ చేసారు. 117 జీవో ను రద్దు చేసి, ఉపాధ్యాయులకు పూర్వ పద్ధతిలో ఉపాధ్యాయులు కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర ధనర్జయ్, ఉపాధ్యక్షులు ఏ. శ్యాం సుందరం , గౌరవ అధ్యక్షులు స్వామి , ఉపాధ్యక్షులు డి. సన్యాసిరావు , జిల్లా కార్యదర్శులు బట్టి చిన్నారావు , కె.శశి కుమార్ , వి .రామారావు , ఎస్. శాంతి కుమారి , బి. గంగరాజు , మురళి , అనంతగిరి మండల అధ్యక్షులు, మంజునాథ్ , ప్రధాన కార్యదర్శి అద్దు అరకు వేలి మండల అధ్యక్షులు ఈశ్వరరావు , దుంబ్రిగూడ మండల అధ్యక్షుడు బొబ్బిలి , హుకుంపేట మండల అధ్యక్షులు మొస్య సత్య రావు , ప్రధాన కార్యదర్శి జి. కన్న రావు , గౌరవ అధ్యక్షులు మోదకొండ కార్యవర్గ సభ్యులు బి.మత్య రాజు.ఎస్. ప్రభాకర్ రావు , రమ్య ప్రియ , పార్వతమ్మ , రత్న కుమారి , పాడేరు మండల అధ్యక్షులుపోతురాజు, ప్రధాన కార్యదర్శి భైరవ మూర్తి , శ్రీ బాబూరావు , సుశీల , జి. మధుగుల మండల అధ్యక్షుడు రంజిత్ , ప్రధాన కార్యదర్శి ఏ . రామచంద్రుడు , చింతపల్లి మండల అధ్యక్షులు చందర్ రావు ప్రధాన కార్యదర్శి మహేష్ , జి కె వీధి మండల అధ్యక్షులు పెద్దబ్బాయి , ప్రధాన కార్యదర్శి ధార బాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాడేరు అంబేడ్కర్ జంక్షన్ వద్ద ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.

## ఇంటింటికి చేరని 'పెన్షన్'.. ఎదురెళ్ళమంటున్న 'టెన్షన్'..!

### కొందరి పనితీరు అభినందనీయం.. మరికొందరి తీరు అభ్యంతరకరం



కొయ్యూరు, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

కొన్ని గ్రామాల్లో ఇంటింటికి పెన్షన్ చేరకపోవడంతో, లబ్ధిదారులు టెన్షన్ తో సచివాలయాలకు పరుగులు తీస్తున్నట్లు తెలుస్తోంది. ఇంటింటికి పెన్షన్ చేరాలన్న ప్రభుత్వ లక్ష్యం కొన్ని అనివార్య కారణాలవల్ల నెరవేరనట్లు కనిపిస్తోంది. మండలంలో మొత్తం 7,645 మంది పెన్షన్ దారులు ఉన్నారు. గత ప్రభుత్వంలో వాలంటీర్లు ఉండడం వలన నేరుగా ఇంటింటికి పెన్షన్ అందేది. అయితే ఇప్పుడు సచివాలయ సిబ్బందికి ప్రస్తుత ప్రభుత్వం ఈ బాధ్యతను అప్పగించింది. దీనితో కొంతమంది సచివాలయ సిబ్బంది టెన్షన్ గా ఇంటింటికి వెళ్లి మరీ పెన్షన్ అందిస్తుండగా, మరికొన్ని సచివాలయాల పరిధిలో పెన్షన్ పంపిణీకి సరిపడా సిబ్బంది లేకనో, మరొక కారణమో తెలియదు గాని కొన్ని గ్రామాల్లో పెన్షన్ దారులు ఇంటికి సచివాలయ సిబ్బంది వెళ్లకపోవడంతో లబ్ధిదారులు ఆందోళనకు గురవుతూ, సచివాలయాలకు పరుగులు తీస్తున్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వంలోనే నయమని, తమ చెంతకు వాలంటీర్ల ద్వారా పెన్షన్ అందేదని, ఇప్పుడు కొంతమంది సిబ్బంది తీరుతో తాము పెన్షన్ కోసం ఎదురుచూడాల్సి వస్తుందని, తప్పక ఎదురు వెళ్లాల్సి వస్తోందని లబ్ధిదారులు వాపోతున్నారు. మరి ఈ పెన్షన్ పంపిణీ విధానాల్లో ప్రభుత్వం మార్పు తీసుకువస్తుందో, లేదో ఎదురుచూడాల్సిందే.

## ఉద్యోగ విరమణ చెందిన కమాటీకి సన్మానం

రాజవొమ్మంగి సెప్టెంబర్, 01, ప్రభాతవార్త



సింగంపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో కమాటీగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన కోను సోమాలమ్మను సన్మాన కార్యక్రమం హెచ్. ఎం సుబ్రమణ్యేశ్వరి అధ్యక్షతన జరిగింది. కోను సోమాలమ్మను ఉపాధ్యాయులు సన్మానించారు. ఈకార్యక్రమంలో హెచ్.ఎం సుబ్రమణ్యేశ్వరి, శాంతిపాప, లక్ష్మీ బాయి, ప్రవంతి, సత్యవతి, గౌతమీ దేవి, రాజ్యలక్ష్మి, వరలక్ష్మి, ఫ్లారెన్స్ మణి, రాణి విక్టోరియా, భవాని, కె.వరలక్ష్మి, యం. సూర్య భాస్కర్ రావు, నూకరాజు, పి.కుమారి, కె.లక్ష్మి, ఏ. లక్ష్మి, ఏ. లోవరాజు , విద్యార్థులు పాల్గొన్నారు.

# తీరు మారదా ..!

### వీఎమ్మార్డీయే లో కలెక్షన్ కింగ్ - అక్రమంగా పార్కుల్లో డబ్బులు వసూలు .. !

### పట్టించుకోని ఉన్నతాధికారులు - ఆరోపణలు నిజమని తెలిసిన శాఖాపరమైన చర్యలేవి.. ?

విశాఖపట్నం,సెప్టెంబర్, 01, ప్రభాతవార్త



వీఎంఆర్డీఏ పనిచేసే కొందరు ఉద్యోగులు అవినీతి బాట పట్టారు.. నెలా నెలా జీతాలు తీసుకొంటున్నా అక్రమార్జనకు అలవాటు పడి అడ్డదారులు తొక్కుతున్నారు.. ఏదో విధంగా అవకాశం ఉన్న చోట్ల ముడుపులు తీసుకొంటూ జేబులు నింపుకొంటున్నారు.. ఇంత జరుగుతున్నా వీఎమ్మార్డీయే ఉన్నతాధికారులు చోద్యం చూడడంతో అవినీతి రేటు పెరిపోతుంది .. వీఎమ్మార్డీయే పరిదిలో పనిచేసే ఓ ఆర్,ఐ వ్యవహారమే ఇందుకు ఉందాహరణగా నిలుస్తుంది .. అక్రమంగా పార్కుల్లో డబ్బులు వసూలు చేస్తున్నాడని సదరు ఆర్.ఐ వ్యవహారం సంభందిత అధికారులకు తెలిసినా ఎందుకు చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..కారుణ్య నియామాకం ద్వారా ఉద్యోగం పొందిన సదరు ఆర్.ఐ తన తండ్రి పేరును పూర్తీగా చెడగొడుతూ వీఎంఆర్డీఏ పార్కుల్లో దందాకు తెర లేపినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.. .కంచె చేను మేస్తున్న విధంగా వీఎంఆర్డీఏకు సకాలంలో రావాల్సిన అద్దెలు చెల్లించకుండా వుండేందుకు సదరు దుకాణ దారుని నుండి నెలవారి తీసుకుంటున్నారనే ఆరోపణలు చాలా బలంగా వినిపిస్తున్నాయి. వచ్చే నెల 13 వ తేదిన వేయాల్సిన టెండర్లలో కైలాసగిరిపై వున్నా హెూటల్ పాత అద్దే ఈ కోవకు చెందిందే కావడం విశేషం...సుమారు రెండు సంవత్సరాల చెల్లించకుండా వున్నందుకు సదరు ఆర్.ఐ నెలవారి తీసుకున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు అదే కోవలోకి మరో బినామి హెూటల్ తయారైందని విమర్శలు లేకపోలేదు ...ఈ హెూటల్ ప్రస్తుతం నడుస్తున్నప్పటికి సంవత్సరం నుండి అద్దె చెల్లించకుండా సదరు ఆర్.ఐ ని ప్రసన్నం చేసుకొని వీఎంఆర్డీఏకు పంగనామం పెడుతున్నట్టు తెలుస్తోంది. దాదాపు రూ. 4 లక్షలు చెల్లించకుండా అడిగితే ఇటీవలే వదిలేసిన మేఘన రెస్టారెంట్ లా వదిలేద్దామని సాయిరాం హెూటల్ బినామి సదరు ఆర్.ఐకి చెపుతున్నట్టు వినికిడి. ఒకవేళ సదరు బాధ్యత కలిగిన ఉద్యోగి ఆర్.ఐ సంవత్సరం వరకు అద్దె చెల్లించకపోతే ఏం చేస్తున్నట్టు? ఈ విధంగా అద్దె చెల్లించకుండా రెండు సంవత్సరాలు గడిపేసి అద్దె చెల్లించకుండా వీఎంఆర్డీఏకు లక్షల్లో ఆర్.ఐ అండదండలతో పంగనామం పెడుతున్నాడనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అనుమతుల్లేని వ్యాపారాలు కూడా సదరు ఆర్.ఐ అండదండలతో యెధేచ్చగా చేసుకోవచ్చని దుకాణదారులు కోడై కూస్తున్నారు...తీసుకుంటున్న జీతం వీఎంఆర్డీఏ నుండి అటువంటి సంస్థకు ఈ విధంగా పంగనామాలు పెట్టడం ఎంతవరకు సమాంజసం అంటూ పలువురు చర్చికుంటున్నారు. అతిగా ఆధాయం సమకూర్చే కైలాసగిరి లాంటి పార్కులో ఇటువంటి ఉద్యోగిని కొనసాగించడం కన్నా వేరే విబాగానికి తరలించి అధికారులపై వస్తున్న అవినీతి ఆరోపణలను తొలగించుకోవాలని, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సదరు అధికారి బారిన పడిన బాధితులతో పాటుగా స్థానిక వ్యాపారస్తులు కోరుకొంటున్నారు

## వనం-మనం స్పూర్తితో పచ్చదనం అభివృద్ధికి రోడ్డు విభాగిని దత్తత స్పూర్తిదాయకం

### -పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు



విశాఖపట్నం,సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

విశాఖ నగర పర్యావరణ పరిరక్షణ దిశగా పచ్చదనాన్ని పెంపొందించేందుకు వనం- మనం కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ సోషల్ మీడియా యువజన సంఘం " టీమ్ రాజకీయం" పేరున చేపట్టిన సామాజిక బాధ్యత అభినందనీయమని, పలువురికి స్ఫూర్తిదాయకమని విశాఖపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు పేర్కొన్నారు. ఆదివారం ఆయన సింధియా జంక్షన్ నుండి ఐ.ఎన్.ఎచ్.ఎస్. కళ్యాణి హాస్పిటల్ వరకు రోడ్డు విభాగినిని పచ్చదనంతో పెంపొందించేందుకు దత్తత తీసుకున్న "టీమ్ రాజకీయం" చేపట్టిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర తో కలిసి మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "వన మహెూత్సవం" కార్యక్రమానికి ముందుకు వచ్చి సామాజిక బాధ్యతతో సింధియా జంక్షన్ నుండి ఐఎన్ఎచ్ఎస్ కళ్యాణి హాస్పిటల్ జంక్షన్ వరకు రోడ్డు విభాగిని లో 1400 మొక్కలను నాటి మూడు సంవత్సరముల కాలం వరకు నిర్వహించేందుకు జీవీఎంసీ నుండి దత్తత ను చేపట్టిన జనసేన పార్టీ సోషల్ మీడియా యువజన సంఘం "టీమ్ రాజకీయం" నిర్వాహకులు ఇంద్రజిత్ సింగ్ సర్దార్ ,కిరణ్ కుమార్ దేవరాజ ,మంతా శరన్ భరద్వాజ్ , బేరి దుర్గారావు లను అభినందిస్తూ ,రోడ్డు విభాగిణిలో శాసనసభ్యులు మొక్కను నాటి కార్యక్రమాన్ని శాసనసభ్యులు ప్రారంభించారు, ఈ రోడ్డు విభాగిని దత్తతకు అధికారికంగా అంగీకరించిన జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్ కు శాసనసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. జీవీఎంసీ నుండి పూర్తి సహకారాన్ని అందించిన జీవీఎంసీ జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ భీశెట్టి వసంత లక్ష్మి ను శాసనసభ్యులు అభినందించి ప్రశంసించారు. విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు నగరంలో పచ్చదనాన్ని పెంపొందించడం చాలా అవసరమని , విశాఖ నగరంలో పచ్చదనాన్ని పెంపొందించి నిర్వహించేందుకు ముందుకు వచ్చిన వారికి జీవీఎంసి నుండి దత్తతకు సహాయ సహకారాలు అందించాలని జీవీఎంసీ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం.దామోదర రావుకు శాసనసభ్యులు తెలిపారు. అనంతరం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్, జీవీఎంసీ జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ భీశెట్టి వసంత లక్ష్మి , 63వ వార్డు కార్పొరేటర్ గల్లా పోలిపిల్లి , జనసేన పార్టీ సోషల్ మీడియా యువజన సంఘం "టీమ్ రాజకీయం" నిర్వాహకులు, జీవీఎంసీ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఆర్టికల్చర్ ఎం దామోదర్ రావు కలసి రోడ్డు విభాగిణి లో 1400 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు, టీం రాజకీయం సోషల్ మీడియా సభ్యులు జీవీఎంసీ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం.దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తేగాడ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నిర్లక్ష్యపు ధోరణి

### పిల్లల సొమ్ము 70 వేలు స్వాహ వేసినట్టు ఆరోపణలు.

### పిల్లలకు ప్రభుత్వం తిరిగి ఇచ్చినా. విద్యార్థులకు తిరిగి ఇవ్వని వైనం.

### దీనిపై విద్యాశాఖ అధికారులు నిజా నిజాలు తేల్చాలని విద్యార్థులు తల్లిదండ్రులు డిమాండ్

కసింకోట సెప్టెంబర్, 01, ప్రభాతవార్త





మండలంలోని తేగాడ ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ ధోరణి అంతా నా ఇష్టం నాకు ఎదురేలేదు అన్నట్లు వ్యవహార శైలి పై విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల పరిధిలోని గ్రామాల ప్రజలు కు తీవ్ర నిరాశ కలిగిస్తుంది. దీని ఫలితంగా పాఠశాలలోని విద్యా నాణ్యత లోపించిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తోటి ఉపాధ్యాయులతో, నాన్ టీచింగ్ స్టాఫ్ తో తరచూ గొడవలు పడి వారితో సఖ్యతగా ఉండదట. నేను చెప్పిందే వేదం అన్నట్లు వ్యవహరిస్తుందట. ప్రిన్సిపల్ గా ఉండి కూడా పాఠశాల మరియు వసతి గృహం యొక్క వసతుల గురించి గానీ బాగోగుల గురించి గానీ అసలు పట్టించుకోదని విద్యార్థులు తల్లిదండ్రులు గగ్గోలు పెడుతున్నారు. హాస్టల్ విద్యార్థులు పడుకునే మంచాల మీద పరుపులు లేకపోవడం ఎంత నిర్లక్ష్మో అర్థమవుతుంది. హాస్టల్లో ఇనుప మంచాలపై విద్యార్థులు అసౌకర్యంగా నిద్రిస్తున్నారు. కనీసం హాస్టల్లో వసతుల గురించి విద్యాశాఖ అధికారుల దృష్టికి గాని, ప్రజా ప్రతినిధుల దృష్టికి గాని తీసుకెళ్లలేదంటే ప్రిన్సిపాల్ నిర్లక్ష్య ధోరణి ఎలా ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. అందరూ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచుకోవాలని చూస్తారు కానీ ఈ ప్రిన్సిపల్ మాత్రం పాఠశాలలో చదువుతున్న 6 7 8 9 తరగతి తరగతుల విద్యార్థులను సుమారు 65 నందిని సీబీ ఎస్ఈ సిలబస్ చదవలేరని టీసీలు ఇచ్చి పంపించేసారని ఆరోపణ వినిపిస్తున్నాయి. ఇంకా క్రిందనున్న పాఠశాల కార్యాలయాన్ని పై యంతోస్లోకి మార్చేసి అంతా నా ఇష్టం అని చెబుతుందాని వాపోతున్నారు. ఈ విషయమై గతంలో కూడా గొడవలు జరిగినట్టు తెలిసింది. పాఠశాలలో విద్యార్థులకు ఒకేషనల్ కోర్సు చెప్పమని ప్రభుత్వం ఇద్దరు ఉపాధ్యాయులను నియమిస్తే వారిని కూడా పనిచేయకుండా తన ఆఫీసు పనికి వాడుకుంటుందని అంటున్నారు. ఇంకా ట్విస్ట్ ఏమిటంటే గత అకాడమిక్ సంవత్సరంలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం విద్యార్థులు ఒక్కొక్కరి నుండి 800 రూపాయలు పరీక్ష ఫీజు చలానా కట్టించి వసూలు చేసిందని విమర్శలు గుప్పిస్తున్నాయి. అయితే విద్యార్థుల సొమ్ము ను గత సంవత్సరం విద్యార్థులకు తిరిగి ఇచ్చేయమని ప్రిన్సిపల్ బ్యాంకు ఖాతాకు జమ చేశారని తెలిసింది. ఈలోగా ఆ విద్యార్థులు చదువు అయిపోయి ఇంటికి వెళ్ళిపోయారు. ఇక ఆ డబ్బులు పిల్లలకు తిరిగి ఇవ్వకుండా గుర్తు చప్పుడు కాకుండా 70 వేల రూపాయల వరకు బ్యాంకు ఖాతా నుండి విత్ డ్రా చేసిందని ఆరోపణలో వినిపిస్తున్నాయి. మరి ఈ విషయమై విద్యాశాఖ అధికారులు స్పందించి నిజ నిజాలు నిగ్గు తేల్చాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ ప్రిన్సిపాల్ విద్యాశాఖ అధికారుల ఫోన్లు కూడా లిఫ్ట్ చేయదని అంటున్నారు. స్వయంగా జిల్లా విద్యాశాఖ అధికారులే ఫోన్లు చేసిన లిఫ్ట్ చేయలేదని ఈ విషయమై పలుమార్లు ఆ అధికారులు మందలించారని కూడా తెలిసింది. కానీ ఈ ప్రిన్సిపల్ మాత్రం పనితీరు మారలేదని అంటున్నారు. ఈ ప్రిన్సిపాల్ ధోరణి స్థానిక ఎమ్మెల్యే ఎంపీ దృష్టికి వెళ్లినట్టు కూడా సమాచారం. మరి ఈ ప్రిన్సిపల్ వ్యవహార శైలి విద్యాశాఖ అధికారులే తేల్చాలని అంటున్నారు.

## రూ.2.96 కోట్లు వ్యయంతో ఉచిత విద్యుత్ సౌకర్యం : ఇన్ ఛార్జ్ ఏ. ఇ సురేష్ కుమార్

రాజవొమ్మంగి సెప్టెంబర్, 01, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలంలో ఇప్పటి వరకూ కనీసం విద్యుత్ సౌకర్యం లేని పి.వి టి జిలు, ఇతర గిరిజన కుటుంబాలకు ప్రధానమంత్రి జన్ మన్ పథకంలో భాగంగా రూ.2 కోట్ల 96 లక్షల వ్యయంతో గృహ విద్యుత్ సర్వీసులను ఉచితంగా ఇచ్చామని రాజవొమ్మంగి ఇన్ ఛార్జ్ ఏ.ఇ సురేష్ కుమార్ తెలిపారు. 502 పివిటిజి (కొండరెడ్లు) కుటుంబాలకు 734 విద్యుత్ స్తంభాలు, 12.కి.మీ కె.వి విద్యుత్ లైను, 33 ట్రాన్స్ పార్మర్లు, 24 కి.మీ ఇళ్ళవద్దకు ఎల్.టి లైన్ తో విద్యుత్ ఏర్పాట్లు జరగాయన్నారు. ఇతర గిరిజన 262 కుటుంబాలకు ఏడు ట్రాన్స్ పార్మర్లు, 5కి.మీ కె.వి విద్యుత్ లైన్, 11 కి.మీ ఇళ్ల వరకూ విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేసి ఉచిత విద్యుత్ ను అందించామన్నారు. లబ్బర్తి పంచాయితీ మొల్లిమెట్ల గ్రామంలో మూడు కొండరెడ్ల కుటుంబాలకు రూ.2లక్షల వ్యయంతో ఉచిత సోలార్ విద్యుత్ ను ఇవ్వడం జరిగిందని వివరించారు. గత సంవత్సరంలో మండలంలో గల గడుఓకుర్తి , వంచంగి, మారేడుబాక, వాతంగి, లోదొడ్డి , జడ్డంగి,చేరుకంపాలెం, చికిలింత ,దూసరపాము శరభవరం సంబందెంచిన పంచాయితీ లకు చెందిన 45 గ్రామాల్లో రూ.60 లక్షలు వ్యయంతో 150 పాడయిన విద్యుత్ స్తంభాలను తొలగించి నూతనంగా 15 ట్రాన్స్ పార్మర్లతో ఏర్పాటు చేసినట్లు సురేష్ కుమార్ అన్నారు. గ్రామాల్లో విద్యుత్ ఏర్పాట్లకు తమ సిబ్బంది, ప్రాంచైజీ వర్కర్స్ విశేషంగా పనిచేశారని సురేష్ కుమార్ అభినందించారు.

## బిజెపి సభ్యత్వ నమోదు విజయవంతం చేయండి

### మాజీ ఎంఎల్సి పివిఎన్ మాధవ్

గాజువాక, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త



గాజువాక పాతకర్నవానిపాలెం బిజెపి కార్యాలయంలో కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన శక్తి కేంద్ర ప్రముఖుల సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా మాజీ ఎంఎల్సి రాష్ట్ర ఉపాధ్యక్షులు పివిఎన్ మాధవ్ పాల్గొన్నారు. సెప్టెంబరు మూడవ తేదీన ప్రారంభం కావలసిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం బారీ వర్షాలు వరదల కారణంగా నాలుగవ తేదీకి మార్చినట్లు తెలిపారు. నమో యాప్, బిజెపి డాట్ ఓఆర్జి,క్యూఆర్ కోడ్, 8800002024, అప్లికేషన్ ద్వారా వివరాల నమోదు ద్వారా సభ్యత్వం తీసుకోవచ్చునని అన్నారు. గాజువాకలో అత్యదికంగా సభ్యులను చేర్పించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి వివరించాలని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు సిరసపల్లి నూకరాజు,పొలిమేర శ్రీను, బాల.రాజేశ్వరావు, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## బోడకొండమ్మ సాంబారీ అమ్మవారికి ముక్కుపుడక బహూకరించిన భక్తుడు



### ప్రత్యేక పూజలతో సాంబారి దేవి అమ్మవారికి అలంకరణ

గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

మండలంలో గూడెం కాలనీ గ్రామంలో వెలసిన ఇలవేల్పు ఆరాధ్య దైవం బోడ కొండమ్మ సాంబారీ దేవిగా ప్రసిద్ధిగాంచిన అమ్మవారికి నర్సీపట్నంకు చెందిన భక్తుడు బొప్పన్న జగదీష్ 30 వేలు విలువైన బంగారు ముక్కుపుడకను కానుకగా బహూకరించారు. ఈ సందర్భంగా కోర్కెలు తీర్చే మహాతల్లి బోడ కొండమ్మ సాంబారి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తుల సమక్షంలో అమ్మవారికి ముక్కుపుడకతో అలంకరించి భక్తిని చాటుకున్నారు.భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ముంపు మండలాల ప్రజలు అప్రమత్తం

### అందుబాటులో అధికారులు

పాడేరు, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

భద్రాచలం, శబరి నదులలో నీటి మట్టాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో చింతూరు డివిజన్ పరిధిలోని ముంపు మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనిజిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. రానున్న నాలుగైదు రోజులపాటు అత్యంత జాగ్రత్తగా ఉండాలని ప్రాణ ఆస్తి నష్టాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అవసరమైన ప్రాంతాలలో బోట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. వారం రోజులకు సరిపడా రేషన్ సిద్ధం చేసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉన్నందున కిరోసిన్ కొవ్వొత్తులు ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గర్భిణీలను గుర్తించి బర్త్ వెయిటింగ్ హాల్స్ కు తరలించాలని, అవసరమైన మందులు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వరదలు వర్షాలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ కు చేరవేయాలని ఆదేశించారు. పాడు పడిన భవనాలు, విద్యుత్ స్తంభాలు, చెట్ల వద్ద చేరరాదని కలెక్టర్ సూచించారు.

## డెలివరీ బాయ్‌ని వెనక నుండి ఢీ కొట్టి ఎస్ఐని అంటూ దౌర్జన్యం

### సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్న వీడియో

విశాఖ క్రైం,సెప్టెంబర్, 01, ప్రభాతవార్త





డెలివరీ బాయ్‌ని వెనక నుండి కారుతో ఢీ కొట్టి ఎస్సైని అంటూ దౌర్జన్యం చేసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తుంది. కుండ పోత వర్షంలో ఆదివారం గాజువాక రోడ్డులో ఓ డెలివరీ బాయ్ తన మోటార్ బైక్ తో వినియోగదారులకు డోర్ డెలివరీ చేయడానికి వెళ్తున్నాడు. అదే సమయంలో వెనక నుండి వేగంగా వస్తున్న కారు అతనిని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో బైక్ తోపాటు డెలివరీ బాయ్ కింద పడిపోవడమే కాకుండా వినియోగదారులు ఆర్డర్ ఇచ్చిన బైక్ మీద ఉంచిన కస్టమర్స్ బ్యాగులు కింద పడిపోయాయి. కారుతో ఢీకొట్టిన వ్యక్తి కింద పడిపోయిన డెలివరీ బాయ్ ని పైకి లేపకుండా కారులో నుండి బయటకు వచ్చి కస్టమర్స్ కి అందజేయాల్సిన బ్యాగులను విసిరేసి డెలివరీ బాయ్ పై పిడుగులు గుద్దుతూ దౌర్జన్యానికి దిగాడు. పైగా తాను సబ్ ఇన్స్పెక్టర్ నంటూ డెలివరీ బాయ్ ని బెదిరిస్తుండడంతో అదే సమయంలో కారులో వెళ్తున్న ఓ వ్యక్తి గమనించి, ప్రమాదానికి కారణమైన ఎస్సై అని చెప్పుకుంటున్న వ్యక్తిని నిలదీశాడు. భారీ వర్షం లో తడుచుకుంటూ తన విధులను నిర్వహిస్తున్న డెలివరీ బాయ్ మోటార్ బైకుని వెనక నుండి ఢీ కొట్టి తప్పు చేయడమే కాకుండా, డెలివరీ బాయ్ పై ఎందుకు దౌర్జన్యం చేస్తున్నారని సదరు వ్యక్తి అతనిని మందలించడం విశేషం. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్, తప్పును నిలదీసిన వ్యక్తి కార్ నెంబర్ నోట్ చేసుకుంటూ అతనిని కూడా బెదిరించడం గమనార్హం. ఈ తతంగమంతా సదరు వ్యక్తి తను సెల్ఫోన్ తో వీడియో తీసి బయట పెట్టడంతో నెటిజన్స్ ఆశ్చర్యపోతున్నారు. పోలీస్ అయితే తప్పు చేయవచ్చు అని సబ్ ఇన్స్పెక్టర్ అని చెప్పుకుంటున్న వ్యక్తిపై మండి పడుతున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో కలకలం సృష్టిస్తుంది. ఏది ఏమైనా ప్రమాదానికి కారణమైన వ్యక్తి సబ్ ఇన్స్పెక్టరా కాదా అన్నది తెలియాల్సి ఉంది. నిజంగా సదరు వ్యక్తి సబ్ ఇన్స్పెక్టర్ అయితే పోలీస్ బాస్ ఎటువంటి చర్యలు తీసుకుంటారో అని నెటిజెన్స్ ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.

## నేడు జీవీఎంసీలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు

### -జీవీఎంసీ కమిషనర్ పి సంపత్ కుమార్



విశాఖపట్నం,సెప్టెంబర్, 01, ప్రభాతవార్త

మహా విశాఖ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాల్లో నేడు అనగా సెప్టెంబర్ 2వ తేదీన నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జీవీఎంసీ కమిషనర్ పి సంపత్ కుమార్ ఆదివారం తెలిపారు. విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ప్రకటన మేరకు , నగరంలో భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రజా వినతులు స్వీకరణ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారన్నారు. కావున జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయంలో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేయడమైనదని ,ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా పందిరి రాట కార్యక్రమం

నక్కపల్లి, సెప్టెంబర్, 01, ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక మెరక వీధి రామాలయం వద్ద ఈనెల 7వ తేదీన వినాయక చవితి సందర్భంగా శనివారం పందిరిలాట కార్యక్రమం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి కొండబాబు ,బుజ్జి ,ప్రగడ వీరబాబు ,నూకతాత, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి పూజా మండపాలకు అనుమతి తప్పనిసరి

## కాశీబుగ్గ సీఐ దాడి మోహనరావు



**కాశీబుగ్గ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

వినాయక చవితి పూజా ఉత్సవ మండపా లకు అనుమతులు తప్పనిసరి అని కాశీబుగ్గ సీఐ దాడి మోహన రావు అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. వినాయక ఉత్సవాలకు తీసుకోవల్సిన నియమ నిబంధనలు వివరించారు. కమిటీ సభ్యులు యొక్క ఆధార్ మరియు అడ్రస్‌తో పాటు ఫోన్ నెంబర్‌లు తప్పనిసరిగా అందించాలని తెలిపారు. విగ్రహం ఏర్పాటు చేసే ప్రదేశం, విగ్రహం ఎత్తు, విగ్రహం తయారీకి వాడే పదార్థాలు, నిమజ్జన ప్రదేశం, తీసుకుని వెళ్లే మార్గం, మార్గ మధ్యలో కరెంట్ వైర్లు, చెట్లు అడ్డు లేకుండా కమిటీ చూసుకోవాలన్నారు. పూజా మండపం వద్ద అగ్ని ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, హుండీ, విలువైన వస్తువులు రాత్రిపూట మండపంలో ఉంచరాదన్నారు. నిమజ్జన సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా కమిటీ బాధ్యత తీసుకోవాలన్నారు. మండపంకు కావల్సిన అనుమతులు సంబంధిత శాఖల నుంచి తీసుకోవాలని సూచించారు. అనుమతులు లేకుండా పూజా మండపాలు ఏర్పాటు చేసిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# స్పందన ఫౌండేషన్ ఆర్థిక సాయం





**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

సంతబొమ్మాళి మండలం బడే కుప్పన్నపేట కార్యస్థానంగా పని చేస్తోన్న కేపీ స్పందన ఫౌండేషన్ నేడు పలువురికి ఆర్థిక సాయం అందించింది. సంతబొమ్మాళి వాసి గోటివాడ ప్రసన్నకుమార్ గత సంవత్సరం నవంబర్‌లో పెయింటింగ్ పని చేస్తూ పరంజపై నుంచి కిందకి పడిపోయాడు. ఇంకా ఎముక కలవడానికి 8 నెలలు సమయం పట్టేలా ఉందని డాక్టర్ చెప్పారు. ఆపరేషన్‌కి ఆరోగ్యశ్రీ వర్తించినా బొనిస్టా ఇంజెక్షన్ ఒక్కటి ఏడు వేల రూపాయలు భరిచండం మరియు కుటుంబ పోషణ కష్టమగుటచే స్పందన ఫౌండేషన్‌ను ఆశ్రయించగా వారికి 10వేల రూపాయలు సాయం అందించింది. అలాగే మలగాం పంచాయతీ సూరవానిపేటకు చెందిన పరిమల్లి కొర్లమ్మ గత కొన్నాళ్లుగా అక్యూట్ ట్యుబర్కలోసిస్‌తో బాధ పడుతూ మంచానికే పరిమితమైన స్థితిలో కుటుంబ పోషణకై వారికి ఒక నెలకు సరిపడా 25 కిలోల బియ్యంతో పాటు 25 రకాల నిత్యావసర వస్తువులు మరియు బలవర్ధక మందులు కొనుగోలుకు మూడు వేల రూపాయలు సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షణ్ముఖ మాస్టర్, నరసాపురం సర్పంచ్ భూషణ్‌రెడ్డి, మలగా మాజీ సర్పంచ్ బుచ్చ మురళి, శిమ్మన్న, శివారెడ్డి, మల్లేసు, నాగరాజు పాల్గొన్నారు.

# కొత్తవలసలో మెగా వైద్య శిబిరం



**ఆముదాలవలస, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

మండలం కొత్తవలస గ్రామంలో శ్రీకాకుళం పట్టణానికి చెందిన ధరణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ న్యూరాలజీ వైద్యురాలు డాక్టర్ గురుగుబెల్లి యమునారాణి, గ్యాస్ట్రో ఎంటలజీ వైద్యులు దానేటి ధరణిష్‌బాబు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నరాల వ్యాధిగ్రస్తులు గ్యాస్ట్రిక్ ఇతర వ్యాధిగ్రస్తులకు పరీక్ష నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. బిపి షుగర్ పరీక్ష నిర్వహించి మందులు అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ధరణిష్ బాబు తెలిపారు. ప్రతినెల గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా పరీక్ష నిర్వహించి మందులు అందించి ప్రజలకు సేవలందించినట్టు ఆయన తెలిపారు. తన తండ్రి దంత వైద్యులు దానేటి రమేష్ బాబు కూడా దూసిపేట గ్రామానికి చెందిన వారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా 250 మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపసర్పంచ్ గురుగుబెల్లి అప్పలనాయుడు, ఎంపీటీసీ ప్రతినిధి కూటి కుప్పల సన్యాసిరావు, జి.రమణారావు, బి.మన్మధరావు, శేఖర్ పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్దరించాలి

## నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తికి ఏపీసీపీఎస్ ఈఏ వినతి



**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా ఏపీసీపీఎస్ఈఏ నాయకులు రెడ్డి సూరిబాబు, తలగాన చంద్రశేఖర్, బాడాన రాజు, యు.శ్రీనివాస రావులు సీపీఎస్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్దరించాలని కోరుతూ నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణ మూర్తికి ఆదివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీసీపీఎస్ఈఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్డి సూరిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి తలగాన చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల పాలిట శాపంగా పరిణమించిన కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్దరణకు సహకరించాలని కోరారు. సీపీఎస్ విధానం రద్దు చేస్తామని ఇచ్చిన హామీని గత ప్రభుత్వం తప్పిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఆర్థిక కార్యదర్శి బాడాన రాజు, జిల్లా కౌన్సిలర్లు యు.శ్రీనివాసరావులు సీపీఎస్ విధానం వలన కలిగే అనర్థాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. పాత పెన్షన్ పునరుద్దరణ తప్ప మరే ఇతర ప్రత్యామ్నాయంను అంగీకరించే స్థితిలో ఉద్యోగులు లేరని వారన్నారు. దీనిపై ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయంను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పాత పెన్షన్ పునరుద్దరణకు తన వంతు ప్రయత్నాలు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపిసిపిఎస్ఈఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్డి సూరిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి తలగాన చంద్రశేఖర్, జిల్లా ఆర్థిక కార్యదర్శి బాడాన రాజు, జిల్లా కౌన్సిలర్ యు.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన హెచ్‌సీ రామారావు



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

బాహుదానదిలో పడి రెండు రోజుల క్రితం గల్లంతై ఈదుపురం వద్ద లభించిన మృతదేహం ఆచూకీ తెలిసింది. స్థానిక బెల్లుపడ కాలనీకి చెందిన సువ్వారి నరసింహరాజు(40) (పింటు)గా గుర్తించారు. ఆముదాలవలస నుంచి 55 ఏళ్ల క్రితం వలస వచ్చిన కుటుంబం స్థానికంగా నివాసం ఉండేదని 5గురు అన్నదమ్ములు కాగా సువ్వారి బాలాజీ వద్ద ఉండేవాడని బాలాజీ మరణించిన అనంతరం రోడ్లపై మతిస్థిమితం లేకుండా తిరుగుతుండేవాడని రూరల్ ఎస్సై శ్రీనివాసరావు చెప్పారు. ఈ క్రమంలో నదిలో పడి మృతి చెందడంతో మృతదేహానికి టౌన్ హెడ్ కానిస్టేబుల్ తెలుకల రామారావు అంత్యక్రియలు నిర్వహించారు. గతంలో ఎన్నో అనాధ మృతదేహాలకు దహన సంస్కారాలు నిర్వహించిన రామారావు ఇచ్ఛాపురంలో పని చేసిన తర్వాత ఇప్పటి వరకు నాలుగు మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించారు. పింటు మృతదేహానికి కూడా అంత్యక్రియలు నిర్వహించారు. ఇదే మృతదేహాన్ని రూరల్ ఎస్సై శ్రీనివాసరావు ఈదుపురం బాహుదానది నుంచి జోరువానలో బయటకు తీసుకు వచ్చారు. రాత్రి వేళ స్వయంగా నదిలోకి దిగి ఎస్సై శ్రీనివాసరావు మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చడంతో అందరూ అభినందించారు.

# కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువు



**పాతపట్నం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు, అకృత్యాలు అధికమై మమిళలకు రక్షణ లేకుండా పోయిందని పాతపట్నం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉజ్వల భవిష్యత్తు పొందేందుకు గాను కళాశాలకు పోయి ఉన్నత చదువులు చదువుకునే విద్యార్థినులకు సైతం ఈ రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయిందని రెడ్డి శాంతి అన్నారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినుల బాత్ రూంలలో సీక్రెట్ కెమెరాలు పెట్టి పైశాచిక ఆనందం పొందిన వారిని కఠినంగా శిక్షించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి



**పాతపట్నం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించిన అన్ని రకాల అనుమతులు మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో విధానంను అందు బాటులోకి తీసుకు వచ్చి సులభతరం చేసిందని పాతపట్నం ఎస్ఐ బి.లావణ్య మీడియాకు తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలు 7995095800 మొబైల్ నెంబర్‌కు వాట్సాప్ ద్వారా హెచ్ఐ అని సందేశం పంపిస్తే చాలు నిరభ్యంతర పత్రం కోసం అనుసరించవల్సిన ప్రక్రియ మొత్తం వాట్సాప్ ద్వారా ప్రజలు యొక్క మొబైల్ నెంబర్‌కు వస్తుంది. ఆ తర్వాత ప్రజలు ఆన్‌లైన్‌లో గణేష్ మండపం ఏర్పాటు చేయదలచిన కమిటీ సభ్యులు వివరాలు, మండపం ఏర్పాటు చేయు ప్రదేశం, ఏ పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వస్తోంది, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, విగ్రహ ప్రతిష్ట ఏ రోజు జరుతుంది, నిమజ్జనం ఎక్కడ చేస్తారు రూట్ వివరాలు అందులో పెట్టాలని విలేకర్లకు ఎస్సై తెలిపారు.

# నిమ్మాడలో మంత్రి అచ్చెన్నాయుడును కలిసిన కొత్తూరు మాజీ ఎంపీపీ



**కొత్తూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుని నిమ్మాడ కార్యాలయంలో ఆదివారం కొత్తూరు మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ప్రస్తుత ఎంపీటీసీ అగతముడి బైరాగినాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు కొత్తూరు మాజీ ఎంపీపీ అగతముడి బైరాగినాయుడు కొత్తూరు మండలంలో ఉన్న పలు సమస్యలు వివరిస్తూ రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. మాజీ ఎంపీపీ అగతముడి బైరాగినాయుడు వివరించిన మండల సమస్యలు తెలుసుకున్న మంత్రి అచ్చెన్నాయుడు త్వరలోనే పరిష్కరిస్తానని భరోసా ఇచ్చినట్లు మండల దేశం నేతలు స్థానిక విలేకర్లకు ప్రకటనలో తెలిపారు. మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుని కలిసిన వారిలో అగతముడి మాధవరావు, వలురౌతు వెంకటరావు, చోడవరపు లోకేష్, వలురౌతు సుధాకర్ ముగితి కృష్ణ, చింతాడ కోటేశ్వరరావులతో సహా పలువురు మండల దేశం నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# గణేష్ మండపాల ఏర్పాటుకు సింగిల్ విండో సిస్టమ్ ద్వారా అనుమతి



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

ఈ నెల 7 నుంచి నిర్వహించనున్న వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించి గణేష్ మండపాల ఏర్పాటుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు మంజూరు చేస్తున్నారని ఈ మేరకు జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు సీఐ ఎం.చిన్నంనాయుడు చెప్పారు. 7995095800 మొబైల్ నెంబర్‌కు వాట్సాఫ్ ద్వారా హెచ్ఐ అని టైప్ చేసి మెసేజ్ పంపాలని అప్లికేషన్ డౌన్‌లోడ్ అవుతుందని చెప్పారు. నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ కోసం మున్సిపల్, ఫైర్, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్‌ల ద్వారా అనుమతులు లభిస్తాయని చెప్పారు. ఇందుకు గాను కమిటీ సభ్యులు ఆధార్‌కార్డులు, అడ్రస్‌లు, ఫోన్ నెంబర్లు వివరాలు అందజేయాలని రోడ్డుపై ఇబ్బందులు లేకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. నిమజ్జన సమయంలో ఊరేగింపులో నిబంధనలు పాటించాలని చెప్పారు. మట్టితో తయారు చేసిన విగ్రహాలకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు.

# నేడు మెగా రక్తదాన శిబిరం



**ఆముదాలవలస, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఉచిత మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు జనసేన నియోకవర్గం ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహనరావు తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటల నుంచి రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు అనంతరం 12 గంటల నుంచి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం రైల్వే పార్కింగ్ ఆవరణలో నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు, వీర మహిళలు ప్రతిఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రామ్మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం ఆనంద నిలయంలో ఉపముఖ్యమంత్రి కె.పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వారోత్సవాల్లో భాగంగా శ్రీకాకుళం జనసేన పార్టీ కార్యదర్శి కోరుకొండ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. వృద్ధాశ్రమంలో వృద్ధులకు, పిల్లలకు, భోజన ఏర్పాట్లుతో పాటు చాక్లెట్లు, బిస్కెట్లు, పెన్స్ పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు.

# నదీ తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు



**వీరఘట్టం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా ముందు జాగ్రత్త చర్యగా ఆదివారం నదీ తీర ప్రాంతాల్లో అధికారులు పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. స్థానిక ఎస్సై జి.కళాధర్ తన సిబ్బంది అలాగే రెవెన్యూ శాఖ సిబ్బంది సంయుక్తంగా పనస నందివాడ, పివిఆర్ పురం, గడగమ్మ చిదిమి, కిమ్మి కడకెళ్ల తదితర గ్రామాలను సందర్శించి ప్రజలకు ముందస్తు జాగ్రత్తలు చెబుతూ అప్రమత్తం చేశారు. నాగావళి నది పొంగిపొర్లే అవకాశం ఉందని ప్రజలు నదివైపు వెళ్లకూడదని సూచించారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని ఎపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.వి.అనంతాచార్యులు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కు వినతిపత్రం అందజేశారు. ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.గోపి ఆధ్వర్యంలో సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్దరించాలని, తెలుగు, ఒరియా మీడియంలో సమాంతరంగా కొనసాగించాలని ఉపాధ్యాయ సామాజిక భవనం నిర్మించాలని, యాప్‌ల భారం తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్, ఉమాశంకర్, వంశీ, ధర్మారావు, గోపాలకృష్ణమాచార్యులు, రాజు, శ్రీరాంబిసాయి, భార్గవ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన 'గెద్దవలస'



**కొత్తూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

ఇటీవల మండలంలోని మెట్టూరు పంచాయతీ మెట్టూరుగూడకు చెందిన సవర సుందరి కుమారుడు సవర గోవిందరావు అనారోగ్యంతో బాధ పడుతూ మరణించారు. అలాగే సవర అప్పారావు తల్లి అనారోగ్యంతో మృతి చెందారు. అలాగే మెట్టూరు గూడ కాలనీకి చెందిన సవర బాబూరావు ధర్మారావుల తల్లి సవర కమలమ్మ అనారోగ్యంతో మృత్యువాత పడ్డారు. వీరితో పాటు మెట్టూరు కూడలికి చెందిన పెద్దిన బాలరాజు డెంగ్యూ బారిన పడి వైద్య సేవలు పొందుతూ మరణించిన సంగతి పాఠకులకు తెల్సిందే. ఈ మేరకు చనిపోయిన నాలుగు కుటుంబాల వ్యక్తుల కుటుంబ సభ్యులను కొత్తూరు మండల తెదేపా ప్రధాన కార్యదర్శి గెద్దవలస కమలాకర్ పరామర్శించి ఆయా కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పరామర్శించిన కుటుంబాలకు చెరో రూ.2వేలును తన వంతు ఆర్థిక సాయమందించారు. మృతుల కుటుంబాలకు ఏదైనా అవసరముంటే తక్షణమే తన దృష్టికి తీసుకు వస్తే సమస్యను స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి తీసుకెళ్తానని గెద్దవలస కమలాకర్ ఆయా కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

# తీరప్రాంతాల్లో పర్యటించిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్



**రణస్థలం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సముద్రతీర ప్రాంత ప్రజలకు ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు సూచించారు. ఆయన ఆదివారం మండలంలోని అల్లివలస సముద్ర తీర ప్రాంతాన్ని సందర్శించారు. మత్స్యకారులంతా బోట్లు, వలలను సురక్షిత ప్రాంతాలకి తరలించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. సముద్రం అల్లకల్లోలంగా ఉన్నందున మత్స్యకారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మూడు రోజులు వేటకు వెళ్లొద్దని ఎమ్మెల్యే మత్స్యకారులకు సూచించారు. వర్షాల కారణంగా నష్టపోయిన మత్స్యకారులను ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనారోగ్యం బారిన పడితే వెంటనే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కలెక్టర్ గారితో ఫోన్ లో మాట్లాడి నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలని, వేటకు వెళ్ళని మత్సకారులకు రెండు రోజులకు ఉచిత రేషన్ పంపిణీ చేసేయాలని కోరారు. కూటమి నాయకులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు. ఆయనతో పాటు కూటమి నాయకులు పిసిని జగన్నాథంనాయుడు, లంక శ్యామలరావు, లంక ప్రభాకరరావు, దుమ్ము అశోక్, ఎల్లయ్య, పోలీసు ఉన్నారు.

# వాహన ఫైనాన్సింగ్ పై యూబీఐతో టీకేయం భాగస్వామ్యం

**గార, సెప్టెంబర్1, ప్రభాత వార్త:**

టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) నేడు వినియోగదారులకు సమగ్రమైన వాహన ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందించటం కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో భాగస్వామ్యం చేసుకుంది. కస్టమర్‌ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడం , టొయోటా వాహనాలను గతంలో కంటే మరింత మెరుగ్గా అందుబాటులోకి తీసుకురావడానికి ఆకర్షణీయమైన పరిష్కారాలను అందించడం ఈ భాగస్వామ్యం లక్ష్యం అని టొయోటా కిర్లోస్కర్ మోటర్ సంస్థ యొక్క సేల్స్ సర్వీస్ యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ తెలిపారు. దీనిలో భాగంగా వ్యక్తిగత వినియోగం కోసం కొనుగోలు చేసిన ఏదైనా టొయోటా వాహనాల ఆన్-రోడ్ ధరపై 90 శాతం వరకు ఫైనాన్సింగ్‌ను అందించనున్నామన్నారు. అలాగే యూనియన్ వెహికల్ స్కీమ్ కింద సంవత్సరానికి 8.80 శాతం నుండి ప్రారంభమయ్యే ప్రస్తుత వడ్డీ రేట్లతో 84 నెలల వరకు సౌకర్యవంతమైన ఈఎంఐ సదుపాయాలను వినియోగించుకోవచ్చు అన్నారు. వీటితో పాటుగా యూనియన్ పరివాహన్ పథకం కింద వాణిజ్య వాహనాల కోసం 60 నెలల వరకు ఫైనాన్సింగ్ అవకాశాలు అందిస్తామన్నారు.



**శ్రీకాకుళం వార్త**

# ఎత్తిపోతల పథకాలను వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేసింది

## - మంత్రి అచ్చెన్నాయుడు





**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

వైకాపా ప్రభుత్వం పాలనలో ఎత్తిపోతల పథకాలను పట్టించుకోకుండా నిర్వీర్యం చేసి రైతులకు సాగునీరు అందకుండా చేశారని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన ఆదివారం మండలం చిన్నసాన ఎత్తిపోతల పథకాన్ని మరమ్మతులు చేసి పునః ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.23.70 కోట్ల వ్యయంతో 2200 ఎకరాలకు సాగునీరు అందించేందుకు చిన్నసాన వంశధార ఎడమ కాలువపై ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి చిన్నసాన, కొత్తపల్లి, గుడివాడ, రామేశ్వరం, సరియాపల్లి, పరశురాంపురం, పెద్దసాన ఎరకయ్యపేట, పులిబంద పంచాయతీలకు చెందిన రైతులకు సాగునీరు అందించి పంటలకు పుష్కలంగా పండించేందుకు మేలు జరిగిందని అయితే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ వ్యవస్థను గాలికి వదిలేసిందని ఆయన తెలిపారు. ఇక నుంచి రైతులకు అన్యాయం జరగకుండా లిఫ్ట్ ఇరిగేషన్‌ను ప్రైవేటీకరణ చేసి రైతులకు మంచి జరిగే విధంగా చర్యలు తీసుకుంటానని ఆయన వివరించారు. టీడీపీ ప్రభుత్వం రైతుల ప్రభుత్వమని, రైతులకు ఇబ్బందుల కలిగిస్తే క్షణం కూడా ఉపేక్షించమని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎత్తిపోతల పథకం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, బగాది శేషు, పినకాన అజయ్‌కుమార్, మాజీ ఎంపీపీలు తర్ర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి, దేశం నాయకులు కర్రి అప్పారావు, నంబాళ్ల రాజశేఖర్, నంబాళ శ్రీనివాస్, పూజారి శైలజ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు, కాలువలు ఆక్రమణ తొలగించాలి



**కాశీబుగ్గ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

పలాస, కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములు, చెరువులు, కొండ కాలువలను తొలగించి పర్యావరణాన్ని కాపాడాలని ప్రముఖ వైద్యులు, సామాజిక వేత్త డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు అన్నారు. గురువారం విలేకర్లతో మాట్లాడుతూ మన పక్క తెలుగు రాష్ట్రం తెలంగాణలో ఆక్రమిత చెరువులను మరలా యధాతధంగా పునరుద్దరణ చేపట్టడం మనం చూస్తున్నామని, రెండు రోజుల నుంచి పలాస కాశీబుగ్గ మున్సిపల్ పరిధిలో ఏవైనా అలాంటి చర్యలు చేపట్టడానికి ప్రకటన ఏదైనా వస్తుందా అని ఎంతో ఆశగా ఎదురు చూసానని అన్నారు. ఇప్పటికీ వివిధ పార్టీలకు చెందిన నాలుగు పాలకవర్గాలు పాలనలో పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో ఉన్న ఆక్రమణలు మాత్రం తగ్గలేదన్నారు. 2000 సంవత్సరానికి ముందు ఉన్న చెరువులు ప్రస్తుతం సగానికి సగం లేవని కొన్ని చెరువులు కుదించుకుపోయాయని, మరికొన్ని చెరువులు కప్పివేయబడ్డాయన్నారు. పలాస కోర్టుకు ఎదురుగా ఉన్న చెరువు, కంబిరిగాంకు వెళ్లే రహదారిలో ఉన్న చెరువు, గౌతమ్ స్కూల్ ఎదురుగా ఉన్న చెరువులు కప్పేసిన సంఘటనలను ఉదహరించారు. భూ ఆక్రమణల విషయంలో కబ్జాకి గురైన భూములు ముఖ్యంగా చెరువులు ఇప్పుడైనా పునరుద్దరణ జరగాలని ఎంతో మంది ఆశతో ఉన్నారని, సిట్ వంటి ఒక దర్యాప్తు సంస్థ ఈ భూ ఆక్రమణల కోసం నియమించి ప్రభుత్వ భూములు స్వాధీనం పర్చుకోవాలని డిమాండ్ చేశారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని ఆక్రమిత ప్రభుత్వ భూములను స్థానిక రెవెన్యూశాఖ వెంటనే స్పందించి స్వాధీన పర్చుకుని ఇటు ప్రజల మన్ననలు పొందుతూ రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్‌గా నిలవాలన్నారు. ఇక ముందు భూకబ్జాదారులకు ప్రభుత్వ భూములు ఆక్రమించుకోవాలనే ఆలోచనను విరమింపజేసే విధంగా రెవెన్యూశాఖ నిలవాలని ఆకాంక్షించారు.

# సామాజిక సేవలో ప్రైవేట్ ఎలక్ట్రికల్ యూనియన్



**ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 1 ప్రభాత వార్త :**

స్థానిక స్వేచ్ఛావతి ప్రైవేటు ఎలక్ట్రికల్ యూనియన్ సామాజిక సేవలో కూడా భాగస్వామ్యం అవుతుందని అధ్యక్షులు రంగాల శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చిలకలపూడి కృష్ణారావు, ధర్మాసాహు, తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి



**సంతకవిటి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

మండలంలో మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు వాగులు, చెరువులు పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామసులంతా అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ రఘునాధాచారి సూచించారు. ఈ వర్షాలకు సీజనల్ వ్యాధులు, జ్వరాలు ఎక్కువగా వస్తాయి కాబట్టి కాచి వడపోసిన నీరు తాగాలని సూచించడం జరిగింది. ఈ వర్షాకాలంలో పిడుగులు ఎక్కువగా పడే అవకాశం ఉంది కాబట్టి వర్షం పడేటప్పుడు ప్రజలను తిరగకుండా సురక్షమైన ప్రాంతాల్లో ఉండమని ఆయన సూచించారు.



# ఘనంగా కృష్ణామి వేడుకలు

**సారవకోట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో గత వారం రోజులుగా ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక సత్రం శాఖ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు జరుగుతున్నాయి.

## అభిమానుల మధ్య ఘనంగా

# గోవిందరాజులు పుట్టిన రోజు వేడుకలు



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర కళింగ కోమటి అధ్యక్షుడు బోయిన గోవిందరాజులు పుట్టినరోజు వేడుకలు ఆదివారం తన స్వగృహంలో టీడీపీ నాయకులు, స్నేహితులు, అభిమానులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచే జిల్లా నలుమూలల నుంచి వైశ్య సంఘాల నాయకులు, అభిమానులు పెద్దఎత్తున ఇంటికి చేరుకుని కేక్‌ను కట్ చేసి గోవిందరాజులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## శ్రీరపును సత్కరించిన ఎమ్మెల్యే కిమిడి



గరివిడి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ నేతృత్వంలో నిర్వహిస్తున్న పార్టీ యాప్‌లో క్రియాశీలక పాత్ర పోషించి అత్యధిక పాయింట్లు సాధించిన గరివిడికి చెందిన శీరపు కూర్మారావు (శ్రీను)కి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రశంసించారు. టీడీపీ యాప్‌లో గరివిడికి చెందిన శీరపు కూర్మారావు నియోజకవర్గంలో పార్టీ ముఖ్య ఉద్దేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళడంతో అగ్రగామిగా నిలిచి పార్టీ అధినేత నుంచి అభినందనలు అందుకున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి పంపిన అభినంద పత్రాన్ని ఎమ్మెల్యే కళ్ళా వెంకట్రావు, శీరపుశ్రీనుకి అందించి దుశ్శాలువతో సత్కరించారు. కూర్మారావు సేవ పార్టీకి ఎంతో అవసరమని కిమిడి ప్రశంసించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కమిడి రామ్ మల్లిక్ నాయుడు, మాజీ ఎంపిపి పైల బలరాం, రౌతు కామునాయుడు, సారిపాక సురేష్, మహంతి రమణమూర్తి తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కూలిపోయిన పెంకిటిల్లు గోడను పరిశీలించిన తహశీల్దార్



పాచిపెంట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : ఇటీవల కొదిద్ద రోజులుగా కురుస్తున్న వర్షాలు కారణంగా, మండలంలో కర్రివలస గ్రామానికి చెందిన పడాల కామేశ్వరరావు పెంకి టిల్లు గోడ శనివారం రాత్రి కూలిపోయిన సమా చారం వచ్చిన వెంటనే మండల రెవెన్యూ తహశీ ల్దార్ టి.రవి కర్రివలస గ్రామాన్ని సందర్శించి గోడను పరిశీలించారు. ఆ ఇంట్లో ఎవరూ ఉండవద్దని ఇంటికి గల యజమాని కామేశ్వరరావుకి ఆదేశం చారు. కూలిపోయిన గోడకు ఆర్థిక సాయం కోసం ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ఆయన అన్నారు. తుఫాన్ కారణంగా గత మూడు రోజులు వర్షాలు కురుస్తుండటం వల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఆయన ప్రజలకు కోరారు. ఆయన వెంట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణ పాల్గొన్నారు.

## ఘనంగా విఆర్‌ఓ పదవీ విరమణ



మెరకముడిదాం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : మండలంలో గర్భాం గ్రామ రెవెన్యూ అధికారి వి.అప్పలనాయుడు పదవి విరమణ మహోత్సవం గర్భాం ఎస్.ఎస్ పంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పలు నేతలు, అధికారులు ఆయన పదవీ విరమణ కార్యక్రమానికి హాజరయ్యారు. బొబ్బిలి ఎమ్మెల్యే బేబి నాయన, మాజీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే తెంటు జయప్రకాష్, తెంటు లక్ష్మునాఉడు, మండల తెలుగుదేశంపార్టీ నాయకులు తాడ్డి సన్యాసినాయుడు, మండల రమణ మోహనరావు, మండల తెలుగుదేశంపార్టీ కార్యదర్శి కెంగువ ధనంజయ, వైఎస్సార్‌సిపి నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, బూర్లె నరేష్‌కుమార్ తదితరులతో పాటు తెలుగు దేశం వైఎస్సార్‌సిపి నాకులు బృందం, కార్యక్రర్తల బృందం మండల రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది మీడియా ప్రతినిధులు ఆయన్ని ఘనంగా సత్కరించారు.

## తుఫాన్ పట్ల పోలీస్ యంత్రాంగం అప్రమత్తం



గరుగుబిల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ పి.రమేష్ నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ నాగావళి నదిలో నీటి ప్రవహాం పెరిగే అవకాశం ఉన్నందున తోటపల్లి ప్రాజెక్టు వద్ద రెవెన్యూ అధికారులతో కలిసి పోలీస్ అధికారులు పర్యవేక్షించడం జరుగుతోందని తెలిపారు. అదేవిధంగా నాగావళి నది పరివాహక ప్రాంత ప్రజలు నదిలోకి దిగవద్దని ఎస్.ఐ రమేష్‌నాయుడు కోరారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పొలాలకు వెళ్ళేవారు బయటకు వెళ్ళేటప్పుడు మొబైల్ ఫోన్‌లు పట్టుకుని వెళ్లవద్దని తెలిపారు. పిడుగులు పడే సమయంలో మొబైల్ ఫోన్లను ఆకర్షించే అవకాశం ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్.ఐ రమేష్‌నాయుడు తెలిపారు.

## పాత బొబ్బిలి రహదారిని సందర్శించిన ఎమ్మెల్యే



బొబ్బిలి, సెప్టెంబర్1, ప్రభాతవార్త : గత కొన్ని సంవత్సరాలుగా పాతబొబ్బిలి రహదారి పూర్తిగా కనిపించకుండా జలమైయమవ్వడంతో పాత బొబ్బిలి వాసులు నానాఅవస్థలు పడుచున్నారు. నేడు కురిచే వర్షాలకు రహదారి పూర్తిగా ముడుకులోతు నీరు ప్రవహించడం బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబి నాయన) మున్సిపల్ కమీషనర్ రామలక్ష్మి, టౌన్‌ప్లానింగ్ అధికార్లు రోడ్డును పరిశీలించారు. నీరు పోవు మార్గంచూడాలని అధికార్లులకు ఆదేశించారు. ఎమ్మెల్యే ఈదేశించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ అధికార్లు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా చంద్రన్న పాలన



చీపురుపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలన కొనసాగుతుందని మాజీ విప్ గద్దే బాబూరావు అన్నారు. ఆదివారం చీపురుపల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాజకీయ చరిత్రలో చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నేటికి 30 సంవత్సరాలు గడు స్తుందని ఈ సందర్భంగా గద్దెబాబురావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడుకి చీపురుపల్లికి మంచి మంచి సంబంధం ఉందన్నారు. అప్పటి రాజకీయ సంభోభ సమయంలో చీపురుపల్లి ప్రాంతంలోనే మూడు రోజులపాటు ఉండి ఇక్కడి నుంచి బయలుదేరి వెళ్ళిన తరువాత తొలిసారిగా ముఖ్యమంక్రతిగా ప్రమాణ స్వీకారం చేశార న్నారు. ఇప్పటి వరకు చీపురుపల్లి కేంద్రానికి సుమారు 12 సార్లు చంద్రబాబునాయుడు పర్యటించరన్నారు. చంద్రబాబునాయుడు పాలనలో కొత్త ఒరవడికి నాంది పలికారన్నారు. రాజకీయ చాణుక్యునిగా పేరుగాంచిన చంద్రబాబు దేశంలో పెద్దలందరినీ కలిసిన మేధావి అన్నారు. నదుల అనుసంధానం కోసం తాపత్రయపడుతూ ఆ దిశగా ప్రయాణం కొనసాగిస్తున్నారన్నారు. అప్పటిలో దేశ ప్రదాని పదవి అవకాశం వచ్చిన చంద్రబాబునాయుడు తిరస్కరించి రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి పదవిలో కొనసాగార న్నారు. అదేవిధంగా రాష్ట్ర సినిమా పరిశ్రమల తాతమ్మ కలలు సినిమా నుంచి సినీ రంగానికి అడుగుపెట్టిన నందమూరి బాలకృష్ణకు సినీ చరిత్రలో నేటితో యాభై ఏళుళ పూర్తయిందన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలోని చీపురుపలి ప్రద్యాన కేంద్రంలో బాలకృష్ణ సినిమాలు రికార్డులు సృష్టించాయన్నారు. నరసింహారెడ్డి 175 రోజులు డిక్టరర్ 112 రోజులు నరసింహనాయుడు వంద రోజులు లక్ష్మీనరసింహ వంద రోజులు సింహ వందర రోజులు చీపురుపల్లిలోనే విజయవంతంగా ప్రదరిర్శంచేయన్నారు. ఈ సమావేశంలో బాలకృష్ణ అభిమాన సంఘ అధ్యఒఉడు ఎమ్మెస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా దృశ్య భాష పుస్తక ఆవిష్కరణ



సాలూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : సాలూరు పట్టణంలో ఉన్న ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆదివారం ఉదయం 89వ సాహిత్య కార్యక్రమాన్ని సాహితి మిత్ర గుండె బృందం వేడుకగా నిర్వహించగా టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఆర్.పి.భంజ్‌దేవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం అధ్యక్షత బి.రామారవు వ్యవహరించగా జ్యోతి ప్రజ్వలనం గావించారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నాగంశెట్టి ఉమామహేశ్వరరావు రాసిన 33 పుస్తకాన్ని దృశ్య భాష పుస్తకాన్ని భంజ్‌దేవ్ చేతుల మీదుగా ఆవిష్కరించి అలాగే వ్యాసరచన విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. అంతేకాకుండా పలు సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకగా జరిగాయి. వ్యవస్థాపిక అద్యక్షులు జె.బి తిరుమలాచార్యులు, శ్రీను, శ్రీనివాస్ గణపతి చందు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రెవెన్యూ సదస్సులు



రామభద్రపురం, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త : ఈ నెల 2వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ ఆకుల సులోచనారాణి తెలిపారు. ఆమె కార్యాలయంలో మాట్లాడుతూ మండలంలో 32 రోజుల పాటు ఈ రెవెన్యూ సదుస్సులు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ సదస్సుల్లో రీ సర్వేలో వచ్చిన తప్పులను సరిచేయడం, పాసుపుస్తకాల్లో వచ్చిన వివిధ సమస్యలపై చర్చిస్తామన్నారు. ప్రస్తుతం వర్షాలు ఎక్కువగా కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు



మక్కువ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : మండలంలోని ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఆదివారం కురిసిన భారీ వర్షానికి మార్కొండపుట్టి నుంచి నంద, తుండ వెళ్ళే రహదారిలో ఉన్న చిట్టి గెడ్డ ఉదృతంగా కాజువేపై నుంచి నీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చిట్టిగెడ్డపైన నిర్మించిన కాజ్‌వే కూడా శిథిలావస్థకు చేరిపోయి గుంతగా ఏర్పడింది. నాలుగు సంవత్సరాల క్రితం పూర్తిగా పాడైన కాజ్‌వేకు స్థానిక రైతులందరూ చందాలు వేసుకుని సిమ్మెంట్ కాంక్రీట్ కూడా చేయించారు. మరమ్మతు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం లేదు. కాజ్‌వే మీద నుంచి ఏ మాత్రం నీరు ప్రవహించిన ఎక్కడ ఏ గుంత ఉందో తెలియక దాని గుండా ప్రయాణించడానికి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు ప్రభుత్వం చొరవ చూపించి చిట్టి గెడ్డపైనే వంతెన నిర్మించి సుమారు 20 గిరిజన గ్రామాలకు రహదారి సమస్య లేకుండా చూడాలని ఆప్రాంత వాసులు కోరుతున్నారు.

## భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు



లక్కవరపుకోట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : వాయుగుండం వల్ల కలిగే అధిక వర్షాల వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు విపత్తు నియంత్రణ నిర్వహణ కోసం నేడు మండల రెవెన్యూ ఆఫీసర్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించామని తహశీల్దార్ ప్రసాదరావు తెలిపారు. ఈ సమావేశం ఎంపిడిఒ పాటు మిగత మండల స్థాయి అధికారులు పాల్గొన్నారని ఈ సందర్భంగా వర్షాల వల్ల గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు తెలుసుకునేందుకు సచివాలయ రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉండేలా సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ భారీ వర్షాలకు తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

## తుఫాన్‌కు అప్రమత్తమైన విద్యుత్ అధికారులు



గరుగుబిల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా బారీ వర్షాలతో పాటు గాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో విద్యుత్ శృాఖకు సంబందించి అప్రమత్తంగా ఉన్నామని మండల విద్యుత్ శాఖ ఏఈ బొంతాడ శంకరరావు తెలిపారు. తుఫాన్ కారణంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పరిశీలించిన అనంతరం మండల కేంద్రంలని విద్యుత్‌శాఖ కార్యాలయంలో ఆదివారం స్థానిక విలేకర్లతో మాట్లాడారు. తుఫాన్ కారణంగా గాలులు వీచ్చే అవకాశం ఉన్నందున ఏ గ్రామంలోనైనా విద్యుత్ స్తంభాలు విరిగిన వైర్లు తెగిన తక్షణమే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించడంతో పాటు అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే గ్రామస్థాయి విద్యుత్ శాఖాధికారులు తెలియజేశామన్నారు. తుఫాన్ కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. విద్యుత్ స్తంభాలను సిద్దంగా ఉంచామన్నారు. అదేవిధంగా ఏ గ్రామంలోనైనా విద్యుత్ వైర్లు తెగితే తక్షణమే సమాచారం అందించాలని ఏఈ శంకరరావు తెలిపారు.

## నేలకొరగడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం



మక్కువ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : మక్కువ పంచాయతీ డబ్బూరువలస గ్రామ సమీపంలో ఉన్న హోలీక్రాస్ ప్రదాన ద్వారం నందు విద్యుత్ స్తంభం ఒకవైపునకు ఒరిగిపోయి పడిపోవడానికి సిద్దంగా ఉంది. మొత్తం హోలీక్రాస్ హాస్టలో సుమారు 600 మంది వరకు స్కూల్ పిల్లలు ఉంటున్నారు. స్కూల్‌కు పిల్లలను హోలీ క్రాస్ సంస్థ వారు బసుసలో తీసుకెళుతూ ఉంటారు. ఈ క్రమంలో బస్సు గేడు నుంచి బయటకు వచ్చేటప్పుడు లోపలికి వెళ్ళే టప్పుడు బస్సు పై భాగానికి విద్యుత్ వైరు తగిలే అవకాశం ఉంది. బస్సు పై భాగానికి విద్యుత్ వైర్లు తగిలితే ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందోనని పిల్లలు, సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. ఎటువంటి ప్రమాదం జరగకముందే విద్యుత్ సిబ్బంది చొరవ తీసుకుని సమస్య పరిష్కరించాల్సిందిగా పలువురు కోరుతున్నారు.

## చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణం అమోఘం





శృంగవరపుకోట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణం అమోఘమని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. 1995 సెప్టెంబర్ 1న మొట్టమొదటిగా టీడీపీ పార్టీ నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణం స్వీకారం చేశారని నేటితో 30 ఏళ్లఆ చంద్రబాబు ముఖ్యమంత్రి పీఠాన్ని అదిరోపించారని ఆమె కొనియాడారు. అప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చంద్రబాబు ఎన్నో సేవలు అందించారని తెలిపారు. చంద్రబాబు పరిపాలన చూసి దేశంలోనే చాలా మంది రాష్ట్ర ముఖ్యమంత్రులు ఆయన బాటలో నడుచుకున్నారని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఇంకా మంచి సేవలు అందించాలని కోరుకుంటున్నామని ఎమ్మెల్యే లలితకుమారి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజలు అభివృద్ధి కోసం చంద్రబాబు తాపత్రయం



చీపురుపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలుగు ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని నిరంతరం తాపత్రయపడతారని విజయనగరం జిల్లా టీడీపీ అధక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. చీపురుపల్లిలో ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ 1995 సెప్టెంబర్ 1న ఉమ్మిడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు తొలిసారి ప్రమాణ స్వీకారం చేసి 29 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారన్నారు. చంద్రబాబు భవిష్యత్ అవసరాలు కోసం ఆలచన చేసే మంచి ఆలోచన కలిగిన నాయకుడని కొనియాడారు. చంద్రబాబు తెలుగు రాష్ట్రాల ప్రజల ప్రయోజనాల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడన్నారు. దేశ రాజకీయాలను ప్రభావితం చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. హైదరాబాబును అభివృద్ధి చేసి సైబరాబాద్ సృష్టించిన ఘనత చంద్రబాబుకి దక్కుతుందన్నారు. పరిపాలన శాంతియుత వాతావరణంలో కొనసాగించి మంచి పాలన దక్షుడని నిరూపించుకున్నారన్నారు. భోగాపురం విమానాశ్రయం, గిరిజన విశ్వవిద్యాలయం జిల్లాకు మంజూరు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.

## స్వర్గీయ వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలకు హాజరు కావాలి



రామభద్రపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : దివంగత నేత స్వర్గీ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి వేడుకలను అన్ని స్థాయిల్లో ఉన్న నాయకులు రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించాలని మాజీ ఎమ్మెల్యే శంబంగి చిన అప్పలనాయుడు కార్య కర్తలకు, అభిమానులకు విజ్ఞప్తి చేశారు. మున్సి పల్, మండల స్థాయిలో కూడా విగ్రహాలకు నూతన రంగులతో అలంకరించాల్సిందిగా ఆయన కోరారు.

## గుమ్మడిగెడ్డ నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే జగదీశ్వరి



కురుపాం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త : గుమ్మిడిగెడ్డ ప్రధాన కాలువ నీరు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి విడుదల చేశారు. ఆదివారం కురుపాం నియోజకవర్గంలో గల గుమ్మిడిగెడ్డ ఆనకట్ట సాగునీరు విడుదల చేసిన వాటిలో ప్రధానమైన కురుపాం మండలంలోని సీతంపేట గ్రామం గుమ్మిడి గెడ్డ ప్రదాన కాలువ సాగునీరు విడుదల చేశారు. ఈ ఆనకట్టలో ఉండే భూములకు చివర ఆయకట్టు వరకు నీరు అందిస్తామని రైతులకు భరోసా ఇస్తూ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి విరేష్‌చంద్రదేవ్, కురుపాం మండల కన్వీనర్ కొండయ్య, మండల నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాఠశాలలు, కళాశాలలకు సెలవు

విజయనగరం, సెప్టెంబర 1 ప్రభాతవార్త ప్రతినిధి : రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో ముందు జాగ్రత్త చర్యగా ప్రభుత్వం నేడు విద్యా సంస్థలకు శెలవు ప్రకటించింది. ఈ మేరకు సోమవారం జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు, ఇతర ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలను మూసివేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## తుపాకీతో దోపిడీకి పాల్పడిన దుండగులు అరెస్టు



గరివిడి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : తుపాకీతో బెదిరించి దోపిడీకీ యత్నించిన కేసును పోలీసులు చేదించారు. గరివిడిలో సంచలన సృష్టించిన కేసులో దుండగులను పోలీసులు అత్యంత చాకచక్యంగా పట్టుకుని అరెస్టు చేశారు. గరివిడి మండల అప్పన్నవలస రహదారిలో గత నెల 21 రాత్రి దారి కాసి బైకుపై వెళుతున్న రాజాంకి చెందిన హుస్సేన్ మాలిక్‌పై దుండగలు తుపాకీతో కాల్పులకి ప్రయత్నించారు. బంగారు నగలు చోరికి యత్నించారు. కేసులో నిందితులు తప్పించుకుని పారిపోయారు. అయితే పోలీసులు ఈ కేసుని ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిందితులను పట్టుకుని అరెస్టు చేశారు. బాదితుడు హుస్సేన్ మాలిక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముబారక్ ముల్లా, షఫీర్, నరసీర్‌లను ఆదివారం అరెస్టు చేశారు. ఈ మేరకు గరివిడి పోలీస్టేషన్‌లో బొబ్బిలి డిఎస్పీ శ్రీనివాసరావు కేసు వివరాలు వెల్లడించారు. సమావేశంలో సి.ఐలు శంకరరావు, సత్యనారాయణ, గరివిడి ఎస్.ఐ ఎల్.దామోదరరావు పాల్గొన్నారు. కాగా మరో ఇద్దరు నిందితులను అరెస్టు చేయాల్సి ఉందన్నారు.

## వైఎస్ఆర్ 15వ వర్ధంతి ఘనంగా చేపట్టాలి

### - మాజీ ఎమ్మెల్యే బొత్స



గజపతినగరం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 15వ వర్ధంతి సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వ హించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నర్సయ్య పిలుపునిచ్చారు. ఈమేరకు ఆయన ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని మండల పార్టీ అధ్యక్షుడు ఎంపిపిలు, జడీపటీసీలు, ఎంపటిసిలు, సర్పంచ్‌లకు పలు సూచనలు చేశారు. గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలను శుభ్రపరిచి రంగులు వేసి అలంకరణ చేయాలన్నారు. అలాగే ప్రతి చోట పూలమాలతో నివాళులు అర్పించడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని, రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేయాలని కోరారు.

## తుఫాన్ పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి



గరుగుబిల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : వాయుగుండం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఈ మేరకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా ఉండేలా మండల అధికా రులు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక అధికారి ఓ ప్రభాకరరావు అన్నారు. తుఫాన్ కారణంగా ఆదివారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో పర్యటించడంతో పాటు తోటపల్లి ప్రాజెక్టు వద్ద మండల ఇన్‌చార్జి తహశీల్దార్ పి.సత్యలక్ష్మికుమార్‌తో కలిసి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తోటపల్లి ప్రాజెక్టు వద్ద నీటి ప్రవాహం పెరిగితే ఎప్పటికప్పుడు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సమాచారంను అందించాలని పేర్కొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లోని పక్కా కాలువల్లో నీరు విలువ ఉంచకుండా ఉండేలా తగు చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. తుఫాన్ కారణంగా వర్షాలు కురుస్తుండటంతో మండల తహశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని మండల ఇన్‌చార్జి తహశీల్దార్ వల్లూరి సత్యలక్ష్మికుమార్ తెలిపారు. నాగవళి నదిలో నీటి ప్రవహం అధికంగా ఉనన నేపథ్యంలో నదిని దాటడం నిషేధించడమైందని పేర్కొంటూ తోటపల్లి ప్రాజెక్టు వద్ద అధికారులు ఫ్లెక్సిని ఏర్పాటు చేశారు. పరిశీలనలో మండల ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్.జె.ఈ గోపి, గౌరీశంకరరావు, మండల రెవెన్యూ పరిశీలకులు మండంగి కృష్ణ, గ్రామ రెవెన్యూ అధికారులు రామకృష్ణ, జోజి, పోలీసు సిబ్బంది మందరాడ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలపై అంతా అప్రమత్తం..

విజయనగరం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త ప్రతినిధి : భారీ వర్షాలు కారణంగా జిల్లాలో ఎటువంటి నష్టం వాటిల్లకుండా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు అధికారులు క్షేత్రస్థాయికి తరలి వెళ్ళారు. మండల నోడల్ అధికారులంతా శనివారం నుంచి మండలాల్లోనే ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. తాగునీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకున్నారు. సురక్షిత నీరు అందించేందుకు ప్రత్యేక ఏరాపట్లు చేశారు. పలు గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఇంటింటిక వెళ్ళి వ్యాధులపై సర్వే ప్రారంభించారు. తీర ప్రాంతాల్లో అధికారులు నిరంతరం సముద్ర ఈరాన్ని, అలలు తీవ్రతను పర్యవేక్షిస్తున్నారు. ఎప్పటిప్పుడు జిల్లా కేంద్రానికి సమాచారం అందజేస్తున్నారు. వర్షాలు దృష్టిలో పెట్టుకుని వ్యాధులు ప్రబల కుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. హుటాహుటీన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించారు. కాలువలను యుద్ధ ప్రాతిపదికన శుభ్రం చేయిస్తున్నారు. వ్యాధుల నివారణ పట్ల గ్రామాల్లో ప్రజలకు చైతన్యం కలిగిస్తున్నారు. గడ్డలు, వాగులు, నదులు పొంగి ప్రవహిస్తుండటంతో, ఇరిగేషన్ అధికారులు రంగంలోకి దిగారు. చెరువులు వద్ద గండ్లు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. కాజ్‌వే, వంతెనల వద్ద కాపలా పెట్టారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. జిల్లా డివిజన్, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు పని చేస్తున్నాయి. జిలా కలెక్టర్.బి.ఆర్అంబేద్కర్ జాయింట్ కలెక్టర సేతు మావన్ ఎప్పటిప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ అవసరమైన ఆదేశాలను జారీ చేస్తున్నారు.

## ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలు



బొబ్బిలి, సెప్టెంబర్1, ప్రభాతవార్త : రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె పవన్‌కళ్యాన్ పుట్టిన రోజువేడుకలు రాష్ట్ర ప్రచార కార్యదర్శి బాబుపాలూరి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక జన సేన కార్యలయం ఆవరణలో ముందుగా రక్తధాన శిభిరం ఏర్పాపు చేసి 50 యూనిట్లు రక్తం సేకరించారు. అనంతరం పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర అద్యక్షత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వివిద వక్తలతో పవన్‌కళ్యాన్ నెలిమర్ల ఎమ్మెల్యే లోకం మాదవి , బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకెరంగారావు, కురుపాం ఎమ్మెల్యే తోయక రాజేశ్వరి , పట్టణప్రముఖులు,తో భారీ సాంస్రుకత కార్యక్రమాలెఉ నడుమ బాబుపాలూరి అట్టహసంగా ఏర్పాట్లు చేసారు. పవన్‌కళ్యాన్‌మొక్క గొప్పనతనాన్ని వేనోళ్ళచాటి చెప్పారు.

## పారసాం హైస్కూల్ హెచ్ఎం తిరుపతిరావు హఠాన్మరణం

### - జిల్లా క్రీడాకారుల్లో విషాదం



నెల్లిమర్ల,సెప్టెంబరు 1 ప్రభాతవార్త : మండలంలోని పారసాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దన్నాన తిరుపతిరావు (58) గుండెపోటుతో శనివారం రాత్రి మృతి చెందారు. విజయనగరం తోటపాలెం ప్రాంతంలో నివసిస్తున్న ఆయన శనివారం సాయంత్రం తను ఉంటున్న అపార్ట్‌మెంటు వద్ద ఒక సమావేశంలో పాల్గొని ఒంట్లో నలతగా ఉందంటూ కుటుంబీకులకు చెప్పి విజయనగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. అనంతరం వైద్యులు విశాఖ ఆసుపత్రికి రిఫర్ చేయడంతో విశాఖ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతుండగా తీవ్ర గుండె పోటుకు గురై మృతి చెందారు. ఆయన స్వస్థలం పార్వతీపురం మన్యం జిల్లా మండల కేంద్రం పాచిపెంట. ఆయనకు భార్య శోభ,ఇద్దరు వివాహిత కుమార్తెలు ఉన్నారు.1989లో వ్యాయామ ఉపాధ్యాయుడుగా ఉద్యోగంలో చేరిన అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు స్థాయికి చేరుకున్నారు. ఆయన పనిచేసిన ప్రతి పాఠశాలలోనూ క్రీడాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి కృషి చేసి ప్రశంసలు అందుకున్నారు. ఆయన మరణ వార్తతో జిల్లాలోని ప్రధానోపాధ్యాయులతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్‌లు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం ఆయన మృతదేహాన్ని స్వగ్రామం పాచిపెంట తరలించి అక్కడ అంత్యక్రియలు నిర్వహించారు. తిరుపతిరావు మృతి పట్ల రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి టివి భగవాన్‌దాస్‌తో పాటు జిల్లా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సూరిబాబు, కెవిఎన్ రాజు (చిన్నారి), కృష్ణంరాజు, కబడ్డీ, ఖోఖో అసోసియేషన్ ప్రతినిధులు, జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం నాయకులు, వ్యాయామ ఉపాద్యాయులు సంఘం నాయకులు, పిజికల్ డైరెక్టర్ల సంఘం నాయకులు, నెల్లిమర్ల ఎంఇఓలు ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి,ఈపు విజయ్ కుమార్, పారసాం గ్రామ సర్పంచ్ గొలజాన నారాయణరావు, ఎంపీటీసీ సంగంరెడ్డి జగన్నాధం, పారసాం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సంతాపం తెలిపారు.

2-9pg10.qxd:2-9pg10.qxd 1/1/02 5:45 AM Page 1





## శరత్ గెలిచినా గోవా చేతిలో చెన్నై ఓటమి

**ఢిల్లీ:** ఆల్టిమేట్ టేబుల్ టెన్నిస్ (యూటీటీ) లీగ్‌లో గోవా ఛాలెంజర్స్ రెండో విజయాన్ని నమోదు చేసింది. చెన్నైలో జరిగిన మ్యాచ్‌లో గోవా 9-6తో చెన్నై లయన్స్‌పై గెలుపొందింది. సొంతగడ్డపై శరత్ కమల్ 2-1 (11-6, 11-10, 6-11)తో మిహాయి బొబోసికాపై గెలుపొందినప్పటికీ సహచరుల వైఫల్యంతో చెన్నైకి నిరాశ తప్ప లేదు. ఇక మహిళల సింగిల్స్‌లో సకుర మొరి 2-1 (11-9, 11-9, 9-11)తో గోవాకు చెందిన యాంగ్జీ లియూపై గెలిచి చెన్నై ఆధిక్యాన్ని రెట్టింపు చేసింది. కానీ తర్వాతి మ్యాచ్‌ల్లో చెన్నై ప్లేయర్లు వరుసగా ఓడిపోయారు. రెండో పురుషుల సింగి ల్స్ మ్యాచ్‌లో గోవాకు చెందిన హర్‌మత్ దేశాయ్ 2-1 (6-11, 11-7, 11-5)తో జులెస్ రోలం డ్‌పై గెలిచాడు. కాగా మిక్స్‌డ్ డబుల్స్‌లో శరత్-సకుర జోడీ 0-3 (9-11, 10-11, 7-11)తో గోవాకుచెందిన హర్‌మత్ దేశాయ్-యాంగ్జీ లియో జంట చేతిలో పరాజయం చెందింది. రెండోమహి ళల సింగిల్స్‌లోగోవాకు చెందిన్ యశస్విని ఘోర్పడే 2-1 (11-5, 11-8, 3-11)తో మౌమ దాస్‌పై గెలుపొందడంతో చెన్నైఓటమిపాలైంది. మరో పోరులో బెంగుళూరు స్మాషర్స్ 9-6తో అహ్మదాబాద్ ఎస్‌జీ పైపర్స్‌పై గెలిచింది. పురుషుల సింగిల్స్‌లో బెంగుళూరుకు చెందిన ఆంథోని అమల్‌రాజ్ 1-2 (9-11, 10-11, 11-10)తో బార్డెట్ చేతిలోను, మహిళల సింగిల్స్‌లో బెంగుళూరుకు చెందిన మనిక బత్రా 1-2 (11-7, 9-11, 7-11)తో బెర్నాడెట్ సాక్స్ చేతిలోఖంగుతిన్నారు.తర్వాత మిక్స్ డ్ డబుల్స్‌లోనూ అల్వరొరొబెల్స్-మనిక జోడీ 1-2(3-11,11-7,8-11)తో మునుశ్ షా-బెర్నాడెట్ సాక్స్ జంట చేతిలో పరాజయం చెందింది. ఈ దశలో పురుషుల సింగిల్స్‌లో బెంగుళూరుకు చెందిన అల్వరో రొబెల్స్ 3-0 (11-8, 11-7, 11-8)తో మనుశ్ షాపై, మహిళల సింగిల్స్‌లో బెంగుళూరుకు చెందిన లిలి జాంగ్ 3-0 (11-5, 11-8, 11-10)తో క్రిత్విక సిన్హా రాయ్‌పై ఒక్క గేమ్ కూడా ఓడిపోకుండా గెలుపొందడంతో బెంగుళూరు విజయం సాధించింది.

## ఇంటర్ ఫుట్‌బాల్ కప్‌కు హైదరాబాద్ సిద్ధం

**ఢిల్లీ:** ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (ఎఐఎఫ్‌ఎఫ్), తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ సంయుక్తంగా నిర్వహించనున్న ఇంటర్ కాంటినెంటల్ ఫుట్‌బాల్ కప్-2024కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ టోర్నమెంట్‌లో భారత్‌తో పాటు, సిరియా, మారిషస్ దేశాలు పాల్గొంటున్నాయి. ఈ నెల 3వ తేదీన ఇండియా, మారిషస్ మధ్య, 6వ తేదీన మారిషస్, సిరియా మధ్య, 9వ తేదీనన ఇండియా. సిరియా మధ్య ఈ టోర్నమెంట్ జరుగనుంది. ఇందు కోసం స్పోర్ట్స్ అథారిటీ గచ్చిబౌలి స్టేడియంలో అవసరమైన ఆధునీకరణ పనులు చేపట్టింది.

## ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో విధ్వంసం

### సన్ రైజర్స్ హైదరాబాద్ రికార్డుకు బ్రేక్



**ఢిల్లీ:** ఢిల్లీ ప్రీమియర్ లీగ్ -2024లో సిక్సర్ల మోత మోగింది. ఈ లీగ్‌లో భాగంగా అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా నార్త్ స్ట్రయికర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సౌత్ ఢిల్లీ సూపర్ స్టార్జ్ టీమ్ బ్యాటర్లు ఆయుష్ బదోని, ప్రియాన్ష్ ఆర్య విధ్వంసం సృష్టించారు. ఈ ఇద్దరు యువ ఆటగాళ్లు మెరుపు సెంచరీలతో చెరేగారు. ప్రత్యర్థి బౌలర్లను ఉతికారేశారు. బదోని 55 బంతుల్లో 8 ఫోర్లు, 19 సిక్స్‌లతో 165 పరుగులు చేయగా, ఆర్య 50 బంతుల్లో 10 ఫోర్లు, 10 సిక్స్‌ల సాయంతో 120 పరుగులు చేశాడు. ఇక వీరిద్దరి సంచలన ఇన్నింగ్స్‌ల ఫలితంగా సౌత్ ఢిల్లీ సూపర్ స్టార్జ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 308 పరుగుల భారీ స్కోరు చేసింది. ఇక ఈ మ్యాచ్‌లో భారీ స్కోరు చేసిన సౌత్ ఢిల్లీ సూపర్ స్టార్జ్ జట్టు ఓ అరుదైన ఘనతను తమ పేరిట లిఖించుకుంది. టీ20 క్రికెట్‌లో అత్యధిక స్కోర్ సాధించిన రెండో జట్టుగా సూపర్ స్టార్జ్ రికార్డుల కెక్కింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024లో ఎస్‌ఆర్‌హెచ్ రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుపై 283 పరుగుల భరీ స్కోరు చేసింది. ప్రస్తుత ఢిల్లీ ప్రీమియర్ లీగ్ టోర్నీ సందర్భంగా జరిగిన ప్రస్తుత మ్యాచ్‌లో 308 పరుగులు చేసిన సౌత్ ఢిల్లీ సూపర్ స్టార్జ్ టీమ్ సన్ రైజర్స్ హైదరాబాద్ రికార్డును బ్రేక్ చేసింది.

# ప్రో కబడ్డీ లీగ్‌కు రెడీ

### వచ్చే నెల 18 నుండి కూత.. టిజి, ఎపికి ప్రాతినిధ్యం నిల్

### 118 మంది ప్లేయర్లను కొన్న 12 ఫ్రాంచైజీలు

### ఒక్క స్థానిక ఆటగాడినీ తీసుకోని తెలుగు టైటాన్




**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ప్రో కబడ్డీ లీగ్-11 సీజన్‌కు రంగం సిద్ధమైంది. అక్టోబరు 18వ తేదీ నుండి మళ్లీ కబడ్డీ కూత సందడి చేయనుంది. ఇప్పటికే ఈ సీజనుకు సంబంధించి తాజాగా జరిగిన వేలం కూడా పూర్తయింది. స్టార్ ఆటగాళ్ల కోసం ఫ్రాంచైజీలు కోట్ల రూపాయలను కురిపించాయి. లీగ్ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా ఈ సారి 8 మంది కబడ్డీ ఆటగాళ్లు కోట్ల రూపాయలు పలికడం విశేషం. రెండు రోజుల పాటు సాగిన వేలంలో సచిన్ తన్వార్ అత్యధిక ధర దక్కించుకున్నాడు. ఈ వేలంలో 12 ఫ్రాంచైజీలు మొత్తం 118 మంది ఆటగాళ్లను కొనుగోలు చేశాయి. అయితే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన కబడ్డీ ప్లేయర్లకు ఈసారి కూడా నిరాశే ఎదురైంది. ఒక్క ఆటగాడిని కూడా వేలంలో ఫ్రాంచైజీలు కొనుగోలు చేయలేదు. గత ఏడాది కూడా ఈ రెండు రాష్ట్రాల నుండి ఒక్కరు కూడా ప్రో కబడ్డీ లీగ్‌లో ప్రాతినిధ్యం వహించ లేదు. కాగా ప్రోకబడ్డీ టోర్నలో హర్యానా రాష్ట్రానికి చెందిన ఆటగాళ్లదే పూర్తి ఆధిపత్యం నడుస్తోంది. ఆ రాష్ట్రం నుండి అత్యధికంగా 106 మంది ఆటగాళ్లు ఈ ప్రో కబడ్డీ టోర్నీలో భాగమయ్యారు. ఆ తర్వాత మహారాష్ట్ర నుండి 39 మంది, తమిళనాడు నుండి 22 మంది, ఉత్తరప్రదేశ్ నుండి 21 మంది కబడ్డీ ప్లేయర్లు ఈ ఫ్రాంచైజీ లీగ్‌లో పాల్గొనబోతున్నారు. అయితే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి ఒక్క కబడ్డీ ప్లేయర్ కూడా ఈ లీగ్‌లో పాల్గొనే అకాశాన్ని అందుకోలేకపోయారు. చివరకు జమ్మూ కశ్మీర్ నుండి కూడా ఇద్దరు ప్లేయర్లు ఎంపిక అవ్వగా, బీహార్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, ఉత్తరాఖండ్ నుండి ఒక్కొక్కరు ప్రాతినిధ్యం వహిస్తు న్నారు. అయితే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలుగు టైటాన్స్ ఫ్రాంచైజీ కూడా ఈ రెండు రాష్ట్రాల నుండి ఒక్క ప్లేయర్‌ను తీసుకోలేదు. లోక్ టాలెంట్‌ను ప్రోత్సహించాల్సిన సొంత ఫ్రాంచైజీ స్థానిక ఆటగాళ్లను పట్టించుకోకపోవడంపై అభిమానుల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్నాయి. సాంప్రదాయ క్రీడ అయిన కబడ్డీలో కూడా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రాతినిధ్యం లేకపోవడం ఏమిటని అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు క్రీడాకారుల కోసం అత్యధిక ప్రాధాన్యత నిస్తూ భారీ ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నాయని చెబుతున్నా, ప్రో కబడ్డీ లీగ్‌లో స్థానికంగా ఉన్న ఒక్క ప్లేయర్ కూడా లేకపోవడం ఏమిటని నిలదీస్తున్నారు. పల్లె క్రీడ అయిన కబడ్డీకి సరైన ప్రోత్సాహం లభించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాఠశాల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో సరైన టోర్నీలు నిర్వహించకపోవడం, కబడ్డీ అసోసియేషన్లు అన్నీ రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారడంతో నైపుణ్యం కలిగిన ఆటగాళ్లకు ప్రోత్సాహం లభించడం లేదని, అందువల్లే వేలంలో టిజి, ఎపి రాష్ట్రాలకు చెందిన వారిని కొనుగోలు చేసేందుకు ఫ్రాంచైజీలు ఇష్టపడ లేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ రెండు రాష్ట్రాల నుండి ప్రో కబడ్డీ లీగ్‌లో అసలు ప్రాతినిధ్యమే తెరమరుగైందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఛాంపియన్లకు భారీ నగదు, ప్రోత్సహాకాలను అందించే బదులు మట్టిలో మాణిక్యాలను వెలుగులోకి తీసుకొచ్చే కార్యక్రమాలపై దృష్టిసారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## బంగ్లాపై పాక్ 12 పరుగుల స్వల్ప ఆధిక్యం

**ఢిల్లీ:** రావల్పిండిలో పాకిస్థాన్, బంగ్లాదేశ్ మధ్య జరుగుతున్న రెడో టెస్టు ఆసక్తికరంగా సాగుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో పాకిస్థాను 274 పరుగులకు కట్టడి చేసిన సంతోషం బంగ్లాకు దక్క లేదు. బంగ్లాపై (262) పాక్ 12 పరుగుల స్వల్ప ఆధిక్యతతో పాక్ కొనసాగుతోంది తొలి సెషన్‌లో పాక్ పేసర్ ఖుర్రమ్ షెహ్‌జాద్ విజృంభణకు బంగ్లా టాపార్డర్ కుప్పకూలింది. అయితే ఓ వైపు వికెట్లు పడుతున్నా లిట్టన్ దాస్ (138) మొండిగా పోరాడాడు. మెహిదీ హసన్ మిరాజ్ (78)తో కలిసి పాక్ బౌలర్లపై ఎదురుదాడికి దిగి సూపర్ సెంచరీతో జట్టును ఆదుకున్నాడు. కానీ అఘా సల్మాన్ అతడిని వెనక్కి పంపాక బంగ్లా ఇన్నింగ్స్ 262 వద్దే ముగిసింది. దాంతో ఆతిధ్య పాకిస్థాన్‌కు 12 పరుగుల ఆధిక్యం లభించింది. ఇక సిరీస్ విజేతను నిర్ణయించే రెండో టెస్టులో బౌలర్ల ఆధిపత్యం నడుస్తోంది. మూడో రోజు తొలి సెషన్‌లోనే బంగ్లాకు ఆదిలోనే షాక్ తగిలింది. పేసర్ ఖుర్రమ్ బుల్లెట్ బంతులతో వణికించి తొలి మూడు వికెట్లు పడగొట్టాడు. తొలు ఓపెనర్ జకీర్ హసన్ (1)ని బౌల్డ్ చేసిన ఖుర్రమ్, 5 పరుగుల వ్యవధిలోనే మరో ఓపెనర్ షద్మమ్ ఇస్లామ్ (10)ను దొరబుచ్చుకున్నాడు ఆ షాక్ నుండి తేరుకునే లోపే కెప్టెన్ నజ్ముల్ హుసేన్ శాంటో (4)ను బౌల్డ్ చేసి బంగ్లాను ఒత్తిడిలోకి నెట్టాడు. మరో ఎండ్‌లో మిర్ హమ్జా సైతం చెలరేగగా 26 పరుగులకే బంగ్లా సగం వికెట్లు కోల్పోయింది. సగం మంది డగౌట్ చేరినా లిట్టన్ దాస్ అధైర్యపడ లేదు. దూకుడుగా ఆడుతూ పాక్ బౌలర్ల ఎత్తులను చిత్తు చేశాడు. మిరాజ్‌తో కలిసి బంగాన స్కోర్ బోర్డును ఉరికించాడు. అయితే ఖుర్రం డేంజరస్ మిరాజ్‌ను ఔట్ చేసి పాక్‌కు బ్రేకిచ్చాడు. దాంతో వీళ్లిద్దరి 165 పరుగుల భాగస్వామ్యానకి తెరపడింది.



## 17 పరుగులకే మంగోలియా ఆలౌట్

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) పురుషుల టీ 20 ప్రపంచ కప్ ఆసియా క్వాలిఫైయర్‌లో రెండో అత్యంత చెత్త రికార్డు నమోదైంది. ఈ క్వాలిఫైయర్‌లో హాంకాంగ్, మంగోలియా జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన మంగోలియా జట్టు కేవలం 17 పరుగులకే ఆలౌట్ అయింది. టీ20 క్రికెట్‌లో రెండో అత్యల్ప స్కోరు ఇన్నింగ్స్‌ను ముగించిన రికార్డును నెలకొల్పింది. మలేషియాలోని కౌలాలంపూర్‌లో జరుగుతున్న ఐసీసీ పురుషుల టీ20 ప్రంచ కప్ మ్యాచ్‌లో హాంకాంగ్, మంగోలియా జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన మంగోలియా జట్టు అత్యంత తక్కువగా కేవలం 17 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ మ్యాచ్‌లో హాంకాంగ్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. తదనుగుణంగా తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన హాంకాంగ్ జట్టుకు తొలి ఓవర్ నుంచే పెవిలియన్ పరేడ్ మొదలైంది. అయితే జట్టు మొత్తం 14.2 ఓవర్లు ఆడినా 20 పరుగులు కూడా చేయ లేకపోయింది. ఈ సమయంలో మంగోలియాకు చెందిన నలుగురు ఆటగాళ్లు ఖాతా తెరవలేకపోయారు. మంగోలియా తరపున మోహన్ వివేకానంద గరిష్టంగా 5పరుగులు చేయగా, ముగ్గురు ఆటగాళ్లు 2 పరుగులు, మరో ముగ్గురు బ్యాటర్లు 1 పరుగు చొప్పున స్కోరు చేశారు. మంగోలియా జట్టును ఇంత తక్కువ స్కోరుకు ఆలౌట్ చేయడంలో హాంకాంగ్ టీమ్ పేసర్ల సహకారం ముఖ్యం. జట్టు తరపున ఎహ్సాన్ ఖాన్ 3 ఓవర్ల్లు వేసి 4 వికెట్లు తీయగా, యాసిమ్ ముర్తజా, అనాస్ ఖాన్ చెరో 2 వికెట్లు, ఆయుష్ శుక్లా, అతిక్ ఇక్బాల్ చెరో వికెట్ తీశారు. అలాగే హాంకాంగ్ తరపున ఆయుష్ శుక్లా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఈ మ్యాచ్‌లో ఆయుష్ 4 ఓవర్లు వేయడమే కాకుండా ఒక వికెట్ కూడా పడగొట్టాడు. ఇక మంగోలియా 17 పరుగుల అత్యంత స్వల్ప స్కోరును ఛేదించిన హాంకాంగ్ జట్టు 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 18 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా 1.4 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి ఛేదించింది. ఇక టీ20 క్రికెట్‌లో రెండో అత్యల్ప స్కోరు ఇన్నింగ్స్‌తో మంగోలియా జట్టు చెత్త రికార్డును నెలకొల్పింది. నిజానికి మంగోలియా పేరుతో మరో అత్యల్ప మొత్తం రికార్డు కూడా ఉండడం గమనార్హం. ఈ ఏడాది మే 18వ తేదీన జపాన్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ మంగోలియన్ జట్టు కేవలం 12 పరుగులకే ఆలౌట్ కావడం ద్వారా ఈ అవాంఛనీయ రికార్డు సృష్టించింది.

# టాటా ఈవీలకు చైనా బూస్ట్!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** ప్రముఖ కంపెనీ టాటా మోటార్స్ నుంచి విడుదలయ్యే వాహనాలకు దేశంలో ఎంతో ఆదరణ ఉంది. లేటెస్ట్ టెక్నాలజీ, అత్యుత్తమ ఫీచర్లతో విడుదలయ్యే ఈ కంపెనీ కార్ల కోసం విని యోగదారులు ఎదురు చూస్తుంటారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎలక్ట్రిక్ వాహనాల విభాగం లోకి ప్రవేశించి అనేక వాహనాలను విడుదల చేసింది. అయితే కొత్తగా ఈవీల బ్యాటరీ పనితీరును మెరుగు పర్చడానికి చర్యలు తీసుకుంది. దీనిలో భాగంగా చైనాకు చెందిన బ్యాటరీ సరఫరా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. టాటా మోటార్స్ తీసుకున్న ఈ



నిర్ణయం వెనుక అనేక వ్యూహాత్మక కారణాలున్నాయి. ప్రస్తుతం ఈవీల మార్కెట్‌లో విపరీతమైన పోటీ నెలకొంది. పోటీని తట్టుకునేందుకు కంపెనీ అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా టాటా ఈవీల అమ్మకాలు కూడా తగ్గిపోవడం దీనికి వెనుక ప్రధాన కారణం. ఆక్టిలియన్ పవర్ సిస్టమ్స్ అనేది చైనాలోని బ్యాటరీ ప్యాక్ తయారీ సంస్థ. దీని నుంచి తన ఈవీలకు బ్యాటరీలు కొనుగోలు చేయాలని టాటా మోటార్స్ నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకూ తన గ్రూప్ కంపెనీ అయిన టాటా ఆటోకాంప్ సిస్టమ్స్ లిమిటెడ్ నుంచి బ్యాటరీ ప్యాక్‌లను కొనుగోలు చేసేది. ఇప్పుడు ఆ నిర్ణయం మార్చుకుని చైనా సంస్థతో కలిసింది. టాటా కంపెనీకి చెందిన తాజా కర్వ్ కూపే ఎస్ యువిలో ఆక్టిలియన్ సంస్థ తయారు చేసిన లిథియం అయాన్ బ్యాటరీ ప్యాక్‌లు ఉన్నాయి. ఆ సంస్థకు కాలిఫోర్నియాలో ప్రధాన కార్యాలయం ఉంది. అలాగే అమెరికాతో పాటు మన దేశంలో పనిచేస్తోంది. ఎల క్ట్రిక్ వాహనాల మార్కెట్‌లో సవాళ్లను ఎదుర్కొనేం దుకు, ఇతర కంపెనీల నుంచి వస్తున్న పోటీని తట్టు కునేందుకు టాటామోటార్స్ తాజా నిర్ణయం తీసుకుం ది. అలాగే ఈ కంపెనీకి చెందిన మునుపటి మోడళ్ల లో బ్యాటరీఛార్జింగ్ తగ్గుదల వంటి సమస్యలు వచ్చా యి. వాటినిపరిష్కరించడంలో భాగంగా చైనా బ్యాటరీ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. కొత్త బ్యాటరీ ప్యాక్ డిజైన్లు, విభిన్న సెల్ రకాలను చేర్చ డం ద్వారా టాటా మోటార్స్ తన ఈవీల కు ప్రజల విశ్వసనీయతను మరింత పెంచడానికి ప్రయత్నిస్తోంది. ఈ కంపెనీ అనేక కొత్త ఈవీ మోడళ్ల ను పరిచయం చేయనున్నం దున, వాటి సాంకేతిక సామర్థ్యాలను మెరుగుపర్చ డానికి ఆక్టిలియన్ సంస్థతో కలిసిముందుకు సాగనుంది. చైనాకు చెందిన ఆక్టిలియన్ సంస్థ గతేడాది మన దేశం లోని పుణెలో2జిడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఉత్పత్తిని ప్రారంభించింది. ఈ సంస్థ అందించిన బ్యాటరీ ప్యాక్‌లను టాటా కర్వ్ ఈవీ 45కెడబ్ల్యూ హెచ్ వేరియంట్‌లో వినియోగిం చారు. అలాగే మరో చైనీస్ కంపెనీ ఈవీఈ అందించిన 15.2ఎహెచ్ సిలింద్రికల్ సెల్స్‌ను కూడా వాడారు. టాటా కర్వ్ ఈవీ 55కెడబ్ల్యూహెచ్ వేరి యంట్‌లో టాటా ఆటోకాంప్ నుంచి విడుదలైన బ్యాటరీ ప్యాక్‌ల ను ఉపయోగించడం కొనసాగుతుంది. వీటిలోచైనీస్ లిథియం -అయాన్ సెల్ ప్రొవైడర్ అయిన గోషన్ నుంచి విడు దలైన 105ఎహెచ్ ప్రిస్మాటిక్ సెల్స్‌ఉన్నాయి. ఇప్పటి వరకు టాటామోటార్స్ తన ప్యాసింజర్ ఈవీ బ్యాటరీ ప్యాక్‌లను టాటా ఆటో కాంప్ సిస్టమ్స్ జాయింట్ వెంచర్‌ద్వారా గోషన్ నుంచి సెల్‌లను ఉపయోగించి తయారుచేసింది. టాటామోటార్స్ తన స్టార్‌బస్ ఈవీకోసం ఆక్టిలియన్ బ్యాటరీ ప్యాక్‌లను రెండేళ్లుగా ఉపయోగిస్తున్నప్పటికీ, ప్రయాణీకుల ఈవీలోఉపయోగించడం ఇదే మొదటిసారి.

## గోల్డ్‌మన్ శాక్స్‌లో ఉద్యోగుల తొలగింపులు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ భారీ సంఖ్యలో ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సిబ్బంది వార్షిక పని తీరు సమీక్ష ప్రక్రియలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. మొత్తం ఉద్యోగుల్లో 3నుంచి 4శాతం మందిపై ఈ ప్రభావం పడనుంది. రానున్న కొన్ని వారాల్లో ఈ తొలగింపులను చేపట్టనుందని కంపెనీ వర్గాలు వెల్లడించినట్లు కొన్ని కథనాలు వెలువడుతున్నాయి. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులపై లేఆఫ్‌ల ప్రభావం పడనుంది. ఏకంగా 1300 మందికి పైగా ఉద్యోగులను తొలగించే యోచనలో ఉంది. ముఖ్యంగా నాసిరకం ప్రదర్శన చేసిన ఉద్యోగులపై తొలుత వేటు పడనుంది. గోల్డ్‌మన్ శాక్స్‌లో తొలగింపుల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని ఓ వైపు మార్కె ట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే ఈ విషయంపై సంస్థ ఏ ప్రకటనా జారీచేయలేదు. మహమ్మారి సమయంలో గోల్డ్‌మన్ శాక్స్ నాసిరకం పనితీరును కారణంగా చూపి పెద్దఎత్తున ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. తాజాగా రెండేళ్ల తర్వాత మరోసారి ఇదే కారణంతో లేఆఫ్‌లను ప్రకటించినట్లు తెలుస్తోంది. కాగా ఈ యేడాది జూన్ 30 నాటికి సంస్థలో 44,300 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. మరోవైపు బ్యాంకు స్టాక్ ఆల్‌టైమ్ గరిష్టానికి చేరింది. అమెరికాలోని బ్యాంకుల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచింది. మొన్నటివరకు మాంద్యం భయాలతో పెద్దసంఖ్యలో ఉద్యోగులను తొలగించిన సంస్థలు తాజాగా ఏఐ సాంకేతికతను అంది పుచ్చుకొనే క్రమంలో లేఆఫ్‌లు ప్రకటిస్తున్నా యి. ఇప్పటికే కంప్యూటర్ల తయారీ సంస్థ డెల్, ప్రముఖ నెట్‌వర్కింగ్ సంస్థ సిస్కో కూడా ఇదే బాటపట్టాయి.




## వాణిజ్యం

## గ్రే మార్కెట్లో ఐపిఒల హవా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** దేశీయ స్టాక్ మార్కెట్లలో ఐపిఒల రద్దీ భారీగా పెరిగిన విషయం విదితమే. ఈ క్రమంలో ప్రధానంగా ఎస్‌ఎంఇ కేటగిరీ ఎంట్రీలపై జాగ్రత్తగా ఉండాలని ఈ వారం మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి పెట్టుబడిదారులను హెచ్చరించిన విషయం విదితమే. అయినప్పటికీ, ఇన్వెస్టర్లలో జోరు ఏ మాత్రం తగ్గటం లేదు. ఇసిఒఎస్ మొబిలిటీ అండ్ హాస్పిటాలిటీ కంపెనీ ఐపిఒ ప్రస్తుతం సబ్‌స్క్రిప్షన్ గడువు ముగిసింది. ఈ క్రమంలో ఐపిఒ పెట్టుబడిదారుల నుంచి గడచిన మూడు రోజులు విశేష స్పందనను పొందింది. బిడ్డింగ్ చివరి రోజున భారీగా 64.18 రెట్లు సబ్ స్క్రిప్షన్‌ను అందుకుంది. వాస్తవానికి కంపెనీ 1,80,00,000 షేర్లను ఐపిఒలో విక్రయానికి ఉంచగా, దరఖాస్తుదారులు 80,86,90,256 షేర్ల కోసం బిడ్డింగ్ వేసినట్లు ఎన్‌ఎస్‌ఇ డేటా ప్రకారం వెల్లడైంది. పైగా ఐపిఒలో పూర్తిగా షేర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయించబడుతున్నాయి. ఐపిఒకి పెట్టుబడిదారుల నుంచి వచ్చిన భారీ స్పందనతో అర్హత కలిగిన సంస్థాగత ఇన్వెస్టర్ల భాగం 136.85 రెట్లు, సంస్థాగతేతర పెట్టుబడిదారుల కోసం 71.17 రెట్లు, రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 19.66 రెట్లు సబ్‌స్క్రిప్షన్‌ను పొందింది. ఐపిఒ తెరుచుకున్న తొలిరోజునే పూర్తిగా సబ్‌స్క్రైబ్ చేయబడింది. పెట్టుబడిదారుల కోసం ఐపిఒ తన ప్రైస్ బ్యాండ్ ధరను ఒక్కో షేరుకు రూ.318-334గా ఉంచిన విషయం విదితమే. అయితే ప్రస్తుతం గ్రే మార్కెట్లో కంపెనీ ఐపిఒ ఒక్కో షేరు రూ.152 ప్రీమియం పలుకుతున్నాయి. ఇదే ధర లిస్టింగ్ రోజు వరకు కొనసాగినట్లయితే స్టాక్ రూ.486 రేటు వద్ద మార్కెట్లో లిస్టింగ్ అయ్యే అవకాశాలు ఉన్నాయని




నిపుణులు చెబుతున్నారు. మెయిన్ కేటగిరీలో వస్తున్న ఐపిఒ ఎన్‌ఎస్‌ఇ,బిఎస్‌ఇలో జాబితా కానుంది. కంపెనీ వ్యాపారాన్ని పరిశీలిస్తే దేశంలోని ఫార్చ్యూన్ 500 కంపెనీలతో సహా కార్పొరేట్ క్లయింట్‌లకు ఉద్యోగుల రవాణా సేవలు, డ్రైవర్ కార్ రెంటల్ వ్యాపారంలో ఉంది. సెల్ఫ్ డ్రైవింగ్ కోసం ఢిల్లీ, గురుగావ్, ముంబై, బెంగళూరు నగరాల్లో కంపెనీ వాహనాలను అందిస్తోంది. లగ్జరీకోచ్‌లు, మినీవ్యాన్‌లు,ఎకానమీ ఆటోమొబైల్స్‌తో సహా 12వేల వాహనాలను నిర్వహిస్తోంది.

## బ్యాంకింగ్ రంగంలో లిక్విడిటీ సమస్య

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** భారత్ బ్యాంకింగ్ రంగం లిక్విడిటీ సమస్యను ఎదుర్కొంటోంది. బ్యాంకుల్లో డిపాజిట్లు తగ్గడం ఇందుకు కారణం. తాజాగా ప్రభుత్వ రంగ యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా రూపొందించిన నివేదిక ప్రకారం, ఈ నెలలో అంటే ఆగస్టు 28 నాటికి బ్యాంకింగ్ లిక్విడిటీ రూ.0.95 లక్షల కోట్లకు తగ్గింది. ఆగస్టు నెల ప్రారంభంలో 2వ తేదీన బ్యాంకింగ్ లిక్విడిటీ గరిష్ట స్థాయి రూ.2,86 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఆ తర్వాత ఆగస్టు 16న రూ.1.55 లక్షల కోట్లకు తగ్గగా, కాగా ఇది మరింత దిగొచ్చింది. పరిస్థితిని గమనించిన భారతీయ రిజర్వ్ బ్యాంకు, ఆర్థిక మంత్రిత్వ శాఖ బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని బ్యాంకులకు సూచించాయి. అయినప్పటికీ, లిక్విడిటీ కొరత కొనసాగుతోంది. బ్యాంకింగ్ లిక్విడిటీ నిరంతరం క్షీణించడం వల్ల ఆర్థిక కార్యకలాపాలపై ప్రభావంఉంటుందనే ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో కంటే ఇటీవల చాలామంది బ్యాంకుల్లో డిపాజిట్ చేయడం కంటే మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్లు, ఇతర పెట్టుబడి సాధనాలపై ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు. దానివల్ల బ్యాంకుల్లో డిపాజిట్లు తగ్గుతున్నాయి. దీనిపై బ్యాంకులు అప్రమత్తంగా ఉండాలని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. ఈ నెల ప్రారంభం లోనూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంకులు రుణాలతో పాటు డిపాజిట్లు పెరిగే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.




## యూకో బ్యాంకుకు ఆర్‌బిఐ జరిమానా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 1:** బ్యాంకింగ్ రంగ నియంత్రణ సంస్థ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రభుత్వ రంగ బ్యాంకు యూకో బ్యాంకుపై పెద్ద చర్య తీసుకుంది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్ 1949, దాని సూచనలను పాటించనందున ఆర్‌బిఐ యుసిఒ బ్యాంకుపై రూ.2,68,30,000 జరిమానా విధించింది. ఈ మేరకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రకటన విడుదల చేసింది. ఆగస్టు 26, 2024న జారీ చేసిన ఆర్డర్ ప్రకారం, యూకో బ్యాంకుపై రూ.2,68,30,000 జరిమానా విధించినట్లు భారతీయ రిజర్వ్ బ్యాంకు తెలిపింది. ఆర్‌బిఐ తెలిపిన వివరాల ప్రకారం, యూకో బ్యాంకు బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్ 1949 సెక్షన్ 26ఎ నిబంధనలను ఉల్లంఘించినందుకు అడ్వాన్స్‌లపై వడ్డీరేట్లు, బ్యాంకు కరెంట్ ఖాతాలలో క్రమశిక్షణ, డిపాజిట్లపై వడ్డీరేట్లు, మోసం, వాణిజ్య బ్యాంకుల రిపోర్టింగ్, తదితర కారణాల వల్ల ఈ జరిమానా విధించింది. ఆర్థిక సంస్థలు డిపార్ట్‌మెంట్ జారీచేసిన సూచనలను పాటించనందున ఈ చర్య తీసుకుంది. యూకో బ్యాంకుకు ఇచ్చిన అధికారాల ప్రకారం ఈజరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. బ్యాంకు పర్యవేక్షక విచారణ అనంతరం దానికి నోటీసు కూడా జారీచేసినట్లు ఆర్‌బిఐ తెలిపింది. దీనిపై గరిష్ట జరిమానా ఎందుకు విధించకూడదని బ్యాంకుకు పంపిన నోటీసులో ప్రశ్నించింది. నోటీసుకు బ్యాంకు ప్రతిస్పందన తర్వాత, పెనాల్టీ వేసింది. ఆ తర్వాత యూకో బ్యాంకుపై ద్రవ్య పెనాల్టీ విధించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.